www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 ఆదివారం

# వెలుతురు

రంగారెడ్డి। 28, ఏప్రిల్ 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 339, పేజీలు: 12, వెల: రూ.5/-




## దేశంలో ఉగ్రవాదం తుదముట్టించాలి

- మూడోసారి మోడీనే గెలిపించాలి
- పోరుబందర్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

పోరుబందర్,ఏప్రిల్27(వెలుతురు): వరుసగా మూడోసారి నరేంద్ర మోదీని భారత ప్రధానిని చేయాలని దేశ ప్రజలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మిగతా.. 2లో


# రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు



- పూర్తి హిందూరాజ్యంగా మార్చే కుయుక్తులు
- దామాషా ప్రకారం రిజర్వేషన్లు మా సిద్ధాంతం
- అందుకే కులగణన చేపట్టాలన్నది కాంగ్రెస్ నిర్ణయం
- 400 సీట్ల లక్ష్యం వెనక రాజ్యాంగం మార్చే కుట్ర
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్27(వెలుతురు): అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో బీసీలు 50శాతానికి పైగా ఉన్నారని, జనగణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ దేశ రాజకీయాలను, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేసే అంశంపై విస్పష్టంగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు. దేశంలో రిజర్వేషన్లు కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. శనివారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమంగానో.. దౌర్జన్యంగానో.. 400 సీట్లు సాధించి రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలపైనే దాడి చేయాలని మోదీ, అమిత్ షా కంకణ బద్ధులై ఉన్నారు. ఇందులో భాగంగానే దేశం నలుమూలలా తిరుగుతూ అన్ని రకాల వ్యవస్థలు, సంస్థల్ని ఉపయోగించుకొని ముప్పేట దాడి చేస్తున్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత భాజపాపై .. కాంగ్రెస్ స్పష్టమైన ఆరోపణలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రశ్నలకు ఇప్పటి వరకు నరేంద్రమోదీ, అమిత్ షా, జేపీ నడ్డా సమాధానం చెప్పలేదు. ప్రజాస్వామ్య విలువలు, విధానాలకు విరుద్ధంగా వారు వ్యవహరిస్తున్నారుని రేవంత్ మండిపడ్డారు. ఆర్‌ఎస్‌ఎస్ మనువాద విధానాన్ని అమలు చేయాలని వారిద్దరూ ప్రయత్నిస్తున్నారు. వివిధ కులాలు, వర్గాలు ఉంటే హిందువులు ఏకతాటి మీదకురారు అనేది భాజపా కుట్ర. రిజర్వేషన్లు రద్దు చేస్తే.. వేర్వేరు కులాలు, వర్గాల ప్రస్తావన లేకుండా పోతుందనేది ఆ పార్టీ ఆలోచన. వచ్చే ఏడాదికి ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించి వందేళ్లు అవుతుంది. 2025 నాటికి రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యం. రాజ్యాంగాన్ని మార్చాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అందుకే 400 సీట్లలో గెలిపించాలని మోదీ పదే పదే మిగతా.. 2లో





## ఉద్యమం చేసి, సాధించి తెలంగాణను కాపాడాం

- మా పథకాలు అమలు చేయకుండా చతికిల
- అభివృద్ధి పథకాలతో ముందుకు తీసుకు వెళ్లాం
- నాగర్‌కర్నూలు ప్రచారంలో ద బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

నాగర్‌కర్నూల్,ఏప్రిల్27(వెలుతురు): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిలదీశారు. కొత్తగా గడ్డపార పట్టి తవ్వాల్సిన అవసరం లేదు కదా..? గత ప్రభుత్వంలో అమలైన పథకాలను అమలు చేయొచ్చు కదా..? అని అడిగారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఇవాళ గొప్పదినం. తెలంగాణ పార్టీ పుట్టిన దినం. 23 ఏండ్ల క్రితం తెలంగాణ సాధించాలని ఆనాడు పిడికెడు మందితో, గుండె ధైర్యం తెచ్చుకుని ఏపీ నుంచి బయటపడాలని ఉక్కు సంకల్పంతో యుద్ధం ప్రారంభించాం. పెరిగాం. మహాసముద్రం అయ్యాం. ఉప్పెనలా ఉద్యమం నడిపాం. ఆ క్రమంలో చాలా సార్లు నాగర్‌కర్నూల్ వచ్చాను. పార్టీకి 14 ఏండ్లు పూర్తయ్యే సమయంలో ఆమరణ దీక్షకు పూనుకుని కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో తేలాలని ఆనాడు దీక్షకు పోతే మిగతా.. 2లో

## కాంగ్రెస్‌కు మద్దతుగా సిపిఎం

- తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం
- కాంగ్రెస్‌కు మద్దతుగా సిపిఎం పార్లమెంట్ ఎన్నికల పోటీ నుంచి విరమణ
- బిజెపిని ఢీకొనేందుకు కలసి పోరాడలని నిర్ణయం
- సిఎం రేవంత్‌లో భేటీలో తమ్మినేని సీతారాం చర్చలు

హైదరాబాద్,ఏప్రిల్27(వెలుతురు): తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలని సీపీఎం నిర్ణయించుకుంది. సీపీఎం ముఖ్యనేతలతో రేవంత్ రెడ్డి సమావేసి అయ్యారు. పిఎం ముఖ్య నేతలు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. లోక్‌సభ స్థానాల్లో మద్దతివ్వాలని సిపిఎం నేతలను రేవంత్ రెడ్డి కోరినట్లు సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం తెలిపారు. అభ్యర్థులను విరమించుకోవాలని సీఎం కోరారు.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. బీజేపీ, ఇతర శక్తులు అడ్డుకునేందుకు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించు కున్నామని.. ముఖ్యమంత్రితో పాటు ఇతర నాయకులతో చర్చించామన్నారు. భువనగిరి పార్లమెంట్‌తో పాటు ఇతర స్థానాల్లోనూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మరికొన్ని



రాజకీయ ప్రతిపాదనలు కూడా వారి ముందు పెట్టామని.. బీజేపీ శక్తులను ఓడించేందుకు కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చేందుకు వారు అంగీకరించారన్నారు. దేశంలోనూ ఇండియా కూటమితో కలిసి పనిచేయనున్నారని రేవంత్ గుర్తు చేశారు. ఒకట్రెండు విషయాల్లో సందిగ్ధత ఉన్నా... అధిష్టానంతో చర్చించి రేపటిలోగా ఏకాభిప్రాయానికి వస్తామన్నారు. సీపీఎం సహకారంతో భవిష్యత్ లో ముందుకెళతామని ప్రకటించారు. ఈ కలయిక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు పనిచేస్తుందని మిగతా.. 2లో

## కెసిఆర్ కరెంట్ కోతలు ఉత్తిదే...

- ట్వీట్‌పై సిఎం రేవంత్ స్పందన
- విచారణకు ఆదేశించడంతో బయటపడ్డ నిజాలు
- ఎక్కడా కోతలు లేవని తేల్చిన విద్యుత్ అధికారులు

హైదరాబాద్,ఏప్రిల్27(వెలుతురు): కెసిఆర్ కరెంట్ కోతలపై చేసిన ట్వీట్ ఉత్తిదే అని తేలిపోయింది. కెటిఆర్ ట్వీట్‌పై స్పందించిన సిఎం రేవంత్ ఆదేశాలతో విద్యుత్ అధికారులు రికార్డులు తనిఖీలు చేశారు. మహబూబ్‌నగర్‌లో మాజీమంత్రి శ్రీనివాసరెడ్డి ఇంటివద్ద ఎలాంటి కట్స్ లేకుండా విద్యుత్ సరఫరా అయినట్లు రికార్డుల్లో తేలింది. తెలంగాణలో పవర్ కట్స్ అంటూ బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ చేసిన ట్వీట్.రాజకీయదుమారం రేపింది. నిన్న మహబూబ్ నగర్ లోని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండుసార్లు కరెంట్ పోయిందని ట్విట్టర్ లో కేసీఆర్



చెప్పారు. రోజుకు పదిసార్లు కరెంట్ పోతుందని తనతో ఎమ్మెల్యేలు చెప్పినట్లు చెప్పారు. రాష్ట్రంలో చాలా విచిత్రమైన ఘటనలు జరుగుతున్నాయని కేసీఆర్ అన్నారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఫల్యానికి ఇంతకన్నా మిగతా.. 2లో



## మోడీ గుప్పిట్లో రాజ్యాంగ వ్యవస్థలు

- ప్రమాదంలో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ
- ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేసే కుట్ర
- మేడిగడ్డ కుంగితే కెసిఆర్ బాధ్యతారహిత వ్యాఖ్యలు
- కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం
- మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపణ

వరంగల్,ఏప్రిల్27(వెలుతురు): దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉందని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై దాడి చేస్తుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. ప్రధాని మోదీ రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారని కడియం మండిపడ్డారు. దేశంలో ప్రజలకు ఉన్న స్వేచ్ఛా వాతావరణాన్ని లేకుండా చేసే కుట్ర మోదీ చేస్తున్నారని కడియం శ్రీహరి ఆరోపించారు. మేడిగడ్డ కుంగితే కెసిఆర్ బాధ్యతారహితంగా మాట్లాడరని మండిపడ్డారు. కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అన్నారు. హనుమకొండలో తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 400 సీట్లు గెలవాలని దేశంలోని మీడియా వ్యవస్థను మోదీ తన గుప్పిట్లో పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రసంగంలో హిందువు, ముస్లింలు వేరు, హిందువులు, క్రిష్టియన్లు వేరు అనే విధంగా మోదీ దిగజారి మాట్లాడుతు న్నారని కడియం శ్రీహరి మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మారుస్తాం, అంబేద్కర్ సిద్ధాంతాల్ని వాదాన్ని అనగదొక్కుతామనే విధంగా మాట్లాడుతున్నారని శ్రీహరి అన్నారు. ఎన్నికలు దేశానికి పరీక్ష సమయమని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పది సంవత్సరాల పాలనలో దేశంలో దళితులు, ముస్లింలు, క్రిస్టియన్లు, మహిళపై దాడులు పెరిగాయని శ్రీహరి మిగతా.. 2లో

## ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం..

- భవిష్యత్తులోనూ ప్రజల కోసం కొట్లాడుతాం
- తెలంగాణ భవన్‌లో పార్టీ జెండా ఆవిష్కరణలో కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్27(వెలుతురు): విజయాలకు పొంగిపోము, అపజయాలకు కృంగిపోమనేలా తమ ప్రస్థానం సాగుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణకు ఒక గొంతుక ఉండటం అవసరమని, తెలంగాణకంటూ ఉన్న ఒక ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. 2001లో ఉన్న శూన్యం లాంటి వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీఆర్ఎస్‌ను కేసీఆర్ ఏర్పాటు చేశారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ నడిపిన తెలంగాణ ఉద్యమం దేశంలోని అనేక రాష్ట్రాలకు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక ఉద్యమాలకు ఒక దిక్సూచిగా, ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. బీఆర్ఎస్ ఆవిర్భావ



దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ జెండాను కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సహకారంతోనే రాష్ట్రం సహకారమయిందని, పార్టీ తరఫున ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమన్నారు. సమైక్యవాద శక్తుల కుట్రలను ఛేదించి తెలంగాణ ప్రజల గొంతుకను అన్ని చట్టసభల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) వినిపించిందని చెప్పారు. సాధించుకున్న తెలంగాణకు సరైన నాయకత్వం కేసీఆర్‌దే అని 2014లో తమ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని చెప్పారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు, అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేశామని వెల్లడించారు. తెలంగాణలో సాధించిన ప్రగతిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న ఒక సదుద్దేశంతో పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చి జాతీయ పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా వంటి రాష్ట్రాల్లో బీఆర్ఎస్‌కు అద్భుతమైన స్పందన లభించిందని వెల్లడించారు. అయితే దురదృష్టవశాత్తు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాలేదని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తలపెట్టిన ఏ పనినైనా వదలకుండా ముందుకు తీసుకుపోయిన చరిత్ర గత రెండున్నర దశాబ్దాలలో ప్రజలందరికీ తెలుసన్నారు. బోధించు, సమీకరించి, పోరాడు అనే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఒంటపట్టించుకుని ముందుకు నడుస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలందరికీ, తమకు మద్దతుగా నిలబడిన తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మిగతా.. 2లో

## కాళేశ్వరంపై విచారణకు పిలిస్తే తప్పేముంది

- వివరాలు తెలుసుకోవాలంటే చెబుతారు
- కొన్ని విషయాల్లో మోడీని నమ్మి మోసపోయాం
- అనవసరంగా నోట్ల రద్దుకు మద్దతు ఇచ్చాం
- బిఆర్ఎస్ 8నుంచి 9 సీట్లు సాధిస్తుంది
- మీడియాతో చిట్‌చాట్‌లో కెటిఆర్ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్27(వెలుతురు): కాళేశ్వరంపై విచారణకు మాజీ సీఎం కేసీఆర్ ను పిలిస్తే తప్పులేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ వెంటనే మాజీ ముఖ్యమంత్రి నుంచి తెలుసుకోవాలనుకోవడం తప్పులేదంటూ చమత్కరించారు. మిగతా.. 2లో




## మారిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీలు

- మే 24 నుండి జూన్3 వరకు పరీక్షల తేదీల మార్పు

హైదరాబాద్,ఏప్రిల్27(వెలుతురు): తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీల్లో మార్పులు చేసింది ఇంటర్ బోర్డు. ముందుగా మే 24 నుండి జూన్ 1 వరకు ఉన్న పరీక్షల తేదీలను.. మే 24 నుండి జూన్3 వరకు పరీక్షల తేదీలను మార్చింది బోర్డు. మే 27న నల్లగొండ- ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉన్న నేపథ్యంలో ఈ మార్పులు చేసినట్లుగా తెలుస్తుంది. ఫస్టియర్, మిగతా.. 2లో

## రాగల 5 రోజుల పాటు వడగాలులు

హైదరాబాద్,ఏప్రిల్27(వెలుతురు): తెలంగాణ రాగల ఐదురోజుల్లో వడగాలులు వీస్తాయని.. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారం తేమతో కూడిన పరిస్థితులు ఏర్పడుతాయని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఏర్పడుతాయని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో తేమ పరిస్థితులు ఉంటాయని పేర్కొంది. అలాగే ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. సోమవారం నుంచి బుధవారం వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.

# రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు

**మొదటిపేజీ తరువాయి..**

కోరుతున్నారు. భారత్‌ను రిజర్వేషన్ రహిత దేశంగా మార్చాలని మోదీ, అమిత్ షా భావిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. రిజర్వేషన్ల రద్దుపై భాజపా, భారాస ఒకే విధానంతో ఉన్నాయి. ఆ రెండు పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. మల్కాజిగిరిలో భాజపాను గెలిపిస్తామని నిన్న భారాస ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఆయనపై కేటీఆర్ ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఈటలను కేటీఆర్ ఎందుకు విమర్శించడం లేదని ప్రశ్నించారు. ఐదు నియోజకవర్గాల్లో భాజపాకు భారాస మద్దతు ఇస్తోందని నేను చెబుతూనే ఉన్నా. అది నిజమని నిన్న మల్లారెడ్డి మాటలతో స్పష్టమైంది. పదేళ్లపాటు కేసీఆర్ భూములు అమ్ముతుంటే ఈటల రాజేందర్ ఎప్పుడైనా మాట్లాడారా? నేను రుణమాఫీ చేస్తాను అనగానే భూములు అమ్మవద్దని ఈటల కండీషన్లు పెడతున్నారని మండిపడ్డారు. 'మోదీ, అమిత్ షా అన్ని వ్యవస్థలను వాడుకుంటున్నారు. దేశ జనాభా ఆధారంగా కాంగ్రెస్ రిజర్వేషన్లు నిర్ణయించింది. ఆర్ఎస్ఎస్ అనుకూల వర్గాలు రిజర్వేషన్లను వ్యతిరేకించాయి. రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర బీజేపీ చేస్తోందని, అయితే రాహుల్ గాంధీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. భారత్‌ను పూర్తి హిందూదేశంగా మార్చబోతున్నారు. రాజ్యాంగాన్ని సైతం మార్చబోతున్నారు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై బీజేపీ సర్జికల్ స్ట్రైక్ చేస్తుంది. రాహుల్ గాంధీపై మోదీ, అమిత్ షా అసత్య ఆరోపణలు చేస్తున్నారు. తాళి పుస్తెలు గుంజుకుంటారని మోదీ లాంటి వారు ప్రచారం చేస్తున్నారు. భార్య ఆస్తి పై భర్తకు హక్కు లేదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.. ఇలాంటి సమయంలో ఆస్తులు గుంజుకుంటారని ఆరోపణలు చేస్తున్నారు. ఆర్ఎస్ ఎస్ విధానాలను బీజేపీ అమలు చేస్తుంది. ఈస్ట్ ఇండియా కంపెనీ విధానాన్ని మోదీ,అమిత్ షా అమలు చేస్తున్నారు. రిజర్వేషన్ల రద్దుపై బీజేపీ అధిష్టానం ఎందుకు మౌనంగా ఉంటుంది. జనాభా లెక్కలు జరిగితేనే రిజర్వేషన్ల పెంపు సాధ్యం అవుతుంది.. అందుకే జనాభా లెక్కలు బీజేపీ ప్రభుత్వం చేయడం లేదని రేవంత్ వ్యాఖ్యానించారు. కిషన్‌రెడ్డి, ఈటల ఎందుకు మాట్లాడడం లేదు.. అన్ని విషయాలు మాట్లాడుతున్న కేసీఆర్ ఈ విషయం గురించి ఎందుకు స్పందించడం లేదు?. రిజర్వేషన్ల విషయంలో కేసీఆర్ తన విధానాన్ని ప్రకటించాలి. వంద రోజులకే మమ్మల్ని దిగిపోవాలని అంటున్న కేసీఆర్.. పదేళ్ల బీజేపీ ప్రభుత్వాన్ని ఎందుకు అనడం లేదని అన్నారు.

# ఉద్యమం చేసి, సాధించి తెలంగాణను కాపాడాం

మొదటిపేజీ తరువాయి..

ఖమ్మం జైల్లో వేశారు. మీరంతా ఉప్పెనలా ఉద్యమించారు. చివరకు కష్టపడి తెలంగాణ తెచ్చుకున్నాం. తెచ్చుకున్న తెలంగాణలో పాలమూరు నా గుండెల్లో ఉంటది. ఈ మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ సాధించుకున్నాం. ఆ గౌరవం చరిత్రలో మహబూబ్‌నగర్‌కు ఉంటది అని కేసీఆర్ తెలిపారు. కులం, జాతి, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను కోడి పిల్లలను సాదుకున్నట్టు పదేండ్లు గులాబీ జెండా కింద సాదుకుని, బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నాం. 50 ఏండ్లు కాంగ్రెస్, టీడీపీ పాలన ఉంటే పాత మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజైనా వచ్చిందా..? ఇవాళ ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయి బీఆర్ఎస్ రాజ్యంలో. గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తండ్రి చనిపోయినప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు పిలిపించుకుని బస్సులో గద్వాలకు ప్రయాణించాను. వలసలు పోయినా పాలమూరు ఎట్లుందో చూడాలని 200 కి.మీ. బస్సులో వెళ్లాను. చాలా ఆనందం, సంతోష పడ్డాను. వరికోతలు, ధాన్యపు రాశులు చూస్తే ఆనందం కలిగింది. నా పాలమూరు ఇంత బాగైందని సంతోష పడ్డాను అని కేసీఆర్ పేర్కొన్నారు. మొన్న అడ్డగోలు హామీలిచ్చి దుష్ప్రచారాలు చేసి కేవలం ఒకటిన్నర శాతం ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రైతుబంధు అందరికీ వచ్చిందా..? ప్రతి ఆడబిడ్డకు రూ. 2500 వచ్చాయా.? రుణమాఫీ అయిందా..? తులం బంగారం వచ్చిందా..? అమ్మాయిలకు స్కూటీలు వచ్చాయా..? వరికి రూ. 500 బోనస్ వచ్చిందా..? చివరికి వస్తే ఎండింది ఎండంగ.. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పెడితే కొనే దిక్కు లేదు. వానలకు తడిసిపోతుంది తప్ప కొనే దిక్కు లేదు. ఈ ప్రభుత్వం పరిస్థితి ఇది. బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో ఒక్క ఏడాదిలోనే కరెంట్ 24 గంటలు ఇచ్చాం. రెప్పపాటు కరెంట్ పోలేదు. కాంగ్రెస్ రాజ్యంలో కరెంట్ పోతుంది. బావుల కాడ తేళ్లు, పాములు కడుతున్నాయి. ఇప్పటి వరకు 225 మంది రైతులు చనిపోయారు. కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. కొందరు కరెంట్ షాకులతో, పాములు కరవడంతో చనిపోయారు. ఈ బాధ ఎందుకు వచ్చిందో ఆలోచన చేయండి. కేసీఆర్ పెట్టిన పథకాలు ఇవ్వాలి కదా.. కొత్తగా గడ్డపార పెట్టి తవ్వాల్సిన అవసరం లేదు కదా..? అని కేసీఆర్ ప్రశ్నించారు. సీఎం, మంత్రులు 24 గంటల కరెంట్ ఇస్తున్నాం అంటున్నారు. కానీ రోజుకు పది సార్లు పోతుంది. ఇవాళ శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో అన్నం తింటుంటే కరెంట్ పోయింది. కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని తీసేశారా అని అడిగాను. ఒక్కసారి కాదు.. రోజుకు పదిసార్లు పోతుందని చెప్పారు. ఇది కాంగ్రెస్ పరిపాలన.. మీరంతా కళ్లారా చూస్తున్నారు. బ్రహ్మాండంగా మిషన్ భగీరథతో ఇంటింటికి నీళ్లు అందించాం. ఇప్పుడు బోర్లు ఎందుకు వేస్తున్నారు..? నీళ్ల ట్యాంకర్లు ఎందుకు వస్తున్నాయి.? బిందెలతో ఆడబిడ్డలు కనిపిస్తున్నారు అని కేసీఆర్ తెలిపారు. మళ్లీ మన ప్రభుత్వమే వస్తది.. ఇందులో ఏం అనుమానం లేదు.. రంది పడాల్సిన అవసరం లేదని కేసీఆర్ తేల్చిచెప్పారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలుపును దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇవాళ ఈ రాష్ట్రం ముఖ్యమంత్రి సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారు. కేసీఆర్.. నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా. నీ పేగులు తీసి మెడలు వేసుకుంటా. ఆఖరికి వస్తే నీ ముడ్డి మీద చెడ్డి కూడా గుంజుకుంటా.. ఇది సీఎం మాట్లాడే భాషేనా..? ఇది ధర్మమేనా..? తెలంగాణ సాధించిన వ్యక్తిని, ఇన్నేండ్లు పోరాటం చేసిన వ్యక్తిని, వచ్చిన తెలంగాణను తెల్లగా చేసిన వ్యక్తిని, మంచినీళ్లు, సాగు నీళ్లు, కరెంట్ కోసం తండ్లాడిన వ్యక్తిని.. నన్ను ప్టటుకుని ఇన్ని మాటలు అనొచ్చానా..? ఇది ధర్మమేనా..?ఇదా మన తెలంగాణ గౌరవమా..? అని కేసీఆర్ నిలదీశారు. మీరే న్యాయం, ధర్మం చెప్పండి.. కర్రు కాల్చి వాత పెట్టండి.. ఎవరిని అందలం ఎక్కించాలో నిర్ణయించేది మీరే.. ఆ శక్తి ఉన్నది మీ దగ్గర. ధర్మాన్ని గెలిపించండి.. బీఆర్ఎస్ గెలిపించండి. మళ్లా మన గవర్నమెంటే వస్తుంది.. ఇది గ్యారెంటీ. ఎక్కడ పోయినా నా బస్సును కదలనివ్వడం లేదు.

కచ్చితంగా జనం మారిపోయారు.. అర్థమైపోయింది. ఈ ప్రభుత్వానికి చురక పెట్టాలని, బలుపు దించాలని ప్రజలు ఉన్నారు. ఏం అనుమానం లేదు మన ప్రభుత్వమే వస్తుంది. అన్ని బ్రహ్మాండంగా చేసుకుందాం. రంది పడాల్సిన అవసరం లేదు అని కేసీఆర్ పేర్కొన్నారు. కెసిఆర్ వెంట ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీమంత్రి నాగం జనార్ధన్ రెడ్డిలు ఉన్నారు.

# కాళేశ్వరంపై విచారణకు పిలిస్తే తప్పేముంది

మొదటిపేజీ తరువాయి..

తాము కేంద్రంలోని బీజేపీ సర్కారుకు అంశాల వారీగానే మద్దతు ఇచ్చామని అన్నారు. ప్రధాని మోదీ మాట నమ్మి నోట్ల రద్దుకు సహకరించామని చెప్పారు. తర్వాత చెంపలేసుకున్నామని అన్నారు. ఇవాళ తెలంగాణ భవన్ లో మీడియాతో కేటీఆర్ చిట్ చాట్ చేశారు. కడియం శ్రీహరి పార్టీ కి ద్రోహం చేశారని పేర్కొన్నారు. ఆయన వరంగల్ ప్రజలను వంచించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీవి ఉ÷-దదెర పథకాలని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని అన్నారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ 8 నుంచి 9 సీట్లలో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కొంచం గట్టిగా ప్రయత్నిస్తే 12 సీట్లు గెలుస్తామని కేటీఆర్ చెప్పారు. ఓట్లు వేయకుంటే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఎత్తేస్తానని సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి మల్లారెడ్డి చాలా తెలివైనోడని, కావాలనే ఈటలను మునగ చెట్టు ఎక్కించారని అన్నారు. ఈటల రాజేందర్ ను ఇప్పటి వరకు రెండు సార్లు ఓడించామని, మూడో సారి కూడా ఓడిస్తామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు ఓడిపోతున్నామని అర్థమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీవన్నీ ఉదెర పథకాలని అన్నారు. కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ లీడర్ల పట్ల తీవ్రమైన వ్యతిరేకత ఉందన్నారు. వాళ్లు మళ్లీ వస్తామన్నా తమ పార్టీలోకి రానివ్వబోమని చెప్పారు. ఏపీలో తమకున్న సమాచారం మేరకు వైఎస్సార్ సీపీ విజయం సాధించబోతున్నదని అన్నారు. హరీశ్ రావు రాజీనామా సవాల్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని అన్నారు. ఒట్లు ప్రమాణాలు కాదని సవాల్ ను స్వీకరించాలని అన్నారు. దమ్ముంటే హరీశ్‌రావు సవాల్‌కు రేవంత్ రెడ్డి స్పందించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. రేవంత్ రెడ్డి తన సొంత జిల్లాలో గెలవడం కూడా కష్టమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిది మాట నిలుపుకున్న చరిత్ర కాదు.. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం అన్నాడు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా గెలుస్తామని చెప్పి ఓడిపోయిన తర్వాత మాట తప్పాడు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మోసం పార్ట్-1 జరిగింది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు మోసం పార్ట్ -2 కొనసాగుతోంది. ఎట్టి పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయడు. నేతి బీరకాయలో నెయ్యి ఉండని తీరుగానే రేవంత్ రెడ్డి మాటల్లో నిజాయితీ ఉండదు. ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చిన పార్టీకే రేవంత్ రెడ్డి కట్టుబడి లేదు. ఆయన ఏ సవాల్‌కు కట్టుబడి ఉన్నాడో చెప్పాలె అని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు మాకు రాజకీయ ప్రత్యర్థులే. ఈ రెండు పార్టీలు చేసిన ద్రోహానికి దేశానికి ఎంతో నష్టం జరిగింది. అందుకే కాంగ్రెస్, బీజేపీలను తిరస్కరించి ప్రాంతీయ పార్టీలకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం. కాంగ్రెస్‌కు బీజేపీని ఎదుర్కొనే శక్తి లేదు బీజేపీని ఎదుర్కొనే శక్తి ప్రాంతీయ పార్టీలకు మాత్రమే ఉంది. బీజేపీని ఎదుర్కొనే శక్తి లేకనే రాహుల్ గాంధీ ఉత్తర భారతదేశం నుంచి కేరళకు పారిపోయిండు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఒత్తిడి చేసిన ఎదుర్కొని బీజేపీని తట్టుకుంటున్నది ప్రాంతీయ శక్తులే. ఒకనాడు ఎన్టీ రామారావు భారతదేశం అనే పార్టీ పెట్టాలనుకున్నాడు. కానీ ఆయన శిష్యుడు కేసీఆర్ జాతీయ పార్టీ పెట్టాడు. ఇప్పుడు కాకున్నా భవిష్యత్తులో అయినా విస్తరించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నాం.

ప్రస్తుతానికి తెలంగాణలో పూర్వ వైభవం సంతరించుకోవటానికి కష్టపడుతున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఎన్నికల కోడ్ తరవాత నిరుపేదలకు ఇళ్లు

## పెద్దపల్లి ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**పెద్దపల్లి,ఏప్రిల్27(వెలుతురు):** ఎన్నికల కోడ్ అయిపోగానే అర్హులకు ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించినట్లుగానే వంశీని కూడా గెలిపిస్తే ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తానన్నారు. రాజకీయాల్లో సేవ చేయడానికి వచ్చిన గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. పత్తిపాక రిజర్వాయర్ పూర్తి చేయకుంటే 2028 లో ఎలక్షన్లలో నిలబడనని ప్రకటించారు. రుణమాఫీ ఆగస్టు 15 వరకు అమలు చేస్తామంటే హరీశ్ రావు దొంగ నాటకం ఆడుతున్నారని మండిపడ్డారు. అన్ని హామీలు నెరవేర్చితేనే రిజైన్ చేస్తానని మళ్లీ తొండి మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. పత్తిపాక రిజర్వాయర్ పూర్తి చేయకుంటే 2028 లో ఎలక్షన్లలో నిలబడనని లక్ష కోట్లతో కట్టిన మేడిగడ్డ కుంగిపోయిందని అవే పైసలను సంక్షేమ పథకాలకు పెడితే పేదలకు లబ్ది చేకూరేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత విధానాలతో ప్రజాధనం వృథా అయిందన్నారు. తమను అడిగే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదన్నారు. కాంగ్రెస్? సంక్షేమ పథకాలు అమలు చూసి భయపడుతున్నారన్నారు. అభివృద్ధిలో ఇప్పటివరకు జస్ట్ ట్రైలర్ మాత్రమే చూపెట్టామని, ముందు ముందు 70ఎంఎంలో చూపిస్తామన్నారు. ప్రజలకు సేవ చేస్తానని నమ్మి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్? తరపున పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా తనను మంత్రి శ్రీధర్ బాబే నిలబెట్టారని వంశీకృష్ణ అన్నారు. తనను గెలిపిస్తే నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాల కోసం పోరాడుతానని చెప్పారు. తనను ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని కోరారు. సర్పంచ్ నుంచి స్పీకర్ స్థాయికి ఎదిగిన శ్రీపాదారావును స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తెలంగాణ లో నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. ప్రభుత్వ సంస్థలు, ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసి ఇక్కడి ప్రాంత యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ హయాంలోనే రైతులు మేలు జరుగుతుందన్నారు. సేవ చేసే వారికే ఓటు వేసి గెలిపించాలని సూచించారు.

## పివిని ప్రధానిని చేసిన ఘనత సోనియాదే

### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్27(వెలుతురు):** దివంగత పీవీ నర్సింహారావుని ప్రధానిని చేసింది సోనియాగాంధీనే అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. ఆనాడు పివిని పిలిచి ప్రధాని చేసిందని గుర్తు చేశారు. సోనియాగాంధీ 22 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఉన్నారని వివరించారు. ప్రధాని కావాలనుకుంటే రెండుసార్లు అయ్యేవారని ఉద్ఘాటించారు. సోనియాగాంధీని విమర్శించే నైతిక హక్కు బీజేపీ నాయకులకు లేదన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్క్రిప్ట్ లీడర్ అని.. ఆయనకు హిందూ సాంప్రదాయం గురించి ఏమాత్రం తెలియదని జగ్గారెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్రాల అధ్యక్షులు అందరూ దమ్మిలేనని విమర్శించారు. ఎల్కే అద్వానీ భిక్షతోనే నరేంద్ర మోదీ ప్రధాని అయ్యారని చెప్పారు.

# రేవంత్‌కు ఓటమి భయం పట్టుకుంది : మాజీ మంత్రి హరీష్‌రావు

## బీజేపీతో మ్యాచ్ ఫిక్సింగ్‌తో నాటకాలు

**కరీంనగర్, (వెలుతురు):** కరీంనగర్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో శనివారం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడారు. రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది. పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపో తే పదవి పోతుందనే భయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. దేవుళ్లపై ఒట్టు పెట్టుకుంటూ రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ సెంటిమెంటల్ మాటలు మాట్లాడుతున్నాడు. ఎన్నికల హామీల గురించి, నాలుగు నెలల పాలన గురించి మాట్లాడడం లేదు. అయితే తిట్లు లేకపోతే దేవు డిపై ఒట్లు. ఏ ఊరికిపోతే ఆ ఊరికి పోయి దేవుళ్లపై ఒట్లతో ప్రజలకు మోసగిస్తున్నాడని విమర్శించారు. బాండు పేపర్ల నాటకం నడవదని..దేవుళ్లపై ఒట్లు పెడుతున్నాడు. బీఆర్ఎస్, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయని అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడు. దొంగే దొంగ అన్నట్లున్నాయి ఆయన మాటలు అని వ్యాఖ్యానించారు. బీజేపీతో మ్యాచ్ ఫిక్స్ చేసుకున్నది రేవంత్. హుజూరాబాద్, దుబ్బాక, మునుగోడుల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ గెలవ డానికి పరోక్షంగా సహకరించారన్నారు. నాగార్జన సాగర్‌లోనూ ఆ రెండు పార్టీలు సహకరిం చుకున్నాయని తెలిపారు. రిజర్వేషన్ల రద్దుకు బీఆర్ఎస్ బీజేపీకి సహకరిస్తుందని రేవంత్ అంటున్నాడు. తమిళనాడులో మాదిరిగా రిజర్వేషన్ పెంచాలని అసెంబ్లీలో తీర్మానం చేసింది బీఆర్ఎస్ అని గుర్తు చేశారు. బీసీలపై రేవంత్ ప్రేమ వెయ్యి ఎలకలు తిని తీర్థయాత్రలకు పోయిన పిల్లి తీరులా ఉందని వ్యాఖ్యానించారు. బీసీలకు అత్యధికంగా ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చింది బీఆర్ఎస్ అని గుర్తు చేశారు. కరీంనగర్లో బీజేపీ గెలుపు కోసం బలహీన అభ్యర్థిని నిలబెట్టాడు. రేవంత్ ఫైటర్ అని బండి సంజయ్, అరవింద్ పొడుగుతున్నారు. ఎవరు ఎవరితో కుమ్మక్కయారో ప్రజలకు అర్థమవుతోందన్నారు. వినోద్ కుమార్‌ను గెలిపించు కోవాలని పిలుపునిచ్చారు.




# కెసిఆర్ కరెంట్ కోతలు ఉత్తిదే...

**మొదటిపేజీ తరువాయి..**

గొప్ప నిదర్శనం ఏముంటుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలని ట్వీట్ చేశారు కేసీఆర్.

అయితే కేసీఆర్ ట్వీట్ పై స్పందించారు సీఎం రేవంత్ రెడ్డి. విచారణకు వెంటనే ఆదేశించారు. దీనిపై విచారణ చేపట్టిన మహబూబ్ నగర్ విద్యుత్ అధికారులు.. ఎలాంటి పవర్ కట్స్ లేవని తేల్చి చెప్పారు. శ్రీనివాస్ గౌడ్ నివాసముంటున్న ప్రాంతంలో చెక్ చేశామని.. విద్యుత్ సబ్ స్టేషన్లో కూడా రికార్డులను చెక్ చేశామన్నారు. ఎలాంటి పవర్ కట్స్ లేవని విద్యుత్ అధికారులు స్పష్టం చేశారు. లేనిపోని అబద్దాలతో కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. మొన్న సూర్యాపేటలో కరెంట్ పోయిందని అబద్ధం చెప్పారు. ఇవ్వాళ మహబూబ్‌నగర్‌లోనూ ఇప్పుడు అవే అబద్దాలు చెప్పారని ఫైరయ్యారు. కేసీఆర్‌కు మరీ ఇంత అధికార దాహం ఎందుకని ప్రశ్నించారు. ఓడిన తర్వాత కూడా ఆయనకు ఇంకా గర్వం తగ్గలేదన్నారు.

# మారిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీలు

**మొదటిపేజీ తరువాయి..**

సెకండియర్ పరీక్షలు ఒకే రోజున నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ ఫస్ట్ ఈయర్ ఎగ్జామ్స్, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు ఇంటర్ సెకండ్ ఈయర్ పరీక్షలు నిర్వహించనున్నట్లుగా ఇంటర్ బోర్డు తెలిపింది. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. కాగా ఇటీవలే ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో టాప్ లోనిలవగా..సెకండియర్ రిజల్ట్ లో ములుగు జిల్లా అత్యధిక ఉత్తీర్ణతతో ఫస్ట్ ప్లేసులో నిలిచింది. ఫస్ట్ ఇయర్‌లో 60.01 శాతం ,సెకండియర్ లో 64.19 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# దేశంలో ఉగ్రవాదం తుదముట్టించాలి

**మొదటిపేజీ తరువాయి..**

పిలుపునిచ్చారు. శనివారం పోర్ బందరులో బీజేపీ అభ్యర్థి మనుశుక్ మాండవ్యాకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ అవకాశం ఇస్తే.. ఆయన దేశంలో నక్సలిజానికి, ఉగ్రవాదానికి చరమగీతం పాడతారన్నారు. అయితే కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని బీజేపీ రద్దు చేసిందని.. అయితే ఆ ఆర్టికల్ రద్దును కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారని అమిత్ షా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాశ్మీర్‌లో రక్త ప్రవాహం కోసమే రాహుల్ ఈ విధంగా వ్యవహరించారని అమిత్ షా ఆరోపించారు. గత అయిదేళ్లలో కాశ్మీర్‌లో ఒక్క రక్తపాత ఘటన కూడా చోటు చేసుకోలేదని అమిత్ షా ఈ సందర్భంగా ఉదాహరించారు. అలాగే దేశంలో ఉగ్రవాదం, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ పని చేస్తున్నారనీ వివరించారు. అలాగే ప్రదానిగా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు దేశంలో ఎలా ఉంది, మోదీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఓ సారి ఆలోచించాలని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ఇక భారత్‌లో పుల్వామా, యూరీ ఘటనలకు పాక్ దుశ్చర్యలకు పాల్పడితే.. భారత్ మాత్రం సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా ఆ దేశానికి జవాబు ఇచ్చిందని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ పాలనలో భారత్ ఆర్థిక పరిస్థితి 11వ స్థానంలో ఉండేదని.. కానీ మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్ ఆర్థిక పరిస్థితి 5వ స్థానానికి ఎగబాకిందన్నారు. అదీ కూడా కేవలం 10 ఏళ్లలోనే అని అమిత్ షా గుర్తు చేశారు. ప్రధానిగా మోదీకి మరో అవకాశం ఇస్తే.. భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద శక్తిగా ఆవతరింప చేస్తారని.. అందుకు తాను గ్యారంటీ అని అమిత్ షా స్పష్టం చేశారు.

# ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం..

**మొదటిపేజీ తరువాయి..**

తెలంగాణ ప్రజల కోసం, వారి ఆకాంక్షల కోసం పోరాడిన గులాబీ దండుకు, ప్రాణాలు అర్పించి తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన వందలాదిమంది తెలంగాణ అమరవీరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరికీ రుణపడి ఉంటామని, కేసీఆర్ చూపిస్తున్న బాటలో మరోసారి పూనరంకితం అవుతామని స్పష్టం చేశారు.

# మోడీ గుప్పిట్లో రాజ్యాంగ వ్యవస్థలు

**మొదటిపేజీ తరువాయి..**

ఆరోపించారు. ఓటు ద్వారా బీజేపీ మతతత్వ వాదాన్ని అడ్డుకోవాలని ఆయన అన్నారు. దేశంలో ఏ వర్గానికి మేలు చేశారో సమగ్ర అభివృద్ధికి చేసిన కార్యక్రమాలు ఏమిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు అన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేయిసినవేనని ఆయన అన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు పది సంవత్సరాలలో 20 కోట్ల ఉద్యగలు ఎక్కడిచ్చారు, ఎవరికిచ్చారో చెప్పాలన్నారు. దేశాన్ని అదానీకి, అంబానీకి తాకట్టు పెడుతున్నారని... పేదల పొట్టగొట్టి అదానీ, అంబానీ పొట్ట నింపారని కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. ÷లంగాణ ఏర్పాటుకు ప్రధాని మోదీ వ్యతిరేకి అన్నారు. రాష్ట్రంలో ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీ లేదన్నారు కడియం శ్రీహరి. విభజన చట్టంలో ఉన్న హామీలను అమలు చేయకుండా కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఎందుకు ఇవ్వలేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని పార్లమెంటు ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలతో పెద్దగా సంబంధాలు ఉన్నాయని జాతీయ పార్టీల మధ్య పోటీ ఉంటుందని కడియం శ్రీహరి అన్నారు. కేసీఆర్ 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఏం అభివృద్ధి జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కూలిపోతే కేసిఆర్ తేలికగా తీసుకున్నారని పిల్లర్లు కూలిన తర్వాత నీటిని ఎలా నింపుతారని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద కుర్చీలో కూర్చుని నీటిని నింపుతారా అని కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు. హరీష్ రావు రాజీనామా ఓ డ్రామా ఆర్టిస్ట్ అని ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ మాఫీ చేస్తే రాజీనామాకు సిద్ధమని చెప్పిన హరీష్ రావు.. ఇప్పుడు రైతు రుణమాఫీ కాకుండా అనేక అంశాలను చేర్చడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ బ్రతకాలంటే బీజేపీకి ఓట్లు పడకుండా చూడాలని ప్రజలకు సూచించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బలైంది ఎవరు.. కేసీఆర్ ఆదేశాలు లేకుండా ఫోన్ టాపింగ్ జరిగిందా అని కడియం శ్రీహరి ప్రశ్నించారు. మందకృష్ణ మాదిగ పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు.

# కాంగ్రెస్‌కు మద్దతుగా సిపిఎం

**మొదటిపేజీ తరువాయి..**

భావిస్తున్నానన్నారు. కమ్యూనిస్టుల్లో మరో పార్టీ అయిన సీపీఐ ఇప్పటికే కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్ కలసి పోటీ చేశాయి. అయితే సీపీఐకి ఒక్కటంటే ఒక్క స్థానమే కేటాయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్త గూడెం కేటాయించడంతో అక్కడ సీపీఐ గెలిచింది. కానీ తమకు కూడా ఒక్క సీటే కేటాయిస్తామని చెప్పడంతో .. సీపీఎం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులు పెట్టుకోలేదు. విడిగానే పోటీ చేసింది. బలం ఉన్న చోటల్లా పోటీ చేసినా.. స్వయంగా తమ్మినేని వీరభద్రం పోటీ చేసినా ప్రయోజనం లేకపోయింది. ఎక్కడా డిపాజిట్లు కూడా రాలేదు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ పోటీ చేయడానికి అభ్యర్థుల్ని ప్రకటించింది. ఆ అభ్యర్థులు నామినేషన్లు కూడా వేశారు. జాతీయ స్థాయిలో కూడా కలసి పని చేస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇక్కడ పోటీ చేయడం తగదని నిర్ణయించారు. అయితే సీపీఎం అభ్యర్థుల వల్ల కాంగ్రెస్ అభ్యర్థులకు ఎంతో కొంత నష్టం జరుగుతుందన్న భావనతో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీతో కలసి పని చేస్తున్న కమ్యూనిస్టులతో మాట్లాడాలని నిర్ణయించుకన్నారు. అందుకే తమ్మినేని వీరభద్రంను సిఎం రేవంత్ చర్చలకు ఆహ్వానించి నట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో కొంత ఓటు బ్యాంక్ ఉన్న సీపీఎం వల్ల కాంగ్రెస్ పార్టీకి కొంత మేర ఓట్లు కలిసి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# ఓట్ల కోసం దేవుళ్ల వెంటపడ్డ బిజెపి

## బెజ్జూరు సన్నాహక సభలో సీతక్క విమర్శలు

**కొమురంభీం,ఏప్రిల్27(వెలుతురు):** బీజేపీ నేతలు ఓట్ల కోసం దేవుళ్లను రాజకీయ అంశాలుగా మార్చుకుంటున్నారని మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజల్లో మతచిచ్చు ఏరపడం గొప్పకాదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వివరించారు. జనం నుంచి డబ్బులు వసూల్ చేసి మరి అయోధ్యలో ఆలయం నిర్మించారని గుర్తుచేశారు. దేవుడి సెంటిమెంట్ వల్ల నాలుగు ఓట్లు పడతాయని చూస్తారని విరుచుకుపడ్డారు. బెజ్జూర్‌లో జరిగిన కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీతక్క మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ బయటకు వస్తాడని విమర్శించారు. మిగతా టైమ్‌లో బయటకు రాడని, ప్రజల సమస్యల గురించి పట్టించుకోడని మండిపడ్డారు. ఇప్పుడు కేసీఆర్ బయటకొచ్చి చెప్పే మాటలను ప్రజలు విశ్వసించడం లేదని విరుచుకుపడ్డారు. సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి సీతక్క విమర్శలు గుప్పించారు.

# సంపాదకీయం..

## ఇవీఎంలపై సుప్రీం తీర్పు శిరోధార్యం !

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ఇవీఎంలపై పలు సందర్భాల్లో విపక్షాలు అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఇవి ట్యాంపరింగ్ అవుతున్నాయని పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం కూడా పలు సందర్భాల్లో అనుమానాలు నివృత్తి చేసింది. టెక్నీషియన్ల సమక్షంలో వాటి పనితీరును ప్రదర్శించింది. 140కోట్ల జనాభా వున్న భారత్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ వల్ల ప్రజాస్వామ్యం బలపడిందే తప్ప వెనకడుగు వేయలేదు. గతంలో పదేళ్ల పాటు అదికారం వెలగబెట్టిన కాంగ్రెస్ హయాంలో కూడా ఇవిఎంల ద్వారానే ఓటింగ్ జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఈ మధ్యే మోడీ అధికారంలోకి రావడం తో ఈ అనుమానాలు కావాలని రేకెత్తిస్తున్నారు. మోడీ పోటీచేసిన 2014లో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నది మరచిపోరాదు. 2019లో మాత్రమే మోడీ తన అధికారం ఉండగా మళ్లీ గగెలుపొందారు. ఇవిఎంలపై ఇలా అనుమానాలు వ్యక్తం చేయడం ద్వారా కొందరు తమ సంకుచిత రాజకీయాలను ప్రదర్శిం చారు. అలాగే మళ్లీ



బ్యాలెట్ పద్దతిలో ఎన్నికలు నిర్వహించాలని కొందరు వితండవాదం చేస్తున్నారు. బ్యాలెట్ బాక్సులు ఎత్తుకెళ్లడం, ఇంకు పోయడాలు,దాడులు చేయడం, వాహనాలను దారిమళ్లించడం వంటి ఎన్నో సంఘటనలు చూశాం. ఈ క్రమంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తాజా తీర్పు రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇవిఎంలలో నమోదైన ఓట్లన్నింటినీ వీవీప్యాట్ స్లిప్పులతో నూటికి నూరుశాతం సరిపోల్చిన తరువాతే విజేతలను నిర్ణయించాలంటూ దాఖలైన పిటిషన్లను శుక్రవారం సుప్రీంకోర్టు కొట్టి వేసింది. రెండురోజుల పాటు విచారణ జరిపి, సరిగ్గా తొలిదశ పోలింగ్ ముందురోజున తీర్పును రిజర్వు చేసిన ఇద్దరు న్యాయమూర్తులూ పదిరోజుల్లోనే దానిని ప్రకటించడం ద్వారా వారు ఈ కేసుకు ప్రాధాన్యానికి ఇచ్చి దేశ గౌరవాన్ని నిలిపారనే చెప్పాలి. అదే సందర్భంలో ఇలాంటి కేసులు వేసే వారికి కూడా హెచ్చరిక చేశారు. ఈవీఎంలమీద నిరసన ప్రదర్శనలు, చర్చాకార్యక్రమాలు జరుగుతుం డటం, ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి ప్రముఖులు లేఖలు రాయడం వంటి పరిణామాల నేపథ్యంలో పిటిషన్ల విచారణ, తీర్పు ప్రకటన త్వరితంగా రావడం అత్యవశ్యకమని సర్వోన్నత న్యాయస్థానం భావించి ఉంటుంది. లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న వేళ 'ఈవీఎం–వీవీప్యాట్ల లెక్కింపు'నకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ లలో పోలైన అన్ని ఓట్లను మొత్తం వీవీప్యాట్ల స్లిప్పులతో అంటే స్లిప్పులతో సరిపోల్చాలంటూ దాఖలైన అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేసింది. బ్యాలెట్ పద్ధతిలోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం తీర్పును వెలువరించింది. వివి ప్యాట్ల లెక్కింపు అంటే ఓ రకంగా బ్యాలెట్ లెక్కింపు లాంటిదనే గుర్తించాలి. ఇవీఎంలతో వీవీప్యాట్ స్లిప్పులన్నింటినీ పోల్చి చూడాల్సిన పని లేదు. స్లిప్పులను తీసుకుని ఓటరు మరో బాక్స్‌లో వేయాల్సిన అవసరం కూడా లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రొటోకాల్స్, సాంకేతికంగా ఈవీఎంల పనితీరు తదితర అంశాలను క్షుణ్నంగా పరిశీలించి.. అధికారులను అడిగి అన్ని వివరాలను తెలుసుకున్నాకే ఈ తీర్పు చెప్తున్నామని న్యాయమూర్తులు ప్రకటించారు. ఇవీఎంలతో వీవీప్యాట్ స్లిప్పులను వందశాతం సరిపోల్చాలని వచ్చిన పిటిషన్లు సరికాదని ధర్మాసనం తేల్చింది. అయితే ఇవీఎంలలో ఎన్నికల గుర్తులను లోడ్ చేశాక ఆ యూనిట్‌ను సీల్ చేయాలి. అనంతరం వీటిని కంటైనర్లలో భద్రంగా పెట్టాలి. పలితాలు వెలువడిన కనీసం 45 రోజుల వరకు ఈవీఎంలతో పాటు, వీవీప్యాట్లను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చాలని ఇసిని ఆదేశించడం గమనార్హం.

ఎన్నికల్లో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తే, వాటిని తనిఖీ చేసుకోవచ్చని కూడా సూచించింది. ఇవీఎంలలోని మైక్రోకంట్రోలర్‌లో బర్న్ చేసిన మెమొరీని ఈవీఎం తయారీదారులైన ఇంజినీర్ల సాయంతో అభ్యర్థులు ఈ తనిఖీలు నిర్వహించుకోవచ్చన్న వెసులబాటును కూడా సుప్రీం ధర్మాసనం కల్పించింది. కంట్రోల్ యూనిట్‌లోని 5 శాతం ఈవీఎంలను, వీవీప్యాట్లను సరిపోల్చుకొని ఈ విధంగా తనిఖీ చేయించుకోవచ్చని తెలిపింది. ఇలాంటి తీర్పుతో మన ప్రజాస్వామ్యం మరింత బలపడిందనే చెప్పాలి. ఇవిఎంలతో కర్నాటక, తెలంగాణల్లో అధికారం దక్కించు కున్న కాంగ్రెస్ అగ్రనేతలు ఇప్పుడు దీనికి సమాదానం చెప్పాలి. అక్కడా ట్యాంపరింగ్ జరిగిందని ఆరోపించాల్సి ఉంటుందా అన్నది చెప్పాలి. ఈవీఎం వ్యవస్థమీద న్యాయమూర్తులు అపరిమిత విశ్వాసాన్ని వెలిబుచ్చారు. ఇద్దరు న్యాయమూర్తులు వేర్వేరు తీర్పుల్లో ఏకాభిప్రాయాన్ని ప్రకటించడం మరీ విశేషం. పిటిషన్‌దారులు వెలిబుచ్చిన అన్ని అభ్యంతరాలు, అనుమానాలు, చేసుకున్న విన్నపాలు అన్నింటినీ కొట్టివేస్తూ తీవ్రమైన వ్యాఖ్యలు చేయగం గమనార్హం. బ్యాలెట్ పేపర్ వాడిన రోజుల్లో దేశం ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నది. బూత్‌ల స్వాధీనం, బ్యాలెట్ పత్రాలను నాశనం చేయడం వంటివి చాలా జరిగాయి. ఈవీఎంలు వచ్చిన తరువాత ఆ తరహా అక్రమాలకు పూర్తిగా తెరపడింది. అంతమాత్రాన ఈవీఎంలను ఎంతమాత్రం అనుమానించకూడదని ఏమీ లేదు. వాటిని ట్యాంపర్ చేయవచ్చునన్న వాదనలు, ప్రదర్శనలు జరుగుతున్నప్పుడల్లా ఎన్నికల సంఘం ఖండిస్తూ వస్తున్నది. గుడ్డిగా ఒక వ్యవస్థను అనుమానించడం సరైనది కాదని న్యాయమూర్తులు అన్నారు. సాంకేతిక అంశాలను, నమోదైన డేటాను పరిశీలించిన తరువాత ఈవీఎంలపై అనుమానాలు సహేతుకమైనవి కావని నిర్ధారణకు వచ్చినట్టుగా న్యాయమూర్తులు ప్రకటించారు. కొందరు స్వార్థపరశక్తులు ఈ దేశం సాధించిన విజయాలను తక్కువ చేయాలని చూస్తున్నారని, అభివృద్ధిని బలహీనపరచేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి ప్రయత్నాలను మొగ్గలోనే తుంచేయాలని ఒక న్యాయమూర్తి ఆగ్రహించారు. 97కోట్ల మంది ఓటర్లున్న దేశంలో నూరుశాతం పేపర్‌స్లిప్పులను సరిపోల్చడం అసాధ్యం. ఇలాంటి పరిస్థితుల్లో అనుమానాలు పక్కన పెట్టి, వాటిని నివృత్తి చేసుకోవాలన్న సుప్రీం ధర్మాసనం సూచనలు శిరోధార్యం.

## జ్ఞానంతోనే ప్రతిభ ఇనుమడిస్తుంది!

వీలైనంత వరకు జ్ఞానాన్ని సముపార్జించాలి. అది మనవరకే కాకుండా నలుగురితో పంచుకోవాలి. మన జ్ఞానం అందరికీ ఉపయోగ పడాలి. అప్పుడే మన ప్రతిభ ఇనుమడిస్తుంది. ఎందుకంటే మనం సాధించాలనుకొన్న కార్యంలో సన్నిహితులు మనకు సహాయం చేస్తారు. అప్పుడు మన సాధన సులువవుతుంది. నువ్వు ఈ కార్యం సాధించగలవు అంటూ హితులు, మిత్రులు, సహచరులు ధైర్యం చెబితేనే హనుమ సముద్రం దాటి లంకకు చేరి కార్యం సాధించుకొని వచ్చి 'చూశాను సీతను' అనగలిగాడు. మనం ఏదైనా గొప్ప కార్యాన్ని తలపెట్టి పూర్తి చేయాలనుకొంటే మనకో మంచి స్నేహితుడు ఉండాలి. అతడు విమర్శకుడు, మార్గదర్శకుడైతే ఎన్నో మంచి మాటలను ఉపదేశిస్తాడు. అప్పుడు మనం అనుకొన్న సాధన సఫలమై తీరుతుంది. మనందరిలో ప్రత్యేకత ఉంది. కానీ, దాన్ని కనిపెట్టే తీరిక ఓపిక ఉంటే ఏది సాధించడంలోనైనా మనలో ప్రాజ్ఞత వికసిస్తుంది. సూర్యవంశానికి చెందిన భగీరథుడు సగరుడి వారసులకు ఉత్తమ గతులను కలగజేసేందుకు దివిజ గంగను భువికి తెచ్చే మహా ప్రయత్నం చేశాడు. ఈ సాధననే భగీరథ సాధన అన్నారు. ప్రతి మనిషీ అద్భుతంగా జీవించాలని ఆదిశంకరాచార్యులు తరచూ అనేవారట.



అలా బతికితే ప్రతి రోజూ సాధనకు మనసు ఉరకలు వేస్తుంది. రాబోయే రోజులన్నీ ఆశాజ్యోతులవుతాయి. ఆదిశంకరులు దేశాన్ని మొత్తం కాలినడకన పర్యటించి తాను తలపెట్టినట్లు నాలుగు పీఠాలను నెలకొల్పగలిగారు. పాశ్చాత్య పురాణాల్లోని నాయకులు కండబలం కలవారు. మన భారతీయ ఇతిహాసాల్లో ధీరులు నైతికంగా ధార్మికంగా బలవంతులు. కండబలం కంటే గుండెబలం మనోబలం శక్తిమంతమైనవి. ఇలాంటి సాధకులే రామాయణ మహాభారత వీర గాథలకు కారకులు.

## మేడే స్ఫూర్తితో వర్గ ఉద్యమాలు నిర్మిద్దాం!

ప్రతి సంవత్సరం మే 1ని మేడేగా ప్రపంచ వ్యాప్తంగా తమ హక్కుల సాధన కోసం పోరాడుతామని కార్మికులు ప్రదర్శనలు, సభలు జరుపుతూ ఐక్యతను చాటుతారు. పాలకులు, పెట్టుబడిదారుల కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యమిస్తామని శపథం చేస్తారు. 19వ శతాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రారంభమైన పారిశ్రామిక విధానం వలన కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయి. వారికి నిర్ణీత పని గంటలు పని లేకపోవటం, ఎటువంటి హక్కులూ లేక పోవటం, రోజులో 14 నుండి 15 గంటల నిర్బంధ పనివేళలు అమలు జరగటం కార్మికుల దుర్భర పరిస్థితికి అద్దం పట్టింది. పనికి వెళ్లినవాళ్లు ఎప్పుడు ఇంటికి తిరిగి వస్తారో తెలియదు.

ఇలాంటి పరిస్థితి వేలాది మంది కార్మికులను పొట్టన పెట్టుకుంది. ఇందుకు పారిశ్రామికవేత్తల ధనదాహమే కారణం. దుర్భర పరిస్థితుల నుంచి బయటపడాలనే ఆలోచన కార్మికుల్లో ప్రారంభమైంది. ఆ ఆలోచన లో భాగమే 1884 అక్టోబర్ 7న అమెరికాలోని చికాగో నగరంలో నిర్వహించిన కార్మిక సదస్సు సంఘటిత వాణిజ్య వ్యాపార సంస్థల కార్మిక సంఘాలు ఇందుకు నడుం బిగించాయి. పీడనకు వ్యతిరేకంగా, ఎనిమిది గంటల పని కోసం ఉద్యమించాలని అవగాహన సదస్సులో ఏర్పడింది. ఇందుకు కార్మిక సంఘాలు సన్నాహాలు ప్రారంభించాయి. సమ్మెకు సిద్ధమైనాయి. 1886 మే1 ఉదయం 10 గం. అమెరికా అంతటా సమ్మెసైరన్ మోగింది. 13 వేల పారిశ్రామిక సంస్థలు మూతపడ్డాయి. 3 లక్షల మంది కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె ప్రారంభమైన 24 గం. తర్వాత కార్మికుల సంఖ్య 4 లక్షలకు చేరింది. చికాగో నగరంలో 40 వేల మంది కార్మికులు తమ కుటుంబాలతో ప్రదర్శనలో పాల్గొన్నారు. అనేక దేశాల్లో ఎర్ర జండాలు రెపరెపలాడాయి. ప్రభుత్వాలు బెంబేలుపడ్డాయి. పారిశ్రామికవేత్తల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. పెట్టుబడిదారుల కనుసైగలతో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఆరుగురు కార్మికులు నేలకొరిగారు.

కాల్పులకు వ్యతిరేకిస్తూ 1886 మే 4న 'హే' మార్కెట్ కార్మికులతో నిండిపోయింది. ఖబడ్దార్ మమ్ములను కాల్చి చంపుతారా అంటూ కార్మికుల ఆగ్రహావేశాల మధ్య సభ ప్రారంభమైంది. సభపై పోలీసులు దాడి చేయటంతో కార్మికులు తిరగబడ్డారు. చాలా మంది తలలు పగిలాయి, చేతులు, కాళ్లు తెగిపడ్డాయి. మార్కెట్ ప్రాంతం కార్మికుల రక్తంతో తడిచిపోయింది. ఏడుగురు పోలీసులు, ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. కార్మిక నాయకులపై కేసులు బనాయించి 7 గురికి మరణశిక్ష, 8 మందికి 15 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు. చికాగో కార్మికుల పై పోలీసుల హింసాకాండను ఖండిస్తూ అనేక దేశాల్లో పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిగాయి. కార్మికుల అమరత్వం 8 గంటల చట్టానికి నాంది పలికింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వలస పాలనలో భారత కార్మికులు కూడా దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. రోజుకి



12 నుండి 25 గం. పని చేశారు. ఎటువంటి హక్కులు లేవు. పరిస్థితులను మెరుగుపర్చుకునే ఆలోచనకు వచ్చారు. చికాగో కార్మికుల పోరాటానికి ముందే భారత కార్మికులు 8 గం. పని దినం డిమాండ్ చేశారు.

భారతీయ రైల్వే కార్మికులు 1862లో 8 గం. పని డిమాండ్ చేస్తూ మొట్టమొదటి సమ్మె చేశారు. సమ్మెపై వలస పాలకులు తీవ్ర నిర్బంధం ప్రయోగించారు. కొందరు కార్మికులు ప్రాణాలు కూడా కోల్పోయారు. మద్రాస్ ప్రెసిడెన్సీలో 1882–90 మధ్య 25 సమ్మెలు జరిగాయి. బెంగాల్ జూట్ మిల్లుల్లో జరిగిన సమ్మెలు చాలా ముఖ్యమైనవి. 1905లో భారత ప్రభుత్వ ముద్రణాలయ కార్మికులు నెల రోజులు సమ్మె చేశారు. చారిత్రక విజయం సాధించారు. నవంబర్ 18, 1907లో బెంగాల్ లోని అసన్సోల్‌లో తమ డిమాండ్ల సాధన కోసం రైల్వే కార్మికులు సమ్మె చేశారు. ఈ సమ్మె దేశవ్యాప్తంగా విస్తరించింది. బాలగంగాధర్ తిలక్‌పై విచారణను వ్యతిరేకిస్తూ 1908 లో బొంబాయిలోని కాటన్, గ్రీవ్స్ మిల్లు కార్మికులు పని నిలిపి వేశారు. భారతదేశ శ్రామికవర్గం చేసిన మొట్టమొదటి రాజకీయ సమ్మె ఇది. అన్ని బట్టల మిల్లులు, రైల్వేవర్క్‌షాప్‌ల కార్మికులు 1920 సమ్మె చేశారు. బ్రిటిష్ వలస పాలకులు సైన్యాన్ని ప్రయోగించి అణచివేతకు పూనుకోగా 16 మంది కార్మికులు చనిపోయారు, 50మంది గాయపడ్డారు.

నెహ్రూ దగ్గర నుంచి మోడీ వరకు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు జరుపుతూనే ఉన్నారు. సామ్రాజ్యవాదుల, బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలు కాపాడుతూనే ఉన్నారు. రాజీవ్ గాంధీతో ప్రారంభమై నూతన ఆర్థిక విధాలు మన్మోహన్ సింగ్ పాలనలో తీవ్రమై ప్రపంచ వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయడంతో పరిపూర్ణమైంది. ఎటువంటి మినహాయింపు లేకుండా మోడీ ప్రభుత్వం నూటికి నూరు శాతం పెట్టుబడిదారీ విధానాలను అమలు జరుపుతున్నది. అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లోకి విదేశీ పెట్టుబడులు చొరబడ్డాయి. పి.వి నరసంహరావు, మన్మోహన్ సింగ్ పాలనలో ప్రారంభమైన పెట్టుబడుల ఉపసంహరణ మోడీ పాలనలో పరాకాష్ఠకు చేరి మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను అమ్మకానికి పెట్టారు. 49 పరిశ్రమలను కారుచవకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టారు. బడా వ్యాపార వేత్తలు బ్యాంకుల్లో తీసుకున్న అప్పులను మొండి బకాయిల పేరుతో రద్దు చేశాడు. బిజెపి పార్టీ మొదటి నుంచి కార్మిక వ్యతిరేక విధానాలు కలిగి ఉంది.

## 'నోటా' ఓటును గెలిపిస్తుందా!

నోటా ఎన్నికలలో సాధారణ ప్రజల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచుతుంది. ఈ ఆప్షన్‌తో ఓటరు తన అయిష్టాన్ని వ్యక్తం చేయడానికి ఆస్కారం ఉంది. తద్వారా తాము నిలబెట్టిన అభ్యర్థులను ప్రజలు అంగీకరించరని, మంచి అభ్య ర్థులను నిలబెట్టాలని పార్టీలకు సందేశం కూడా పంపినట్టవుతుంది. నోటా లేని కాలంలో ఓటరు ఏ అభ్యర్థినీ ఇష్ట పడకపోతే.. ఓటు వేయడానికి ముందుకొచ్చేవాడు కాదు. దీంతో ఆ ఓటు వృథా అయ్యేది.

జాస్వామ్యంలో పౌరులు పెద్ద సంఖ్యలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడం అవసరం. ఇది సజీవ ప్రజాస్వామ్యానికి ప్రతీక. అయితే ఓటర్లు ఏ అభ్యర్థినీ అర్హులుగా గుర్తించకపోతే? దీన్ని దృష్టిలో ఉంచుకుని, ఎన్నికల సంఘం ఒక వ్యవస్థను అభివృద్ధి చేసింది. దీని ద్వారా ఎంత శాతం మంది ప్రజలు ఎవరికీ ఓటు వేయడం సరికాదని భావించే ఈ ప్రక్రియకు కమిషన్ 'నోటా' అని పేరు పెట్టింది. ప్రజలు ఎన్నుకున్న నేతలే పాలకులుగా మారే పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత కీలకం. కాలానుగుణంగా ఈ ఎన్నికల ప్రక్రియలో మార్పులు, సంస్కరణలు చోటు చేసుకుంటున్నాయి. వివిధ రాజకీయ పార్టీల తరఫున పోటీలో నిలిచే అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల్లో పోటీపడుతూ ఉంటారు. వారిలో ఓటర్లు తమకు నచ్చినవారికి ఓటేయడం.. అలా ఎక్కువ ఓట్లు వచ్చిన వారిని విజేతగా ప్రకటించడం చూస్తూనే ఉన్నాం. సాధారణంగా ప్రజాస్వామ్యం అంటే మెజారిటీ అభిప్రాయం ప్రకారమే నడచుకోవాలని అర్థం.

కానీ ఈ ప్రక్రియలోనూ తరచి చూస్తే లోపాలు కనిపిస్తాయి. ఉదాహరణకు 100 ఓట్లు ఉన్న ఓ నియోజక వర్గంలో నాలుగైదు పార్టీలు, ఒకరిద్దరు స్వతంత్రులు పోటీ చేశారని అనుకుందాం. వారిలో ఒక అభ్యర్థికి 25 ఓట్లు, మిగతా అభ్యర్థులు, స్వతంత్రులకు 20 ఓట్ల కంటే తక్కువ వచ్చాయని అనుకుందాం. ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం ప్రకారం 25 ఓట్లు పొందిన అభ్యర్థి గెలిచినట్టు లెక్క. కానీ నిజానికి ఆ అభ్యర్థిని వద్దు అనుకున్న ఓటర్లు 75 మంది ఉన్నారు. అందుకే వారు తమకు నచ్చిన ఇతర అభ్యర్థికి ఓటేశారు. కానీ ఓటర్లు నిరాకరించడం అనేది లెక్కలోకి రావడం లేదు. కాబట్టి మెజారిటీ ప్రజలు అంగీకరించకపోయినా సరే ఈ ఎన్నికల ప్రక్రియలో గెలుపొందే అవకాశం ఉంది. అయితే ఒక్కోసారి పోటీలో ఉన్న అభ్యర్థులెవరూ ఓటరుకు నచ్చలేదంటే..తన వ్యతిరేకతను తెలియజేయడానికి ఒకటే మార్గం ఉండేది.

అది పూర్తిగా ఎన్నికలను బహిష్కరచడమే. సాధారణ పరిస్థితుల్లోనే 100 ఓట్లకు పోలవుతున్నది గరిష్ఠంగా 70 శాతం కూడా ఉండడం లేదు. పట్టణ ప్రాంతాల్లో 50 శాతం ఓట్లు




పోలైతే గొప్ప విషయంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో అభ్యర్థులు నచ్చలేదని ఓటేయడం మానేస్తే.. ఆ ఎన్నికలకు అర్థమే లేకుండా పోతుంది. అందుకే అభ్యర్థులు నచ్చకపోయినా సరే.. ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకుంటూ తన అభిప్రాయాన్ని తెలియజేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం తీసుకొచ్చిన సరికొత్త అవకాశమే నోటా (%చీూూ). చీశీఅవ వాట ఎ్తువవ-ూఎశీజవ% కు సంక్షిప్త రూపమే %చీూూ%. అంటే పైనున్న అభ్యర్థులెవరూ కాదు అని దాని అర్థం. అభ్యర్థుల పేర్లతో పాటు నోటా కూడా ఒక గుర్తును కలిగి, ఇవిఎంలో అన్నింటి కంటే చివరను ఉంటుంది. అభ్యర్థుల జాబితాలో ఏ ఒక్కరూ నచ్చలేదు అనుకున్నప్పుడు ఓటరు ఈ నోటాకు ఓటు వేయవచ్చు.

సిఇసి నోటాను అందుబాటులో తేవడం వరకు ఓకే. అభ్యర్థుల గుణగణాలు పరిశీలించి..ఎవరూ నచ్చలేదని నిర్ణయించుకుని ఓటేసే ప్రజలు 100 మందిలో ఒకరిద్దరు ఉంటే ఎక్కువ. అటూ ఇటూగా సగటున 1 శాతం లోపే ఈ గుర్తుకు ఓట్లు పోలవుతుంటాయి.

ఈ మధ్యన 2023 ఏడాది చివరిలో జరిగిన వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో చత్తీస్‌గఢ్‌లో అత్యధికంగా 1.5 శాతం ఓట్లు నోటాకు వచ్చాయని గణాంకాలు చెబుతున్నాయి. తద్వారా ఆ మేరకు ఓటర్లు తమ నిరసన వ్యక్తం చేసినట్టు రికార్డవుతోంది. కానీ ఒకవేళ పోటీలో ఉన్న అభ్యర్థులందరి కంటే ఎక్కువ ఓట్లు నోటా సాధిస్తే ఏమవుతుంది? ఇదే ప్రశ్న ఓటు వేయడానికి వెళ్లే చాలామంది మదిలో మెదులుతూ ఉంటుంది. చట్టసభలకు (అసెంబ్లీ, లోక్‌సభ) జరిగే ఎన్నికల్లో ఒకవేళ ఎక్కడైనా నోటాకు అత్యధిక ఓట్లు పడ్డాయంటే.. అక్కడ ద్వితీయ స్థానంలో నిలిచిన అభ్యర్థి గెలిచినట్టుగా ప్రకటిస్తారు. అంటే మెజారిటీ ప్రజలు అభ్యర్థులను తిరస్కరించినా సరే.. వారి తిరస్కరణకు ఫలితం లేకుండా పోతోంది. ఇదే అంశంపై సుప్రీం కోర్టులోనూ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాలు దాఖలయ్యాయి. హోరాహోరీగా వాదనలు జరిగాయి. తమ అభిప్రాయం చెప్పాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘాన్ని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

ఈ సందర్భంగా జరిగిన వాదనల్లో పిటిషనర్లు కొన్ని సూచనలు చేశారు. ఓటర్ల తిరస్కరణను కచ్చితంగా గుర్తించాలని, ఎక్కడైనా నోటా అత్యధిక ఓట్లు సాధిస్తే.. అక్కడ ఎన్నికలను రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని, రద్దయిన ఎన్నికల్లోని అభ్యర్థులు మళ్లీ పోటీ చేయడానికి వీల్లేకుండా నిబంధనలు పెట్టాలని సూచించారు. రెండోసారి కూడా నోటాకే ఎక్కువ ఓట్లు వస్తే అన్న ప్రశ్న తలెత్తింది. ఓటర్లను ప్రభావితం చేయగల సంస్థలు ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిస్తే పదేపదే నోటాకే ఓట్లు వేయించే అవకాశం కూడా ఉంటుందని, మొత్తంగా ఎన్నికల ప్రక్రియ అపహాస్యం అవుతుందన్న చర్చ కూడా జరిగింది. సర్వోన్నత న్యాయస్థానంలో కేసుల సంగతి ఇలా ఉంటే.. ఇప్పటికీ నోటా అంటే 'కోరల్లేని పులి' మాదిరిగానే మిగిలిపోయింది.

## ఇంధనం, ఎరువులపై యుద్ధ ప్రభావం

మధ్యప్రాచ్యంలో ఎప్పుడు ఎలాంటి ఉద్రిక్తతలు వచ్చినా వెంటనే అది పెట్రోల్, డీజిల్ ధరలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ప్రస్తుతానికి అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు 1 శాతం పెరిగాయి. మార్కెట్‌లో స్థిరత్వం కోసం ఒపెక్ చమురు దేశాలు సరఫరాని కొంత తగ్గించాయి. ధరల్లో పెద్దగా మార్పు లేకపోయినా, ఇప్పుడు ఇజ్రాయెల్ ఇరాన్ సంఘర్షణలతో చమురు ధరలు కచ్చితంగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇజ్రాయెల్ భూభాగంపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల ప్రయోగం, ఇజ్రాయెల్ ఆయిల్ ట్యాంకర్‌పై దాడి తదితర సంఘటనలు తాజాగా చోటు చేసుకోవడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతల జ్వాలలు చెలరేగి విదేశీ చమురు, సహజ వాయువుల సరఫరాపై ఆధారపడిన భారత్‌కు అగ్నిపరీక్ష ఎదురైంది.

భారత్ రోజూ 4.7 మిలియన్ బ్యారెల్ల ముడి చమురును, అంటే తన అవసరాల్లో 88%, అలాగే 47% సహజ వాయువు డిమాండ్ కోసం ధ్రువీకృత సహజవాయువు (లిక్విఫైడ్ నేచరల్ గ్యాస్)ను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. చాలా వరకు ఈ అవసరాలు రెండు సముద్ర మార్గాల మీదుగా నౌకల ద్వారా భారత్‌కు చేరుకొంటుంటాయి. ఈ సముద్ర మార్గాల్లో ఒకటి హౌముజ్ జలసంధి కాగా, రెండవది ఎర్రసముద్రం (రెడ్‌సీ). ఎందుకంటే చైనా, అమెరికా మాదిరిగా భారత్‌కు రవాణా పైపులైన్లు లేవు. గాజాపై ఇజ్రాయెల్ దాడికి ప్రతీకారంగా యెమెన్ కేంద్రంగా ఉన్న హౌతీ రెబెల్స్ దాడులతో జనవరి నుంచి ఎర్ర సముద్రం నౌకా రవాణా మార్గం తీవ్ర ఒత్తిడులను ఎదుర్కొంటోంది. ఇప్పుడు హౌముజ్ జలసంధి కూడా తీవ్ర అలజడులకు గురవుతోంది. పర్షియా జలసంధికి, ఒమన్ జలసంధి, అరేబియా సముద్ర మార్గానికి అనుసంధానమైన హౌముజ్ జలసంధి ప్రపంచంలోనే అతి కీలకమైన చమురు రవాణా మార్గం. ఇప్పుడు పశ్చిమాసియా సంఘర్షణల వ్యాప్తితో సంక్లిష్ట పరిస్థితితో సతమతమవుతోంది. ఇరాన్ రోజుకు 3.2 మిలియన్ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తుంది. అంతేకాక హౌముజ్ జలసంధిపై నియంత్రణ ఇరాన్‌దే. 30 శాతం చమురు ఈ మార్గం ద్వారానే రవాణా అవుతుంది. అలాగే 70% చమురు నౌకలు దీని ద్వారా ఆసియాకు రవాణా అవుతుంటాయని ముంబైకు చెందిన వాణిజ్య వర్గాలు పేర్కొన్నాయి. ఏది ఉద్రిక్తత పెరిగినా ఇరాన్ చమురు ఉత్పత్తిపైనా హౌముజ్ జలసంధి రవాణా పైనా తీవ్ర ప్రభావం చూపిస్తుంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ఫలితంగా ఏప్రిల్‌లో బ్యారెల్ ఒక్కింటికి ముడి చమురు 90 డాలర్ల వరకు పెరగ్గా, ఇప్పుడు 100 డాలర్ల వరకు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

గత సెప్టెంబర్ నుంచి ఇది అత్యధిక స్థాయి అని చెబుతున్నారు. భారత్‌కు భారీగా చమురు సరఫరా చేసే రష్యా గత ఏప్రిల్ 14 వరకు భారత్‌కు కావలసిన ఇంధనంలో 34% మేరకు సుయెజ్ కెనాల్ ద్వారా సరఫరా చేయగలిగింది. భారత్‌కు డీజిల్ వంటి ఉత్పత్తుల ఎగుమతులకు ఎర్ర సముద్రం కూడా కీలకమైన రవాణా మార్గం. అయితే హౌతీ దాడుల ఫలితంగా జనవరిలో ఈ మార్గం తీవ్ర ఒడిదుడుకులకు గురైంది. భారత్‌కు కావలసిన ముడి చమురు ఉత్పత్తుల్లో మరో 46% హౌముజ్ జలసంధి ద్వారా గల్ఫ్ దేశాల నుంచి రవాణా అవుతుంటాయి.



కానీ హౌముజ్ జలసంధి సమీపాన కంటైనర్ షిప్ ఎంఎస్‌సి ఏరియెస్‌ను ఇరాన్ ఏప్రిల్ 13న దాడి చేసి పట్టుకున్న తరువాత ఈ మార్గంలో నౌకల భద్రతపై ఆందోళనలు పెరుగుతున్నాయి. ప్రపంచ దేశాల సముద్ర రవాణాల్లో నాలుగో వంతు కన్నా ఎక్కువ హౌముజ్ జలసంధి ద్వారానే జరుగుతుంది. అలాగే లిక్విఫైడ్ నేచరల్ గ్యాస్ రవాణాలో అయిదో వంతు ఈ జలసంధి ద్వారానే జరగడం గమనార్హం. ఈ పరిస్థితుల్లో భారత్‌లోని చమురు నిల్వలు కొన్ని రోజుల వరకే సరిపోతాయి.

ఇప్పుడు ఇరాన్ ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు ముడి చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతాయని వాణిజ్య వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. బ్యారెల్‌కు 90 డాలర్ల వంతున ధరలు పెరిగితే బారత రిఫైనర్లు అమ్మకాల్లో చాలా నష్టాలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలకు సంబంధించి ముడి చమురు వాణిజ్యం బ్యారెల్‌కు 80 డాలర్ల వంతున పెరిగి ఉందని గమనించాలి. రెండేళ్ల క్రితం ఉక్రెయిన్‌పై రష్యా దాడి ప్రారంభించిన సమయంలో కూడా ఇంధనం, ఎరువుల సరఫరాపై తీవ్ర ప్రభావాన్ని భారత్ ఎదుర్కోవలసి వచ్చింది. ఇక నేచరల్ గ్యాస్ దిగుమతిపై భారత్ రష్యా, ఇరాన్ వంటి ఇతర దేశాలపై ఆధారపడవలసి వస్తోంది. ఎరువుల తయారీకి ప్రాధాన్యం ఇచ్చి స్వదేశీయంగా సబ్సిడీ ధరకు గ్యాస్ లభిస్తేనే ఎరువులు ఉత్పత్తి అవుతాయి. ఆ తరువాత ఇళ్లకు, రవాణాకు గ్యాస్ కేటాయింపు ప్రాధాన్యం లభిస్తుంది. ఈ రీతి లో ప్రాధాన్యం లభిస్తే ఎల్ఎన్‌జి దిగుమతి మరింత పెరుగుతుంది.

ఇప్పుడు రష్యా, ఉక్రెయిన్ దేశాలు రణజ్వాలల్లో ఉండడంతో వాటి నుంచి భారత్‌కు చమురు, ఎరువులు రావడం కష్టమవుతోంది. ఈ దేశాల రీజియన్ నుంచి మొత్తం మీద 43 శాతం పొటాష్ సరఫరా అవుతుంది. ప్రపంచ దేశాలకు సరఫరా అయ్యే యూరియాలో 14% ఒక్క రష్యా నుంచే సరఫరా అవుతోంది. డిఎపిలో రష్యా సరఫరా దాదాపు 10 శాతం వాటాతో రెండో ఉత్పత్తిదారుగా రష్యా ఉంటోంది. ప్రపంచ దేశాలకు గ్యాస్ ఎగుమతిలో రష్యా వాటా 25% కన్నా ఎక్కువగా ఉంటోంది. రష్యా నుంచి ఐరోపా యూనియన్ దేశాలు 40 శాతం వరకు గ్యాస్‌ను దిగుమతి చేసుకుంటున్నాయి. అలాగే చమురు ఉత్పత్తిలో ప్రపంచం మొత్తం మీద మూడో ఉత్పత్తిదారుగా రష్యా ఉంటోంది. ముడి చమురు ఉత్పత్తిలో 12 శాతం రష్యా నుంచే వస్తోంది. భారత్ విషయానికి వస్తే పొటాష్‌లో కావలసినవి 50 శాతం రష్యా, బెలారస్ నుంచే రప్పించుకోక తప్పదు. భారత్ డిఎపి డిమాండ్‌లో దాదాపు 60 శాతం చైనా, సౌదీ అరేబియా నుంచే లభిస్తోంది. గ్యాస్ గురించి చూస్తే భారత్‌కు సరఫరా అయ్యే మార్గాలు 10 శాతం నుంచి రష్యా నుంచే కాకుండా వైవిధ్యంగా ఉంటున్నాయి.

యుద్ధం తీవ్రమవుతోన్న దశలో రష్యా తదితర దేశాల నుంచి సరఫరాలకు భారీ అంతరాయం కలుగుతోంది. ఐరోపా యూనియన్ , అమెరికా దేశాల ఆర్థిక ఆంక్షలు గనుల తవ్వకం నుంచి ఉత్పత్తి, ఉత్పత్తి నుంచి రోడ్డు, సముద్ర రవాణా మార్గాలు అనుకూలంగా ఉండడం లేదు. నల్లసముద్రంలో యుద్ధ నౌకలు స్థావరం కావడంతో సముద్ర రవాణా స్తంభించి పోతోంది. మరికొన్ని నెలల వరకైనా ఈ ఆటంకాలు ఎదురుకావచ్చు. భారత దేశానికి సరఫరాలో ఇబ్బందులే కాకుండా దిగుమతుల వ్యయం బిల్లు కూడా అమాంతంగా పెరిగే ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందని విశ్లేషకులు ఆందోళన చెందుతున్నారు. పొటాష్ సరఫరాలో ఈ ఆటంకాలు బాగా ఉంటాయి. రష్యా, బెలారస్ వల్ల మన అవసరాలు 50 శాతం తీరుతున్నా, ఈ రీజియన్‌లో మనం ఆధారపడడం తక్కువే అయినా సరఫరాలో భారీ కోత కారణంగా భారత్ దిగుమతి బిల్లు అత్యధికంగా చెల్లించవలసి వస్తోంది. స్వేచ్ఛా విపణిలో ఈ పరిశ్రమ తీవ్రమైన ఒత్తిడికి గురయ్యే పరిస్థితి ఏర్పడవచ్చు.



## మునుగోడు నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులుగా మూడవసారి ఎన్నికైన ఎస్కే. బడేసాబ్

**వెలుతురు న్యూస్ నారాయణపూర్ :**
సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన ఎస్కే బడేసాబ్ ఐ ఎన్ టి యు సి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు గా మూడవ సారి ఎన్నికయ్యారు. ఇట్టి నియామక పత్రాన్ని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. తన నియామకానికి సహకరించిన ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు జి. సంజీవరెడ్డి రాష్ట్ర ఛైర్మెన్ ఆర్ ప్రకాష్ గౌడ్, ఐ ఎన్ టి యు సి జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగన్న గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.బి. చంద్రశేఖర్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు బోయ రామచంద్రం కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్ , లోడే రఘు, గడ్డం శంకరయ్య, మహ్మద్ జానీ,మంచాల దశరథ,,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేసిన ఆశవర్కర్

**నంగునూర్ మండలం వెలుతురు ఏప్రిల్27:**
సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం కొండంరాజుపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు గ్రామ ఆశ వర్కర్ ఓఆర్ఎస్



ప్యాకెట్లు పంపిణీ చేశారు ఉపాధి హామీ పథకం కూలీలు వడదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

### - ఆర్టిసి బస్సు, ఆటో, బైక్ డీ

**కొల్చారం, 27 ఏప్రిల్ 2024 (వెలుతురు న్యూస్):**
మెదక్ సంగారెడ్డి రహదారిపై వరిగుంతం గేటు వద్ద శనివారం మధ్యాహ్నం



ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం మెదక్ నుండి పటాన్చెరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న అందోల్ మండలం పోసానిపేట గ్రామానికి చెందిన దామోదర్ ఆటోను ఢీ కొట్టింది. దీంతో ఒక్కసారిగా అదుపుతప్పిన ఆటో వెనకే వస్తున్న బైకర్ ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో పక్కనే కాలినడకన వెళ్తున్న రంగంపేట గ్రామానికి చెందిన ఖాజా కు సైతం తీవ్ర గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ కు ఒక కాలు, ఒక చేయి విరగ్గా, మోటార్ సైకిల్ నడుపుతున్న వ్యక్తికి కాలు విరిగింది. స్థానికులు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ తారా సింగ్ ఆధ్వర్యంలో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## సోలార్ పవర్ వినియోగం పెరగాలి: తుమ్మల యుగంధర్

**హైదరాబాద్ హైటెక్స్ వెలుతురు న్యూస్ ఏప్రిల్ 27**
హైదరాబాదు లోని హైటెక్స్‌లో అనాలెజింగ్ సోలార్ పవర్ కంపెనీ వారు రైతులకు అవగాహన కల్పించే సదస్సులో పాల్గొన్న డాక్టర్ తుమ్మల యుగంధర్ గారు మాట్లాడుతూ సోలార్ పవర్ ద్వారా కలిగే ఉపయోగాలు గురించి ప్రతి ఒక్కరూ తప్పక తెలుసుకోవాలని అలాగే సోలార్ EV ఛార్జింగ్ స్టేషన్



వలన కలిగే ప్రయోజనాలు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని యువకులు ఇలాంటి మార్గాలు ఎంచుకొని స్వతహాగా వ్యాపారం చేసుకొని మంచి వ్యాపార వెత్తలుగా ఎదగాలని వారు కోరారు , అలాగే రైతులకు ఇలాంటి సదస్సులు మరిన్ని కల్పించాలని వ్యవసాయంలో ఉన్న ఆధునీకరణ పద్ధతులు మరియు తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే యంత్రాలను అందుబాటులోకి తేవాలని MD Lubi Group ప్రతినిధులను వారు కోరడం జరిగింది. వారితో పాటు పాల్గొన్న ముఖ్య నాయకులు నాళం సతీశ్ గారు,వెల్ది మధు కిశోర్ గారు తదితరులు పాల్గొన్నారు







### జహీరాబాద్‌లో మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో

# ఎస్సీ సెల్ ఆత్మీయ సమ్మేళనం

**భారీ ర్యాలీ నిర్వహించిన ఎస్సీ సెల్ నాయకులు**

**దళితుల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం**

**బిజెపికి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగం మారుస్తుంది**

**బిజెపి దేశంలో మళ్లీ రాజరీకం, రాజుల పాలనల చేసేందుకు కుట్ర పన్నుతుంది**

**మోడీ మందకృష్ణ మాదిగను బుట్టలో వేసుకొన్నాడు**

**జహీరాబాద్, 27 ఏప్రిల్, వెలుతురు :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సందర్భంగా మాజీ మంత్రి వర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ అధ్వర్యంలో ఎస్సీ సెల్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ యంపి అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కర్ కు మద్దతుగా నియోజకవర్గంలోని దళితులు భారీగా తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.

మొదటగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ ప్రధాన రహదారి గుండా ర్యాలీ కొనసాగింది. అనంతరం శెట్కార్ పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఆగం చంద్రశేఖర్ మాట్లాడుతూ మన జహీరాబాద్ పార్లమెంట్ నుంచి సురేష్ కుమార్ షేట్కర్ కాంగ్రెస్ యంపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్నారని అన్నారు . దళితులు అందరూ ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ పార్టీకి ఓటు ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఈ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ మాటలకు మోసపోయి కెసిఆర్ కు ఓటేసామని మరోసారి అలాంటి పొరపాటు చెయ్యకుండా కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం ఈ ప్రాంతం ప్రజల దురదృష్టం అని తాను ఎమ్మెల్యే గా గెలుపోంది ఉంటే మంత్రి అయ్యుండే వాడినని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి జరుగడాని అవకాశం ఉండెదని అన్నారు. బిజెపి కి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగం మారుస్తుందని, దేశంలో మళ్లీ రాజరీకం, రాజుల పాలనల చేసేందుకు కుట్ర పన్నుతుందని అన్నారు. మోడీ మందకృష్ణ మాదిగ ను బుట్టలో వేసుకొని మనందరం బిజెపి కే వేస్తామని అనుకుంటున్నారని. బిజెపి కి బుట్టలో ఎవరు పడద్దని అన్నారు. పేదలకు ఇండ్లు భూములు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. దళితులు ఎవరు అధైర్య పడుద్దని మాదిగలు కూడా రాజ్యాలు ఏలారని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ భూములకు

పట్టాలు అందించనుందని తెలిపారు. అంతకు ముందు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ మాదిగ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం అసెంబ్లీలో మొట్టమొదట మాట్లాడిన ఘనత డాక్టర్ ఏ చంద్రశేఖర్ కే దక్కుతుందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు మందకృష్ణ మాదిగ మాదిగల పక్షాన కనీసం ప్రచారం చేయలేక పోయారని, నేడు బిజెపికి ఊడిగం చేస్తూ హెలికాప్టర్ తో ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ బాబు జగ్జీవన్ రామ్ ని మంత్రిని చేసిందని , మీరా కుమారి ని స్పికర్ గా చేసిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దామోదర రాజనర్సింహను డిప్యూటీ సీఎం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బీజేపీతో కాదని బిజెపి మాయలో పడొద్దని అది సుప్రీంకోర్టు పరిధిలో తేలుతుందని తెలిపారు. టి పి సి సి సోషల్ మీడియా కన్వీనర్ డాక్టర్ గిరిజా షేట్కర్ మాట్లాడుతూ....అంటరానితన నిర్మూలించిన పార్టీ కాంగ్రెస్ అని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వల్లే ఎన్నికల్లో రిజర్వేషన్ సీట్లు వచ్చాయని దళితుల అభ్యున్నతి కాంగ్రెస్తోనే సాధ్యమని అన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు, రోడ్లు ఉన్నాయని గుర్తిచేసారు. కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గజ్జెల కాంతం, గూట్ల వరప్రసాద్, కూసపాటి శ్రీను, వివిధ మండలాల అద్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మే 1, 2, 7, 8 తేదీలలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు

**ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది ప్రతి ఒక్కరూ శిక్షణ హాజరు కావాల్సిందే**

**ఈనెల 28 న ఈవీఎంలపై శిక్షణ - హాజరు కానివారిపై కఠిన చర్యలు తప్పవు**



**జహీరాబాద్, 27 ఏప్రిల్, వెలుతురు :**
జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం నియమితులైన పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు , ఇతర ఎన్నికల సిబ్బందికి మే నెల 1, 2, 7, 8 తేదీలలో వారికి కేటాయించబడ్డ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో శిక్షణా కార్యక్రమాలు రెండు విడుతలలో ఏర్పాటు చేయనున్నట్లు శనివారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటన లో తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడ్డ ఉద్యోగులందరూ విధిగా శిక్షణ కార్యక్రమాలకు హాజరుకావాలని సూచించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడ్డ ఉద్యోగులందరూ శిక్షణ కార్యక్రమం కోసం స్థానికంగా అందు బాటులో ఉండాలని ఆదేశించారు.

శిక్షణకు హాజరు కానీ ఉద్యోగులకు కఠిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు. రేపు ఆదివారం 28న సంగారెడ్డిలోని పీఎస్ఆర్ గార్డెన్లో ఈవీఎంల కమిషనింగ్‌పై ఉదయం ఏడు గంటలకు ఏఆర్వోలు, ఆర్వోలు సెక్టోరియల్ అధికారులకు ఏఎల్ఎంటి లకు , ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి పై సూచించిన అధికారులందరూ హాజరు కావాలన్నారు. శిక్షణ కు హాజరైన సిబ్బంది హాజరు తీసుకోవడానికి ఒక ప్రత్యేక సిబ్బందిని ఏఆర్వోలు నియమించాలని, శిక్షణకు అవసరమైన సామాగ్రిని సైతం సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.





### కొండ విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో

# బిజెపిలో చేరిన సింగపూర్ యువకులు

**శంకర్‌పల్లి ఏప్రిల్ 27 (వెలుతురు):**
నరేంద్ర మోదీ పాలనను కొనసాగించేందుకు దేశంలోని యువకులంతా కృతనిశ్చయంతో పని చేస్తునారన్నారని చేవెళ్ల లోక్ సభ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మున్సిపాలిటీ సింగాపురం వార్డుకు చెందిన సుమారు 50 మంది యువకులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఇప్పుడిప్పుడే యువతీ యువకులకు అవగాహన ఏర్పడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం పంపించిన నిధులను తమవిగా ప్రచారం చేసుకుంటున్నాయని ఆరోపించారు. ఇటీవల బీజేపీలోకి భారీగా చేరికలు పెరిగాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. దేశ వ్యాప్తంగా ప్రజలు నిర్ణయం తీసుకున్నారని, మోడీకి ఓటు వేయాలన్నారు. కాబట్టి చేవెళ్ల పార్లమెంట్ ప్రజలు ఓటు శాతం పది రెట్లు పెంచి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. లోక్ సభ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ తనకు దక్కనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తామంతా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులో భాగం కావాలన్ని లక్ష్యంతోనే బీజేపీలో చేరామని పార్టీలో చేరిన యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ మెజారిటీతో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

**జహీరాబాద్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అప్పం శ్రావణ్ కుమార్**

**జహీరాబాద్, 27 ఏప్రిల్, వెలుతురు :**
లోక్ సభ ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థి బిబి పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ జహీరాబాద్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ అప్పం శ్రావణ్ కుమార్ ఓటర్లను కోరారు. ఈ మేరకు పట్టణంలోని మహీంద్రా టెక్నీషియన్ కాలనీలో గడపగడపకు ప్రచారాన్ని బీజేపీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు విశ్వనాథ్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం నిర్వహించారు.



జహీరాబాద్ లోక్ సభ స్థానంలో బీజేపీని గెలిపించడం అంటే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని బలోపేతం చేయడమేనని శ్రావణ్ అన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడపడం కేవలం నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ - ఎన్డీయే ప్రభుత్వానికి సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. కాబట్టి వికసిత భారత్ ఆకాంక్షను సాకారం చేయడానికి, ప్రజా సంక్షేమం సాధ్యం చేసేందుకు కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలని కోరారు. అబ్ కీ బార్ 400 పార్ నినాదంతో మనమంతా ముందుకు సాగుదాం అని కాలనీవాసులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జహీరాబాద్ పట్టణ నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మేడిపల్లి వెలుతురు:**
బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పిర్జదిగూడ పార్టీ కార్యాలయం మేయర్ క్యాంపు ఆఫీస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించిన BRS పిర్జాదిగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు బండారి రవీందర్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్ జక్కా వెంకట్ రెడ్డి కార్పొరేటర్ కౌడే పోచయ్య మహిళా అధ్యక్షురాలు నిర్మల మరియు వివిధ డివిజన్ల అధ్యక్షులు కార్యదర్శులు, టిఆర్ఎస్ పార్టీ



నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## కోమటిరెడ్డి బ్రదర్స్‌ను విమర్శించే స్థాయి జగదీష్ రెడ్డికి లేదు

**- కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయి కుమార్ గౌడ్**

**వెలుతురు న్యూస్ రామన్నపేట:**



తెలంగాణ రాష్ట్ర సాధనలో తన మంత్రి పదవిని సైతం వదులుకొని నిరాహార దీక్ష చేపట్టిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంటులో తెలంగాణ గళం వినిపించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ విమర్శించే స్థాయి జగదీష్ రెడ్డికి లేదని కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయి కుమార్ గౌడ్ అన్నారు. పది సంవత్సరాలు మంత్రిగా ఉండి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సీటు కూడా గెలిపించుకోలేని అసమర్థ మంత్రి జగదీష్ రెడ్డి అని అన్నారు. కెసిఆర్ దగ్గర నీవు ఏమి చేసేవాడివో మీ సొంత పార్టీ వాళ్లే చెబుతున్నారు. 10, సంవత్సరాలు మంత్రిగా ఉండి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు నీవల్ల ఒరిగిందేమీ లేదని నీవల్లనే చాలామంది ఓడిపోయామని మీ పార్టీ తాజా మాజీ ఎమ్మెల్యే లంతా బాహాటంగానే విమర్శిస్తున్నారు. విద్యుత్ శాఖ మంత్రిగా యాదాద్రి పవర్ ప్లాంట్‌లో జరిగిన అవినీతిపై అతి త్వరలో జైలుకు వెళ్ళబోవాల్సి వస్తుందని జగదీష్ రెడ్డి కోమటిరెడ్డి బ్రదర్స్ పై రాద్దాంతం చేస్తున్నారు. మానవత్వానికి మంచి పేరు అయినా మా కోమటిరెడ్డి బ్రదర్స్ పై మరోసారి మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలమంతా నీకు సరైన బుద్ధి చెబుతామని ఇదే నీకు చివరి హెచ్చరిక అని అన్నారు.

### శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి

## కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం..

**హాఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్..**

**శేర్లింగంపల్లి, వెలుతురు:**
హస్తం గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ ప్రజలను కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ హాఫీజ్ పెట్ డివిజన్ అల్విన్ కాలనీలో హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలతో కలిసి శనివారం ఇంటింటి ప్రచారంలో




పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డికి సంపూర్ణ మద్దతుగా నిలవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

## కొల్లూరి మల్లప్ప కురుమ చిత్ర పటాన్ని గాంధీ భవన్‌లో ఏర్పాటు చేయండి

**సీఎంకు రాష్ట్ర కురుమ సంఘం నాయకులు విజ్ఞప్తి**

**తుర్కయంజాల్, వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీ కి మొదటి పీసీసీ అధ్యక్షులుగా అలాగే గాంధీ భవన నిర్మాణానికి పాటుపడిన కొల్లూరి మల్లప్ప కురుమ చిత్ర పటాన్ని గాంధీ భవన్ లో ఏర్పాటు చేయాలనీ శనివారం టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ కురుమ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన



నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ వారు మాట్లాడుతూ కొల్లూరు మల్లప్ప కురుమ చిత్రపటాన్ని గాంధీ భవన్‌లో ఏర్పాటు చేయాలనీ వారు కోరగా రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే ఈ నెల 29వ జరిగే కురుమ ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావాలని వారిని కోరారు.

అనంతరం సీఎం చేతుల మీదుగా వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కురుమ యువజన సంఘం అధ్యక్షులు తూకుంట అరుణ్ కుమార్,మేడ్చల్ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పర్వతాలు, నాయవాది గొరిగే మల్లేష్, ఓయూ విద్యార్థి నాయకులు కొంగల్ల పాండు, ఎరుకలి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు : కలెక్టర్ శశాంక

**ఎఆర్ఓలు,నోడల్ అధికారులు, పోలీసు అధికారులతో సమావేశమైన ఎలక్షన్ అబ్జర్వర్లు**

**రంగారెడ్డి జిల్లా, (వెలుతురు):**
చేవేళ్ళ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకుని చేవేళ్ళకు నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా, వ్యయ పరిశీలకులు రాజీవ్ చావ్రా, పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ చావ్రాలు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో చేవేళ్ళ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఎఆర్ఓలు, పోలీస్ అధికారులు, నోడల్ ఆఫీసర్లతో భేటీ అయ్యారు. రిటర్నింగ్ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు పరిశీలకులతో భేటీలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల నియమావళి అమలు, పోలింగ్, కౌంటింగ్ నిర్వహణకు చేపట్టిన చర్యల గురించి రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం, రాజేందర్ నగర్, చేవెళ్ల, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు, వికారాబాద్ జిల్లాలోని పరిగి, వికారాబాద్, తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని వివరించారు. ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా అన్ని చర్యలు తీసుకున్నామని, సంబంధిత కమిటీలను నియమించి పకడ్బందీ పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. అభ్యర్థులు, ఆయా పార్టీల ఎన్నికల వ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన కమిటీలు ఇప్పటికే క్షేత్రస్థాయి నుండి అన్ని విధాలుగా పరిశీలన జరుపుతున్నాయని



తెలిపారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు నిరంతరం సోదాలు నిర్వహిస్తున్నాయని, పట్టుబడిన నగదుకు సంబంధించి ఆధారాలు కలిగి ఉన్న వారికి గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిశీలన జరిపించి నగదును తిరిగి అందజేస్తున్నామని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఐడిఓసిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, సి.విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు తక్షణం స్పందించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈవీఎంల మొదటి ర్యాండమైజెషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి సైతం మొదటి విడత శిక్షణ తరగతులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. మే 1, 2 వ తేదీలలో రెండవ దఫా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు గుర్తించి అదనపు బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. అర్హులైన ఓటర్లు అందరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, 85 ఏళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు, దివ్యంగ ఓటర్లకు ముందస్తుగానే 12-డీ ఫారాలు అందించడం జరిగిందన్నారు. ఇంటి నుండి ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్న వారి ఓటును సేకరించేందుకు వీలుగా పోలింగ్ బృందాలను నియమించామని, ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా వారి ఇళ్లకు వెళ్లి గోప్యతను పాటిస్తూ ఓటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ సేహ్నా, వికారాబాద్ అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, ఉమా హారతి, ఎఆర్ఓలు, నోడల్ అధికారులు, డిసిపిలు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మొత్తం మోడీ వెంటే...

**- బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**రాజేంద్రనగర్ (వెలుతురు):**
దేశంలోని కోట్లాది మంది యువతీ యువకులంతా నరేంద్ర మోడీకి అండగా నిలిచారన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. శంషాబాద్ లోని వైఎన్ఆర్ గార్డెన్స్ లో జరిగిన భారతీయ జనతా పార్టీ యువ మోర్చా యువ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఎంతోమంది యువతీ, యువకులకు ఉపాధి మార్గాలు చూపిందని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు, ముద్రా లోన్స్ ద్వారా స్వయం ఉపాధి శక్తిని పెంపొందించిందన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల యువతకు మార్గ నిర్దేశం చేసిన పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోడీ సర్కారును ఆ బాసు పాలు చేసేందుకు ప్రతిపక్ష పార్టీలు ఎన్నో కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మోడీ వెంట యువత నిలబడాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మతతత్వ రాజకీయాలు చేస్తూ బిజెపిపై తప్పుడు ఆరోపణలు చేస్తుందని అన్నారు. నరేంద్ర మోడీ పాలనలో దేశ ప్రజలందరినీ కేంద్ర ప్రభుత్వం సమానంగా చూసిందని ఆయన చెప్పారు.





### మైనార్టీలను ఆదుకున్నది బిజెపినే

దేశంలో ముస్లిం మైనారిటీలను ఆదుకున్న ఘనత నరేంద్ర మోడీ సార్ గారికి దక్కుతుందన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం లో 31 శాతం, ముద్ర లోన్స్ లో 37 శాతం నిరుపేద ముస్లింలు లబ్ధిదారులుగా ఉన్నారని ఆయన చెప్పారు.

భారతీయ జనతా పార్టీ కామన్ సివిల్ కోడ్ తీసుకురావడం ద్వారా దేశం మొత్తం ఒకే చట్టం పరిధిలోకి వచ్చిందని అన్నారు. ప్రపంచంలో మన దేశంలో తప్ప మరి ఏ దేశంలోనూ ఒక్కో మతానికి ఒక్కో చట్టం ఉండదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. నరేంద్ర మోడీకి పోటీగా నిలబడ లేకనే రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ కు పారిపోయాడని ఆయన ఎద్దేవా చేశారు. నరేంద్ర మోడీ పిలుపునిచ్చినట్టుగా 400 ఎంపీ స్థానాలు బిజెపి గెలుచుకోబోతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలోనూ 12 స్థానాల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించబోతున్నారని ఆయన చెప్పారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి తన వెంట నాలుగు లక్షల ముస్లిం మైనార్టీ ఓట్లు ఉన్నాయని సంబరపడుతున్నాడని ఆయనకు యువకులంతా తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి గణేష్, కార్యవర్గ సభ్యులు ప్రేమ్ రాజ్, జంగయ్య యాదవ్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, చేవెళ్ల అధ్యక్షులు తరుణ్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు నందకిషోర్, వంశీ యాదవ్, రాహుల్ రెడ్డి, శివ తో పాటు పలువురు బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## కొల్చారం మండలంలో రఘునందన్ భారీ రోడ్ షో


**ఎన్నడూ పల్లెల ముఖం చూడని వెంకటరామిరెడ్డి**

**కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నాయకులు పార్టీలు మారడం తప్ప పడగొట్టిందేమీ లేదు**

**ట్యాంక్ బండ్‌పై మల్లినాథసూరి విగ్రహం ఏది?**

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే భారత భద్రత లోపిస్తుంది**

**కొల్చారం, 27 ఏప్రిల్ 2024 (వెలుతురు న్యూస్):**
మెదక్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘు నందన్ రావు రాష్ట్ర బిజెపి నాయకుడు మురళీధర్ యాదవ్ తో కలిసి శనివారం కొల్చారం మండల వ్యాప్తంగా దుంపలకుంట, రంగంపేట, సంగాయిపేట, పోతంశెట్టిపల్లి, కొల్చారం గ్రామాలలో రోడ్ షోలు, కార్నర్ మీటింగ్లు నిర్వహించాడు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ ఎన్నడు పల్లెల ముఖం చూడని, ప్రజల కష్టాలు తెలియని వ్యక్తికి టిఆర్ఎస్ ఎంపీ టికెట్ ఇచ్చిందని, ఆయన గెలిస్తే తన ఆస్తులు కాపాడుకోవడం తప్ప అభివృద్ధి ఏమి ఉండదన్నారు. ఇటు మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన సునీత లక్ష్మారెడ్డి కాంగ్రెస్ ను వీడి బి ఆర్ ఎస్ లోకి చేరగా, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన మదన్ రెడ్డి టిఆర్ఎస్ను వీడి కాంగ్రెస్లోకి పోయారన్నారు. ఈ విధంగా కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని కాపాడుకున్నారే తప్ప అభివృద్ధి చేసింది శూన్యం అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ కొల్చారం మండలంలోని రంగంపేటను మండలం చేస్తామని చెప్పి



చేయలేదని, మల్లీనాత సూరి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేస్తామని చెప్పి చేయలేదని విమర్శించారు. ఆరు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికి రైతు రుణమాఫీ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దేశంలో భద్రత లోపిస్తుందని, అభివృద్ధి తిరోగమిస్తుందన్నారు. బిజెపికి ఓటు వేసి తనను గెలిపించాలని, మెదక్ ను అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మురళి యాదవ్, నర్సాపూర్ టౌన్ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్, కొల్చారం మండల అధ్యక్షుడు దయాకర్ గౌడ్, హరీష్, గిరి, గంగరాజు, రాజేందర్ గౌడ్, సంతోష్ కుమార్, సిహెచ్ యాదగిరి, సంగమేశ్వర్, బిజెపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ హైదరాబాద్- డిస్ట్రిక్ట్ ఆయుర్వేదిక్ కన్వీనర్‌గా డా.లక్ష్మి సౌజన్య అన్నదాత

**హైదరాబాద్ ఏప్రిల్ 27,(వెలుతురు):**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ ఆయుర్వేదిక్ డిస్ట్రిక్ట్ కన్వీనర్ గా డాక్టర్ లక్ష్మీ సౌజన్య అన్నదాత గారిని హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమిరెడ్డి గారు నూతనంగా నియమించారు. ఆయుర్వేదం ఆయుష్షుని కాపాడి వృద్ధి చేసే వేదం కాబట్టి దీనిని ఆయుర్వేదం అని పిలవడం జరిగింది.


ఇది అథర్వణ వేదానికి ఉపవేదం. ఇది భారతదేశంలో అతి ప్రాచీన కాలం నుండి వాడుకలో ఉన్న వైద్యం కాబట్టి ఆధునిక వైద్యం వచ్చిన తర్వాత ఇది కొంచెం వెనకబడిన ప్రస్తుత కాలంలో తిరిగి ప్రాచుర్యాన్ని సంతరించుకుంది. ఈ



కాలంలో ఇంగ్లీష్ వైద్యానికి లొంగని కొన్ని రకాలైన దీర్ఘకాలిక వ్యాధులు, మొండి వ్యాధులను సైతం నయం చేయగలిగే ఒకే ఒక వైద్యం ఆయుర్వేదం. కాబట్టి నాకు వీలైనంత మటుకు రెడ్ క్రాస్, హైదరాబాద్ జిల్లా శాఖ పరిధిలో ఆయుర్వేదం మీద అవగాహన కల్పించి ప్రతి ఒక్కరి ఆయురారోగ్యాల కు రక్షణ గా నిలుస్తాను అని, నా మీద నమ్మకం ఉంచి నన్ను హైదరాబాద్ జిల్లా శాఖ ఆయుర్వేదిక్ కన్వీనర్ గా నియమించిన చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# చేవెళ్ళ పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలి

## చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్



**శంకరపల్లి ఏప్రిల్క 27 (వెలుతురు):** శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల గడపగడప ప్రచారంలో భాగంగా చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ భరత్ ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను మరియు గ్రామ ప్రజలను కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సారి ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్రం లో మాదిరిగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ విజయ కేతనం ఎగరేస్తున్న నేపథ్యంలో అత్యంత భారీ మెజారిటీతో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని పార్లమెంట్‌కు పంపాల్సిన బాధ్యత ను ప్రతి కాంగ్రెస్ అభిమాని, కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. గత పదేళ్లుగా ప్రజలను దోచుకున్న దృష్ట బీజేపీ పాలనను గద్దె దించి ప్రజా శ్రేయస్సు కోరే కాంగ్రెస్ కు ప్రజలు అధికారం కట్ట బెట్టడానికి సిద్ధంగా ఉన్న నేపథ్యం లో ప్రతి కార్య కర్త ప్రజల్లోకి వెళ్లి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మూడు నెలల నుంచి జరుగుతున్న సంక్షేమ పరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరి విలువైన ఓటును కాంగ్రెస్ వైపు మల్లించే దిశగా కష్టపడి పనిచేయాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు.

గత డెబ్బై ఏళ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని నాశనం చేసి దేశాన్ని దివాళా తీయించిన బీజేపీ దుష్ట పాలనను అంతమొందించి, ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పాటుపడే కాంగ్రెస్‌ను అధికారం లోకి తీసుకుని రావాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్య నారాయణ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, స్థానిక నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు బిబ్లాక్. అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేద్దాం

## నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి

### పట్నం సునీత మహేందర్ రెడ్డికి కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ ఓట్లు వేయించాలి - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



**కూకట్‌పల్లి వెలుతురు:** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పార్టీ ప్రచార కార్యాచరణ పై టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటింరెడ్డి వినయ్ రెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేద్దామని అన్నారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రోజు వారీగా చేపట్టాల్సిన ఎన్నికల ప్రచారాలు అనుసరించాల్సిన విధానాలపై సమీక్షించి, కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.

పట్నం సునీత మహేందర్ రెడ్డికి కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి మనందరం మరింత కృషి చేసి అత్యధిక మెజారిటీ ఓట్లు వేయించాలని అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల మోహన్ రెడ్డి, మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, ఆకుల నరేందర్, కొన్నింటి శామ్యూల్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బంధిగ బాలనర్సింహా, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ శేఖర్ గజానంద్, తిరుపతయ్య, మహేందర్, జల్లా శివ, ఇమ్ము, భరత్, నరేష్, సత్యం, యుగంధర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# వచ్చే ఎంపీ ఎలక్షన్లో భారీ మెజార్టీతో గెలుపే లక్ష్యంగా

## చేవెళ్ళ ప్రజలకు సంక్షేమం చేయడమే నా లక్ష్యం..డాక్టర్ రంజిత్ రెడ్డి....

**వికారాబాద్ జిల్లా ప్రతినీధి (వెలుతురు న్యూస్):** వచ్చేనెల 13వ తారీకు నాడు జరిగే ఎంపీ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించి దిశగా ఆర్కతల గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగిందని అదేవిధంగా గడపగడపకు తిరుగుతూ ప్రతి కుటుంబానికి పాంప్లెట్స్ ఇస్తూ వచ్చే ఎంపీ ఎలక్షన్లలో ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి నిలబడిన ఎంపీ రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీ గెలిపించి దిశగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు అదేవిధంగా మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు మేనేపల్లి శివప్రసాద్ ,ఆర్క తల గ్రామంలో మాజీ సర్పంచ్ వడ్డే రాముడు బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తలారి శేఖర్ , ఉప సర్పంచ్ సంగారెడ్డి ,ఆధ్వర్యంలో మండల నాయకులతో కార్యకర్తలతో కలిసి అర్కతల గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.

మాట్లాడుతూ. ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వడానికి తను ప్రాతినిత్యం వహిస్తున్న చేవెళ్ల ప్రాంతపు సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న వ్యక్తిగా వాటికి పరిష్కారం చూపగలిగే మీ నాయకుడిగా మీకు తోడుగా ఉంటానని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ చేవెళ్ల అభివృద్ధి పథంలో ఎంతో సహాయ సహకారాలు అందించే విధంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎంపీ రంజిత్ రెడ్డి ఎంపీగా మరొకసారి గెలిస్తే చేవెళ్ల నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ నాయకత్వంలో భారీ మెజార్టీ అందించే దిశగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక కృషి చేయవలసిందిగా పిలుపునిచ్చారు చేవెళ్ల పార్లమెంట్లో. నెలకొన్న ఎన్నో సమస్యలకు తనదైన శైలిలో పరిష్కారం చూపించిన విధంగా రంజిత్ రెడ్డి అభివృద్ధి చేపడుతాడని ఆయన పేర్కొన్నారు. నాయకులకు ప్రజలకు ప్రతి నిమిషం అందుబాటులో ఉండి గడిచిన ఐదు సంవత్సరాలు ఎన్నో సమస్యల పరిష్కారంలో లేవనెత్తిన వాటికి పరిష్కారం చూపడంలో ముందుంటాడని రంజిత్ రెడ్డికి చేవెళ్లపై అపారమైన అభిమానం ఉందని అందువల్లే మీ అమూల్యమైన ఓటు వేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించే విధంగా కష్టపడి పనిచేయాలని నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ఇంటింట ప్రచారం చేయడంలో భారీ మెజార్టీ వస్తుందని .పేర్కొన్నాడు ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డె రాములు,ఎంపీటీసీ యాదయ్య,ఉప సర్పంచ్ సంగారెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శేఖర్,కాంగ్రెస్ నాయకులు బ్రహ్మారెడ్డి,గోపాల్, వెంకటయ్యాదయ్య, దేవయ్య,మాణేయ్య,రాములు, బాగయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా - ఎన్నికల ప్రచారం ఏత్రాజ్పల్లి గ్రామంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య ఉపాధ్యక్షులు మీనేపల్లి శివప్రసాద్...





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి(వెలుతురు న్యూస్):** వచ్చేనెల 13వ తారీకు నాడు ఎంపీ ఎన్నికలలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరుగుతుందని మండల నాయకులు పేర్కొన్నారు నాయకులు మాట్లాడుతూ .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత కరెంటు, ప్రతి ఇంటి ఆడపడుచు కు ప్రతి నెల 2500 పింఛను ఆగస్టు వరకు ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీని చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఎత్రజ్ పల్లి గ్రామంలో గడపగడపకు మన కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి అయినటువంటి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గడపగడపకు ఎన్నికల ప్రచారం చేపట్టారు ప్రతి గడపను పలకరించారు. ఈ సందర్భంలో మండల ఉపాధ్యక్షులు శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబం నుంచి తమ విలువైన ఓటు హక్కును కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరికి న్యాయంతో పాటు అన్ని పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఆడపడుచు గృహానికి రెండు లక్షల పదహారు వేలు అదేవిధంగా వంట గ్యాస్ 500 మేనిఫెస్టోలో పెట్టిన పథకాలన్నీ కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని చెప్పారు.

బీఆర్ఎస్ పార్టీ ఆగడాలు ఇకముందు చెల్లవని కేసీఆర్ ను గద్దె దింపాలంటే ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలన్నారు. మీరంతా కూడా పెద్ద మనసుతో దీవించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. చేవెళ్ల నియోజకవర్గం గురించి గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు అందుబాటులో ఉన్న వ్యక్తి రంజిత్ రెడ్డి అని తప్పకుండా హస్తం గుర్తుకు ఓటు వేసి మన ఎత్రాజ్పల్లి గ్రామ ప్రజలు దీవించాలని గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసింది : బోసుపల్లి ప్రతాప్

**దేవరకద్ర,వెలుతురు:** కాంగ్రెస్ పార్టీ ఆరు దొంగ గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిందని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. శనివారం నాడు దేవరకద్ర నియోజకవర్గం మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇప్పటికీ ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒక్క గ్యారెంటీని మాత్రమే అమలు చేసి చేతులు ఎత్తేసారని ఉచిత కరెంటు, 500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు 2500,



రైతులకు రైతుబంధు 15000 మొదలైనవి అమలు చేయకుండానే ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. దొంగ వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీతని విమర్శించారు. కాంగ్రెస్ ని ఓడించి ప్రజల ఆ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. మోడీని మరోసారి ప్రధాని చేసేందుకు యావత్ దేశం ఎదురు చూస్తుందని, ఈ పదేళ్లగా మోడీ సుపరిపాలన అందిస్తూ పేదలకు ఎంతో మేలు చేశారని వివరించారు. దేశం సురక్షితంగా ఉండాలంటే మీ యొక్క అమూల్యమైన ఓటు బిజెపికి ఓటు వేసి నరేంద్ర మోడీకిని బలపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దశరథ, చంద్రుడు, రాజేష్, నరసింహులు, అంజయ్య, శివ, నరసింహ, ఎల్లయ్య ,స్వామి, వెంకటేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం..

## బిజెపి నవాబ్‌పేట్ మండల ఇన్చార్జ్ రామకృష్ణ రెడ్డి..



**వికారాబాద్ జిల్లా (ప్రతినీధి వెలుతురు న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని నవాబ్ పేట్ మండల బీజేపీ ఇన్చార్జ్ రామకృష్ణ రెడ్డి అన్నారు.శనివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిత్యం ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకుడన్నారు. చేవెళ్ల ప్రాంతంలోని ప్రజలంతా తమ తమ పార్టీలను పక్కన పెట్టి వ్యక్తిగతంగా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతునిస్తున్నారని చెప్పారు.ప్రజల ఆశీర్వాదంతో విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని,చేవెళ్ల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# బీఎస్పీ నంగునూరు మండల అధ్యక్షుడిగా ముంద్రాయి లింగం నియామకం



**నంగునూరు మండలం వెలుతురు ఏప్రిల్27:** బహుజన్ సమాజ్ పార్టీ నంగునూరు మండల అధ్యక్షుడిగా ముంద్రాయి లింగం నూ నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్ నియమించడం. ఈ సందర్భంగా ముంద్రాయి లింగం మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన జిల్లా అధ్యక్షులు కి మరియు నియోజకవర్గ అధ్యక్షుడు కి కృతజ్ఞతలు తెలిపారు.

# శంకర్పల్లిలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

## జెండా ఎగురవేసిన పార్టీ కార్యకర్తలు

## పాల్గొన్న ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్

## దోబీపేట్‌లో పార్టీ జెండా ఎగురవేసి మాజీ సర్పంచ్ మాణిక్య రెడ్డి.

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 27 (వెలుతురు):** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం శంకరపల్లి మండలంలో కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. పార్టీ జెండాను ఎగురవేసి జై తెలంగాణ అనే నినాదాలతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ధర్మన్న గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం అని తెలంగాణ ప్రజలకు మంచి జరిగేది కేవలం టిఆర్ఎస్ పార్టీతోనే అని, కాంగ్రెస్ కు ఓటు వేసినందుకు రైతులు బాధపడుతున్నారు అని ఆయన అన్నారు. మండల టిఆర్ఎస్ అధ్యక్షులు కావాలి గోపాల్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా ప్రజల కోసమే కష్టపడుతుంది అని బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు రైతుబంధు కష్టాలు లేవని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రం అంధకారంలోకి వెళ్ళింది అని ,కరెంటు కష్టాలు తప్పడం లేదు అని, రైతుబంధు కూడా అందరికి అంద లేదు అని




ఆయన అన్నారు. శంకర్పల్లి మండలం మహాలింగాపురం గ్రామం లో పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి ఛైర్మెన్ భద్దం శశిధర్ రెడ్డి,మార్కెట్ ఛైర్మెన్ పాపరావు,సీనియర్ న్యాయవాది పట్లోల్ల ఉపేందర్ రెడ్డి,మహలింగాపురం ఎంపిటిసి యాదగిరి,పార్టీ నాయకులు మాణిక్య రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,దండు సంతోష్,రాఘవేందర్,వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




# పీర్జదిగుడాలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మేడిపల్లి వెలుతురు:** బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పీర్జదిగూడ 25వ డివిజన్‌లో ఘనంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అనంతరం మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటిఇంటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వివిధ డివిజన్ల అధ్యక్షులు కార్యదర్శులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పెద్దలు,మహిళలు,పార్టీ శ్రేణులు,యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటు చేయడం ఖాయం

**జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్**

వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 27 :
మెదక్ జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్... పార్లమెంటు ఎన్నికల్లో 400కు పైగా స్థానాలు గెలుచుకొని మూడోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ ఆధ్వర్యంలో చిలపల్లి కమలాపూర్ గ్రామాలకు చెందిన 50 మంది కి పైగా యువకులు బీబీ పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు.. దేశవ్యాప్తంగా యువకులు మహిళలు అన్ని వర్గాల ప్రజలు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారు అన్నారు.. గ్రామాలలో బిజెపి కార్యకర్తలు నాయకులు ఇంటింటికి వెళ్లి కేంద్రం చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ మూడోసారి కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని వివరించాలన్నారు.. జహీరాబాద్ ఎంపీగా తనను ఆశీర్వదించి గెలిపించాలన్నారు.. ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు... ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మాజీ సర్పంచ్ లు అశోక్ సూర్య ప్రకాష్ శ్రీశైలం.. శ్రావణ్ కుమార్ మంగళ కృష్ణ గంగారెడ్డి.. చిలపల్లి కమలాపూర్ గ్రామాలకు చెందిన రోషి రెడ్డి కృష్ణారెడ్డి గంగయ్య దుర్గేష్. దావీద్ శివకుమార్ జాడు రమేష్ లక్ష్మణ్ శ్రీనివాస్ రమేష్ వెంకటేష్ భాస్కర్లతో పాటు పలువురి యువకులు అధిక సంఖ్యలో బిజెపిలో చేరారు.

# ఉపాది హామీ కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

కరీంనగర్,వెలుతురు:


ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్ చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు వేసవిని దృష్టిలో ఉంచుకొని మార్చి, ఏప్రిల్, మే నెలలకు ప్రత్యేకంగా సమ్మర్ అలవెన్స్ చెల్లించాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా విపరీతమైన ఎండలు కొడుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాలలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారని అన్నారు. ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలనే ఆలోచన తప్ప వారికి పని దగ్గర నీడ సౌకర్యం, మంచినీటి వసతి కల్పించడం లేదని, అలాగే పని ప్రదేశాలు దూరంగా ఉంటే రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఉపాధి పనులు కల్పించడంతో పాటు కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉపాధి కూలీలకు మార్చి నెలలో 30 శాతం, ఏప్రిల్ నెలలో 35 శాతం మే నెలలో 40శాతం సమ్మర్ అలవెన్స్ వెంటనే చెల్లించాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

# గుంటూరు ఎంపిగా అత్యధికులు నామినేషన్

**శ్రీకాకుళంలో అత్యల్పంగా నామినేషన్లు**

అమరావతి,ఏప్రిల్27(వెలుతురు): సార్వత్రిక ఎన్నికల్లో శుక్రవారం పూర్తి కావాల్సిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ తీవ్ర ఆలస్యమైంది. పెద్ద సంఖ్యలో దాఖలు కావటంతో వాటిని స్క్రూటిని చేసేందుకు రిటర్నింగ్ అధికారులు రెండ్రోజుల సమయం తీసుకున్నారు. 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు మొత్తం 686 నామినేషన్లు దాఖలైనట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం ప్రకటించింది. ఇందులో 503 నామినేషన్లకు రిటర్నింగ్ అధికారులు ఆమోదం తెలిపారు. మొత్తం 183 నామినేషన్లను వివిధ కారణాలతో తిరస్కరించారు. అత్యధికంగా గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి 47, శ్రీకాకుళం పార్లమెంట్ స్థానానికి అత్యల్పంగా 16 దాఖలయ్యాయి. 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను మొత్తం 3,644 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో 2,705 నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు పరిశీలన అనంతరం ఆమోదించారు. 939 నామినేషన్లు తిరస్కరించారు. అత్యధికంగా తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గానికి 52 దాఖలైతే అత్యల్పంగా చోడవరం నియోజవర్గంలో 8 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఏప్రిల్ 29 వరకూ నామినేషన్ల ఉపసంహారణకు ఎన్నికల సంఘం గడువు విధించింది. ఉపసంహరణ అనంతరం తుది అభ్యర్థుల జాబితాను ప్రకటించనుంది

# బిజెపి అభ్యర్థి గోడం నగేశ్‌పై ఫిర్యాదు

**చర్యలు తీసుకోవాలని ఇసిని కోరిన నేతలు**

హైదరాబాద్,ఏప్రిల్27(వెలుతురు): ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ పై ఎన్నికల కమిషన్ కు బిఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. ఆయనతో పాటు రిటర్నింగ్ అధికారి రాజశ్రీ షాపై సైతం ఫిర్యాదు చేశారు. కేంద్రంలోనే కాదు తెలంగాణలోనూ ఎన్నికల అధికారులు బీజేపీకి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఆదిలాబాద్ నుంచి పోటీ చేస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్ ఇటీవల సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ లో అన్నీ కాలమ్స్ ఫిలప్ చేయలేదని రిటర్నింగ్ అధికారికి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. కానీ బీఆర్ఎస్ ఫిర్యాదును రిటర్నింట్ అధికారి పట్టించుకోలేదు అని వారు చెబుతున్నారు. ఈ విషయంపై తెలంగాణ సీఈవో వికాస్ రాజ్ ను బిఆర్ఎస్ నేతలు దాసోజు, ఆశిష్ కలిశారు. ఎన్నికల అఫిడవిట్ లో అన్నీ కాలమ్స్ నింపలేదని గోడ నగేశ్ పై, ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని రిటర్నింగ్ అధికారిపై వికాస్ రాజ్ ను రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.
ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. ఎపీ అభ్యర్థి గోడం నగేశ్ పై, రిటర్నింగ్ ఆఫీసర్ పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ బీజేపీకి అనుకూలంగా ఏకపక్షంగా పనిచేస్తోందని ఆరోపించారు. నగేష్ నామినేషన్ తిరస్కరించడానికి అన్ని ఆధారాలు చూపించినా, ఆర్వో బీజేపీ అభ్యర్థి నామినేషన్ తిరస్కరించలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. వీహెచ్‌పీ నేతలు సీఈవో వికాస్ రాజు కలిశారు. తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఇసికి ఫిర్యాదు చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా కేసీఆర్ వ్యాఖ్యలు చేస్తున్నారని ఊ÷ఎఖ జాతీయ కార్యవర్గ సభ్యుడు రామరాజు అన్నారు. దేవుని పేరుతో అక్షంతలు ఆశచూపుతూ ఓట్లు వేసుకుంటున్నారన్న కేసీఆర్ వ్యాఖ్యలపై ఊ÷ఎఖ అభ్యంతరం తెలిపింది. అనంతరం వీహెచ్‌పీ సభ్యులు మాట్లాడుతూ.. కేసీఆర్ పై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరినట్లు తెలిపారు. కేసీఆర్ ఇక ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ పాల్గొనకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు..

# మాధవీలత స్ట్రాంగ్ విమెన్

**- రేణూదేశాయ్ కాంప్లిమెంట్**

హైదరాబాద్,ఏప్రిల్27(వెలుతురు): హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీలత కొంపెల్ల స్ట్రాంగ్ వుమెన్ అని నటి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాజీ భార్య రేణుదేశాయ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొంది. ఈ పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మాధవీలత ఫొటోను షేర్ చేస్తూ చాలా రోజుల తర్వాత బలమైన మహిళలను చూశారని ఆమె కోట్‌చేశారు. ఈ పోస్టు పెట్టడానికి తాను ఎవరి దగ్గర ప్యాకేజీ తీసుకోలేదని కూడా పేర్కొన్నారు. 'నాకు అనిపించిన భావనను అందరికీ చెప్పాలని భావించాను' అని ఆమె పోస్టు పెట్టారు.

# బీజేపీని ఓడించడమే సామాజిక శక్తుల కర్తవ్యం

**స్వాతంత్ర్య సమరయోధుల రక్తంతో రాసిన భారత రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నిస్తున్నారు.**

**డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్.**

మిర్యాలగూడ, వెలుతురు, ఏప్రిల్ 27:
బలహీన వర్గాల బద్ధ శత్రువుగా నిలిచిన బీజేపీ ని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించడమే సామాజిక శక్తులకు కర్తవ్యమని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు.
దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) మిర్యాలగూడలో సమావేశం వోల్లంపట్ల వెంకన్న అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ...
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానిది నియంతృత్వ, నిరంకుశ, మతతత్వ పాలన అని ఆరోపించారు. స్వాతంత్ర్య సమర యోధుల రక్తంతో రాసిన భారత రా జ్యాంగాన్ని అహంకారంతో మార్చడానికి ప్రయత్నిస్తు న్నారని అయన మండిపడ్డారు. మోదీ తన కార్పొరేట్ మిత్రుల ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని విమర్శించారు. మోదీ సర్కార్ మహిళలను అణిచివేసేవారిని, రేపిస్టులను కాపాడుతున్నది. ఎల క్టోరల్ బాండ్లతో వ్యాపారులను దోచుకుంటున్నది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిని ఈడీ, సీబీఐ వంటి ఏజెన్సీలతో బెదిరిస్తున్నది. ప్రజలు ఎన్ను కున్న ప్రభుత్వాలను ధనబలంతో కుల్చేస్తున్నది. నిత్యా వసరాల ధరల పెరుగుదలతో సామాన్యులు కష్టాలు పడుతుంటే.. ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోందని తప్పుడు లెక్కలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతోంది.
పదేండ్ల బీజేపీ పాలనలో దేశం ప్రమాదకరమైన సుడి గుండంలో చిక్కుకుపోయిందని చెప్పడానికి సందేహంలేదు అని మారుపాక అనిల్ కుమార్ విమర్శించారు. మహిళల హక్కులను కాలరాస్తున్నరు దేశంలోని మహిళల హక్కులను మోదీ సర్కారు కాల రాస్తున్నదని ఆరోపించారు. మణిపూర్లో మహిళలను నగ్నంగా ఊరేగించినప్పుడు బాధితుల పక్షాన బీజేపీ ప్రభుత్వం ఏమీ చేయలేకపోయింది. పైగా మహిళలు ఎలాంటి దుస్తులు ధరించాలో బీజేపీ నేతలే చెబుతారన్నారు. మహిళాలు



ఎవరిని ప్రేమించాలో, ఎవరిని పెండ్లి చేసుకోవాలో నిర్ణయించు కునే హక్కు కూడా మహిళలకు లేకుండా చేశారని వివరించారు. ఇలాంటి సమయం లోనూ మనం మౌనంగా ఎందుకు ఉండాలని.. ప్రజలు మేల్కొనడానికి ఇదే సరైన సమయమని తెలిపారు. ఈ రోజు మన దేశమంతటా ఎన్నికలనే గొప్ప యుద్ధం జరుగుతున్నది. ఈ యుద్ధంలో ఓ వైపు ప్రజల ను ఏకం చేస్తూ వారి భవిష్యత్తుపై దృష్టి పెట్టే వారుంటే.. మరోవైపు ప్రజల దృష్టిని మళ్లించి బీజేపీ కేంద్రంలో మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తుంది.మీ ఓటే ఈ యుద్ధంలో ఏ పక్షం గెలు స్తుందోనిర్ణయిస్తుంది. దేశం పట్ల గురుతరమైన బాధ్యతతో సరైన నిర్ణయం తీసుకోండి. ఈ ఎన్ని కల్లో కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించండి ఆయన ప్రజలను కోరారు.
దేశం నిరుద్యోగం, పేదరికంతో అల్లాడుతుంటే ప్రధాని తన కార్పొరేట్ మిత్రుల ప్రయోజనాల కోసం విధానాలు రూపొందిస్తున్నారని మండిపడ్డారు. మన ప్రజల చెమట, శ్రమతో నిర్మించిన దేశ ఆస్తులను మోదీ తన బిలియనీర్ స్నేహితులకు అప్పగిస్తున్నరని అన్నారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికే సీఏఏ వంటి చట్టాలు తెచ్చారని అనిల్ కుమార్ విమర్శించారు. ఈ సమావేశంలో బంటి వెంకటేశ్వర్లు సిపిఐ నియోజవర్గ ఇన్చార్జ్, గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి డి లింగా నాయక్, సిపిఐ కార్యదర్శి ఎండి సైద్, జిల్లా యాదగిరి, జిల్లా సుధీర్, మామిడాల మారవతమ్మ, రామలింగం, పోలేపల్లి సైదులు, సుధాకర్ పాల్గొన్నారు.

# తెలంగాణలోనూ మోడీ వేవ్..కొండా విశ్వేశ్వర్ రెడ్డి..

**గేటెడ్ కమ్యూనిటీస్, అపార్ట్మెంట్స్‌లో అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డితో విస్తృత ప్రచారం చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్..**

శేర్లింగంపల్లి, వెలుతురు:
యావత్ భారతదేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోనూ నరేంద్ర మోడీ వేవ్ కనిపిస్తుందని బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హైదర్ నగర్ పరిధిలోని వెర్టెక్స్ ప్రైడ్, వశిష్ట అపార్ట్ మెంట్, కావ్య గ్రీన్ అపార్ట్ మెంట్, వెర్టెక్స్ ప్రెసెంట్, వేర్ టెక్స్ కళ్యాణ్ రెసిడెన్సి, ఎస్సార్ రెసిడెన్సి, జలవాయు విహార్ కమ్యూనిటీ హాల్ తదితర ప్రాంతాల్లోని ప్రజలతో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీని ఎన్నికల్లో న్యాయబద్ధంగా కాంగ్రెస్ ఎదుర్కోలేకపోతున్నాని ఆయన విమర్శించారు. ఆ పార్టీ ముస్లిం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఎంఐఎం పార్టీ కన్నా కాంగ్రెస్ పార్టీకే ముస్లిం వర్గాల ఓట్లు అధికంగా పోలవుతాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మతతత్వ పార్టీ విమర్శించారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా, సుప్రీంకోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ముస్లిం రిజర్వేషన్లను అమలు చేస్తుందని దాని ద్వారా ఓబీసీలకు నష్టం జరుగుతుందని ఆయన తెలిపారు. ముస్లిం, మైనార్టీ వర్గాల్లోని విద్యావంతులు, మహిళలు భారతీయ జనతా పార్టీకి మద్దతు



తెలుపుతున్నారని అన్నారు. మక్కా, జెరుసలెం ప్రాంతాలను సందర్శించే వారికి రాయితీలు కల్పించిన కాంగ్రెస్ పార్టీ హిందూ దేవాలయాలను సందర్శించే వారికి ఎందుకు రాయితీలు ఇవ్వదని ఆయన ప్రశ్నించారు. మనదేశంలోని ఒక్కో మతానికి ఒక్కో చట్టం ఉందని ప్రపంచంలో మరెక్కడా కూడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. అందుకోసమే భారతీయ జనతా పార్టీ సారథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ కామన్ సివిల్ కోడ్ తెచ్చారని ఆయన అన్నారు. యూపీఏ హయాంలో నష్టపోయిన ప్రభుత్వ రంగ సంస్థలన్నీ మోదీ ఆర్థిక విధానాల కారణంగా ఇవాళ లాభాల్లో నడుస్తున్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. 13న జరగనున్న పోలింగ్లో పాల్గొని తనను గెలిపించాలని కోరారు.

# రాజకీయాల్లో డబ్బు ప్రభావం బాగా విస్తరించింది : నీలం రాజశేఖరరెడ్డి

**పరిశోధనా కేంద్రంలో "రాజకీయాలు, ఎన్నికల్లో డబ్బు పాత్ర అనే అంశంపై సదస్సులో వీక్షణం సంపాదకులు,వక్త ఎన్.వేణుగోపాల్**

వెలుతురు - హైదరాబాద్ ఏప్రిల్ 27:
రాజకీయాల్లో డబ్బు ప్రభావం బాగా విస్తరించిందని వీక్షణం సంపాదకులు ఎన్. వేణుగోపాల్ అన్నారు.
శనివారం నీలం రాజశేఖరరెడ్డి పరిశోధనా కేంద్రంలో "రాజకీయాలు, ఎన్నికల్లో డబ్బు పాత్ర అనే అంశం పై సదస్సు జరిగింది.నీలం రాజశేఖరరెడ్డి పరిశోధనా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కిలారు పూర్ణచంద్ర రావు అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో వీక్షణం సంపాదకులు ఎన్. వేణుగోపాల్ వక్తగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వేణుగోపాల్ ప్రసంగిస్తూ ఇటీవల బయటకు వచ్చిన 'ఎలక్టోరల్ బాండ్స్' ద్వార రాజకీయ పార్టీలకు నిధులు అనేది కేవలం పర్వతం చివర కనిపించే మంచి మాత్రమే అని చెప్పారు. రాజకీయాల్లో డబ్బు ప్రభావం బాగా విస్తరించిందని తెలిపారు. 'ఎలక్టోరల్ బాండ్స్' ద్వారా రాజకీయ పార్టీలకు విరాళాలివ్వడం తో నల్ల డబ్బు ప్రభావం తగ్గుతుందనీ, పారదర్శకత పెరుగుతుందనీ ప్రభుత్వం చెప్పటంలో ఔచిత్యం లేదన్నారు. కేంద్ర ఆర్థికశాఖ పరిధిలో పనిచేసే స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా 29 శాఖలో వ్యక్తులు గానీ, వ్యక్తుల సముదాయాలు, కంపెనీలు, కార్పొరేట్ సంస్థలు గానీ ఈ బాండ్లను సంవత్సరంలో 40 రోజుల పాటు కొనుగోలు చేసి,వాటిని తమకిష్టమైన రాజకీయ పార్టీలకిస్తారని ఆయన స్పష్టం చేశారు. వాటిని 15 రోజుల్లోగా ఆ రాజకీయ పార్టీలు తమ ఖాతాల్లో జమ చేసుకోవచ్చునని, అధికార పార్టీకి ఈ సమాచారం లభిస్తుంది గాని ఇతర పార్టీలకు అందదని పేర్కొన్నారు. సుప్రీమ్ కోర్టు ఈ సమాచార వివరాలివ్వాలని తీర్పివ్వటంతో విధిలేక స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆ వివరాలను ఎలక్షన్ కమిషన్ కి అందించిందని ఆయన గుర్తు చేశారు. ఎలక్షన్ కమిషన్ వెబ్సైట్ లో పెట్టిన వివరాలను పరిశీలిస్తే విస్తుపోయే అంశాలున్నాయని తెలిపారు.1300 కంపెనీలు విరాళాలిస్తే అందులో 700 కంపెనీలు చేస్తున్న వ్యాపారాలు ఎవరికీ తెలియదన్నారు. కొన్ని కంపెనీలు




ప్రచురించిన లాభనష్టాలు నివేదికలో చూపించిన, లాభాలకు పదిరెట్ల వరకు ఎలక్టోరల్ బాండ్స్ కొని, రాజకీయ పార్టీలకు విరాళాలిచ్చాయని వీక్షణం సంపాదకులు,వక్త ఎన్.వేణుగోపాల్ వివరించారు.మరికొన్ని కంపెనీలు ప్రారంభించిన కొద్ది నెలలకే ఎలక్టోరల్ బాండ్స్ కొన్నాయని ఇది చుస్తే లాభాలు గడించక ముందే విరాళావివ్వడం ఆశ్చర్యం కలిగిస్తున్నాయని తెలిపారు.ఎంఫోర్సమెంట్ డైరక్టరేట్, సిబిఐ, ఇన్కంటాక్స్ వంటి కేంద్ర ప్రభుత్వ విభాగాలు దాడులు జరిపిన కొన్ని నెలల్లోనే కంపనీలు అధికార పార్టీలో ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా విరాళాలిచ్చాయని చెప్పారు.అదేవిధంగా డిల్లీ లిక్కర్ స్కామ్ లో అప్రూవర్ గా మారిన శరత్ చంద్రారెడ్డికి బెయిల్ దొరికిన వెంటనే ఆయనకు చెందిన కంపెనీ అధికార పార్టీకి భారీగా ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా విరాళాలివ్వటం గమనిస్తే ఈ పథకంలో ఉన్న కుంభ కోణం అర్థమౌతున్నదని వేణుగోపాల్ పేర్కొన్నారు.ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఎంపి, ఎంఎల్ఏ అభ్యర్థులు ఖర్చు పెడుతున్నారు.ఎన్నికల్లో అభ్యర్థులు పెట్టే ఖర్చుని పెట్టుబడిగా భావించి,దానిపై భారీగా లాభాలు పొందుతున్నారు.వరుస ఎన్నికల అఫిడవిట్లలో అభ్యర్థులు వెల్లడిస్తున్న ఆస్తుల వివరాలను చూస్తుంటే ఐదేళ్ళలో వారి ఆస్తులు 50 నుండి 100శాతం పెరగటాన్ని గమనిస్తామని ఆయన చెప్పారు.
ఎలక్టోరల్ బాండ్స్,ట్రస్ట్ నిధులు,విరాళాలన్ని కలిపి భారతీయ జనతా పార్టీకి 12900కోట్ల రూపాయలు లభిస్తే, 2019ఎన్నికల్లో ఆ పార్టీ 2790కోట్ల రూపాయల్ని ఖర్చు చేసింది.ఇది గమనిస్తే నల్ల డబ్బు రూపంలో రాజకీయ పార్టీలకు డబ్బు లందుతున్నాయని స్పష్టమవుతున్నదని తెలిపారు.
రాజకీయాల్లో,ఎన్నికల్లో పెరుగుతున్న డబ్బు పాత్ర ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదంగా మారిందని వేణుగోపాల్ ఆందోళన వ్యక్తం చేశారు.
అనంతరం ఎన్ఆర్ఆర్ ఆర్ సి డైరెక్టర్ డాక్టర్ పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన వ్యాఖ్యల్ని ఉదహరించారు.'ఓటు హక్కు అందరికీ సమానమై, సామాజిక,ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న వ్యత్యాసాల వల్ల పేదలు ఎంతవరకు క్రియాశీలక పాత్ర వహిస్తారనే దానిపై సందేహం వ్యక్తం చేశారు.1950 నుండి 1960 దశకాల్లో సామాన్యులు, మధ్యతరగతి వ్యక్తులు ఎన్నికల్లో నిలబడగలిగే వారనీ,ఇప్పుడు కేవలం ధనికులు మాత్రమే ఎన్నికల్లో పాల్గొనగలుగుతున్నారని అన్నారు.ఎన్ఆర్ఆర్ సి కన్వీనర్ పి.జె.చంద్ర శేఖరరావు వందన సమర్పణ తో సభ ముగిసింది.

# నేతకాని సమస్యలు పరిష్కరించాలి

**మంత్రి సీతక్కకు వినతిపత్రం అందచేత**

వరంగల్,ఏప్రిల్27(వెలుతురు):
నేతకాని సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర మంత్రి సీతక్కకు తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని వినతి పత్రం సమర్పించారు. ఏజెన్సీ చట్టాలు రాకముందు నుండి తర తరాలుగా ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి , భూమి లేక , ఉద్యోగ అవకాశాలు లేక కూలీ నాలి చేస్తూ బ్రతుకుతూ వెళ్లదీస్తున్న మా కులస్థులకు ఏజెన్సీ చట్టాలు వర్తింప జేసేలా జీవో విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో బ్రిటిష్ వాళ్ళు మమ్మలని కొండ గిరిజనులుగా గుర్తించారని, రాజ్యాంగంలో అట్టి విషయాన్ని పొందు పరచలేదని, తర్వాత కాలంలో ఏజెన్సీ చట్టాలు రావడంతో ఈ ప్రాంతంలో భూమిపై భూక్తిపై హక్కులు లేకుండా పోయాయని అవేదన వ్యక్తం చేశారు. ప్రతి పార్టీ రాజకీయ నాయకులు మీకు అన్ని హక్కులు కల్పిస్తాం అని ఎన్ని కల వేల హామీలు ఇవ్వడం, తర్వాత పేద ప్రజలను, వారి భవిష్యత్తు గురించి ఆలోచించకపోవడం సరైంది కాదని రాజ కీయ నాయకులను హెచ్చరించారు. ఒకప్పుడు రాజకీయాలంటే కరెంట్, వ్యవసాయం, నీరు, చదువు, పంట గిట్టు బాటు ధరలు, ఆరోగ్యం, రోడ్లు వంటివి ఉండేవని, కానీ ఇప్పటి రాజకీయాలు అది ఫ్రీ, ఇది ఫ్రీ అంటూ ఉచిత హామీలు ఇస్తూ, ప్రజలను అయోమయంలో పడేస్తున్నారని, ప్రజలకు వారి హక్కులు ఏంటో, వారి భావితరాల భవిష్యత్తు ఏమిటో తెలుసుకోలేని అయోమయానికి గురిచేస్తూ, ఉచిత పథకాల చుట్టూ తిరిగేలా ఒక మైండ్ గేమ్ ఆడుతున్నారని రాజకీయ పార్టీలపై మండి పడ్డారు. ప్రతి పేదొడుకి సరైన న్యాయం జరిగే వరకూ , ఎస్సీ ఎస్టీ బీసీపేదోళ్ళు త్వరలో రాజ్యాధికారం వైపు అడుగులు వేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## పోలింగ్ సిబ్బందికి సంబంధించిన రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ

**మేడ్చల్ మల్కాజిగిరి,(వెలుతురు):**
శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ఎన్ ఐ సి హాల్ లో మల్కాజ్గిరి జిల్లాకు సంబందించిన ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బందికి సంబంధించిన రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మేడ్చల్, మల్కాజ్గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 2425 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 12230 మందిని రెండవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక



చేయడం జరిగిందని ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. 2425 పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ ఐ సి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ ఆన్లైన్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది. పిఓ లు , ఏపిఓ లు, ఓపిఓలు ఉన్నారని తెలిపారు. ఐదు నియోజక వర్గాలకు గాను 2861 టీమ్స్ ఉన్నాయని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి రెండవ ర్యాండమైజేషన్ కేటాయింపు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. 2425 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఓ పి ఓ లను కేటాయించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు అభిషేక్ అగస్త్య , విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ, డి ఈఓ విజయ కుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఈటలను మునగ చెట్టు ఎక్కించి కింద పడేయాలనేది మల్లారెడ్డి వ్యూహం

### మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ ఏప్రిల్ 27 (వెలుతురు):** మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో ఈటల రాజేందర్ గెలవబోతున్నారని ఎమ్మెల్యే మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. మల్లారెడ్డి తన రాజకీయం అనుభవంతోనే ఈటలపై ఆ కామెంట్స్ చేశారని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈటల రాజేందర్‌ను మునగ చెట్టు ఎక్కించి కింద పడేయాలనేది మల్లారెడ్డి వ్యూహమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ విషయంలో మల్లారెడ్డి తన రాజకీయ అనుభవాన్ని చాటుకున్నారని తెలిపారు. మల్కాజ్‌గిరిలో కచ్చితంగా గెలిచేది బీఆర్ఎస్సే. అది ఈటల రాజేందర్‌కు కూడా తెలుసు. మల్లారెడ్డి అన్న మాట అంతరార్థం తెల్వక కొంతమంది ఆగమాగమవుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.



### వారందరినీ కచ్చితంగా ఓడిస్తాం..

కొంతమంది నాయకులు స్వార్థం కోసం పార్టీ నుంచి వెళ్లిపోయిన సరే%ా% శ్రేణులు అంతా వెళ్లడం అసాధ్యమన్నారు కేటీఆర్. బీఆర్ఎస్‌లోనే తనకు గౌరవం ఉండేదని పార్టీ మారిన తర్వాత ఈటల రాజేందర్ చెప్పిన మాటను గుర్తుంచుకోవాలి. పార్టీ మారిన కేకే, రంజిత్ రెడ్డి పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసు. కష్టకాలంలో పార్టీతో ఉన్నవాడే నాయకుడు అవుతాడు. పారిపోయిన వాళ్లు లీడర్లు ఎలా అవుతారు? పార్టీకి ద్రోహం చేసి వెళ్లిన నాయకులను ఓడించేందుకు ఎక్కువగా కష్టపడతాం. వారందరినీ కచ్చితంగా ఓడిస్తాం. పార్లమెంట్ ఎన్నికల తర్వాత పార్టీని బలోపేతం చేస్తాం.. పార్టీ శిక్షణ కార్యక్రమాలతో పాటు పార్టీ నిర్మాణంపైన దృష్టి పెడతామన్నారు కేటీఆర్.

## ఎంసిఎంసి కేంద్రాన్ని, కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన పరిశీలకులు

**రంగారెడ్డి (వెలుతురు):**
చేవెళ్ళ పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెంటర్ ను, కంట్రోల్ రూమ్ ను ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్



కటారియా, పోలీస్ పరిశీలకులు కాలు రామ్ రావత్, వ్యయ పరిశీలకులు రాజీవ్ చావ్రాలు శనివారం పరిశీలించారు. చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నిక సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఐ.డి.ఓ.సిలో నెలకొల్పిన కంట్రోల్ రూంను సందర్శించారు. 1950 టోల్ ఫ్రీ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, వాటిని పరిష్కరిస్తున్న తీరుతెన్నులు గమనించారు. చెక్ పోస్ట్‌ల వద్ద ఎస్.ఎస్.టీ బృందాల పని తీరును, అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును కంట్రోల్ రూంలో జీపీఆర్ఎస్ విధానం ద్వారా పర్యవేక్షిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అబ్జర్వర్ల వెంట కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## పిల్లల భవిష్యత్‌ను ఆలోచించి ఓటు నిర్ణయం తీసుకోవాలి

### ఉద్యోగ, ఉపాధి గురించి పట్టించుకోని ముఖ్యమంత్రి జగన్‌కు ఎందుకు ఓటు వేయాలి

### జగన్‌పై తీవ్రంగా విరుచుకు పడ్డారు వైఎస్ షర్మిల

**అమరావతి ఏప్రిల్ 27 (వెలుతురు):**
ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అధికార వైసీపీపై తీవ్రంగా విరుచుకు పడ్డారు. ఉద్యోగ, ఉపాధి కల్పన గురించి పట్టించుకోని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించుకోవాలని సూచించారు. అల్లూరి జిల్లా పాడేరులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె ప్రసంగించారు. అధికారంలోకి రాగానే రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఏ ఒక్కరికి ఉద్యోగం కల్పించలేదని ఆరోపించారు. అభివృద్ధిలో ఒక్క అడుగు ముందుకు వేయలేదని, పరిశ్రమలు స్థాపించక యువకులు నిరుదోగ్యులుగా మారుతున్నారని దుయ్యబట్టారు. పిల్లల భవిష్యత్‌ను ఆలోచించి ఓటు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో గిరిజనులకు 20 లక్షల ఎకరాలకు పోడుభూములు ఇచ్చారని తెలిపారు. ఏడు హైడ్రో పవర్ ప్రాజెక్టులు అదాని గ్రూప్‌లకు అప్పగించారని ఆరోపించారు. వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టేది వీరా అంటూ జగన్‌ను ఉద్దేశించి అన్నారు. మూడు రాజధానులు అన్నారు. తట్టెడు మట్టి పోయలేదు. పక్క రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే ఏపీ వెనుకంజలో ఉందని విమర్శించారు. వైఎస్ జగన్ ప్రత్యేక హోదాను తీసుకు వస్తే ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు వచ్చేవని ఆ దిశగా ఏనాడు ప్రయత్నించలేదని మండిపడ్డారు. రాష్ట్రాన్ని గంజాయి మయం చేశారని, ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయ్యిందని ఆరోపించారు.





## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మేస్థితి లేదు

### ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్‌ది మూడో స్థానమే : మార్నింగ్ వాకర్స్‌తో బండి భేటీ

**కరీంనగర్,ఏప్రిల్27(వెలుతురు):**
కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలే నమ్మే పరిస్థితిలో లేరని కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. మార్నింగ్ వాకర్స్‌తో అక్కడ మాట్లాడారు. మోడీకి మద్దతు ఇవ్వాలని కోరారు. బండి సంజయ్ శనివారం ఉదయాన్నే కరీంనగర్ లోని ఓ కాలేజీ గ్రౌండ్‌లో మార్నింగ్ వాక్ కి వెళ్లారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. 'దేశాన్ని అభివృద్ధి చేసే అభ్యర్థి కాంగ్రెస్ లో ఉన్నారా. కాంగ్రెస్‌ను దేశం నమ్మడం లేదు. కనీసం పీఎం అభ్యర్థి ఎవరో కూడా తెలియదు. ఇక్కడ పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కడి వారో తెలియదు. అలాంటి వారికి ఓటెలా వేస్తారు.



కొండగట్టుకు, వేములవాడకు నిధులు ఇస్తాం అంటే మాజీ సీఎం కేసీఆర్ సహకరించలేదు. కేసీఆర్‌కు వినోద్ ఎందుకు లేఖ రాయలేదు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మూడో స్థానమే.



కొన్ని చోట్ల ఆ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవు. ఎన్నికలు ఉన్నప్పుడే కేసీఆర్ అలారం పెట్టుకుని నిద్ర లేస్తారు' అని సంజయ్ అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ మోసగించిందని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. తమ మేనిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీత అని చెప్పారన్నారు. గతంలో హామీలు నిలబెట్టుకోనందుకే భారాసను ప్రజలు బొందపెట్టారని దుయ్యబట్టారు. మహిళల ఖాతాల్లో రూ. 2,500 జమ చేసినట్లు కాంగ్రెస్ ఆధారాలు చూపాలి. ఆసరా పింఛన్లు రూ.4 వేలు, విద్యార్థులకు భరోసా కార్డులు ఇచ్చినట్లు చూపితే పోటీ నుంచి తప్పుకోవడానికి నేను సిద్ధం. నిరూపించలేకపోతే మీరందరూ పోటీ నుంచి వైదొలుగుతారా? ఎల్లుండి(సోమవారం) వరకు నిరూపిస్తే నామినేషన్ విత్ డ్రా చేసుకుంటా. లేదంటే 15



స్థానాల్లో కాంగ్రెస్ పోటీ నుంచి విరమించుకుంటుందా?అని బండి సంజయ్ సవాల్ విసిరారు.

## అసెంబ్లీలో కమ్యూనిస్టుల గళం ఉండాలి

### గెలిపిస్తే ప్రజల పక్షాన పోరాడుతాం

### సెంట్రల్ సిపిఎం అభ్యర్థి సిహెచ్ బాబురావు

**విజయవాడ,ఏప్రిల్27(వెలుతురు):**
విజయవాడ నగరం బాగుపడాలంటే అసెంబ్లీలో కమ్యూనిస్టులు ఉండాలని సెంట్రల్ సిపిఎం అభ్యర్థి సిహెచ్ బాబురావు అన్నారు. శనివారం విజయవాడలోని ఎస్ ఆర్ ఆర్ కాలేజీ వాకర్స్ ను కలిసి బాబురావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బాబురావు, ఎస్ ఆర్ ఆర్ కాలేజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వాకర్స్ ను, క్రీడాకారులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. అన్ని వర్గాల పెద్దలు బాబురావుకు మద్దతు పలికారు. సాదరంగా ఆహ్వానించారు. పార్టీలకు అతీతంగా కమ్యూనిస్టుల పోరాటాలను గుర్తించి బాబురావుకే ఓటు వేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల తరపున పోరాడే బాబురావును ఎన్నుకోవాల్సిన బాధ్యత నగర ప్రజలందరిపై ఉందని తెలియచెప్పారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ప్రముఖులు మాట్లాడుతూ ..ప్రతి ప్రజా సమస్యల మీద స్పందించే కమ్యూనిస్టులు, బాబురావునిహెళగెలిపించాల్సిన బాధ్యత పౌరులందరిపై ఉందన్నారు. విద్యుత్, చెత్త పన్ను, ఇంటి పన్ను, ఇతర భారాలపై నికరంగా పోరాడిన బాబురావు అసెంబ్లీలో ఉంటే ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. పార్టీలకు అతీతంగా విజయవాడ నగర అభివృద్ధి కోసం సిపిఎం బాబురావుకు మద్దతు పలకాలన్నారు. ఉద్యోగులు, వ్యాపారులు, మధ్యతరగతి ప్రజల సమస్యలపై నిత్యం స్పందించేది బాబురావు మాత్రమేనన్నారు. ఫిరాయింపు రాజకీయాలతో ప్రజలు విసిగిపోయారనీ ? ఒకే మాట, ఒకే పార్టీకి కట్టుబడిన బాబురావు నిబద్ధతను చూసి ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ?.. శారీరక ఆరోగ్యానికి నడక వ్యాయామం ఎంతో అవసరం అని అన్నారు. మోడీ, జగన్ ప్రభుత్వాలు ప్రజలకు మానసిక ప్రశాంతత లేకుండా చేస్తున్నాయని చెప్పారు. దేశ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నా



యన్నారు. ఆర్థిక ఆరోగ్యంగా ఉండాలంటే మోడీ, జగన్ ప్రభుత్వాలను గద్దె దించాలని పిలుపునిచ్చారు. మోడీతో జతకట్టిన తెలుగుదేశం కూటమికి బుద్ధి చెప్పాలన్నారు. 'అసెంబ్లీలో కమ్యూనిస్టులు ఉండాలి, విజయవాడ నగరం నుండి సిపిఎం గెలవాలి' అని నినదించారు. మోడీ జగన్ ఉమ్మడిగా వేసిన భారాలతో ప్రజలు కలంగిపోయారని, అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన అసంతఅప్తిలో ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో మోడీకి వ్యతిరేకంగా పోరాడే పార్టీలు కరువయ్యాయన్నారు. ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, వైసిపిలు బిజెపి, మోడీకి లొంగిపోవడం సిగ్గుచేటు అని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలందరూ బిజెపిని చాలాసార్లు తిరస్కరించారనీ.. ప్రజలు తిరస్కరించిన బిజెపిని, మోడీని మూడోసారి కేంద్రంలో అధికారంలోకి తేవాలని ప్రత్యక్షంగా చంద్రబాబు, పరోక్షంగా జగన్ ప్రయత్నించటం ప్రజాభిష్టానికి వ్యతిరేకమని స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించేది కమ్యూనిస్టులు, ఇండియా కూటమి మాత్రమేనన్నారు. అందుకే ఇండియా వేదిక తరపున సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాబురావును సెంట్రల్ నుండి గెలిపించాలని పిలుపునిచ్చారు. విజయవాడ నగరం దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురవుతోందని? వైసిపి, తెలుగుదేశం, బిజెపిలు నగర అభివృద్ధిని గాలికి వదిలేసాయని చెప్పారు. ఇప్పటివరకు బైపాస్ రోడ్డు లేదు, సరైన్గ లఓల్గవర్ బ్రిడ్జి లేదు, అసంపూర్తిగా మిగిలిపోయిన బ్రిడ్జిలే పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని తెలిపారు. యువతకు ఉపాధి చూపించే పరిశ్రమలు, సంస్థలు లేవన్నారు. అసంఘటిత కార్మికులకు ఉపాధి కరువైందన్నారు. ప్రజలకు రక్షణ లేకుండా పోయింది, వేధింపులు పెరిగిపోయాయన్నారు. నగరంలో వామపక్షాల పాలనలోనే అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని చెప్పారు. నేడున్న పాలనలో భారాలు మాత్రమే మిగిలాయన్నారు. నగరం నుండి కమ్యూనిస్టు ప్రతినిధులను అసెంబ్లీకి పంపాలని? మళ్ళీ నగరాభివృద్ధికి శ్రీకారం చుట్టాలని బాబూరావు కోరారు. నేడు జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ పెద్దలు సుబ్బారావు, నాగరాజు, జానయ్య, పి ఆర్ కె రెడ్డి, వెంకటేశ్వరరావు, సిపిఎం నేతలు నటరాజ్, రమణ, తదితరులు పాల్గొన్నారు.





## మీతో నడుస్తా.. అందరికీ అండగా నిలుస్తా..

### కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి

### తెల్లవారుజామునుంచే పటేల్ స్టేడియంలో వాకర్లతో కలిసి ప్రచారం షురూ..

**ఖమ్మం వెలుతురు న్యూస్ ఏప్రిల్ 27**
అపుడే తెలతెలవారుతుండగా..మెడలో కాంగ్రెస్ కండువా వేసుకుని..అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. వాకర్లతో అడుగులేస్తూ..క్రికెట్ క్రీడాకారులతో కలిసి కాసేపు బ్యాటింగ్ చేసి..ఉత్సాహం నింపారు. ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోయారు రఘు రాం రెడ్డి. సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచార పర్వం మొదలెట్టారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు చల్లా ప్రతిభా రెడ్డి తో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ వాకింగ్ చేస్తున్న వారితో కలిసి ..ముందుకు నడుస్తూ.. అక్కా, అన్నా అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. హస్తం గుర్తుపై ఓటేసి.. తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. మైదానంలో క్రీడాకారులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడి, ఇండోర్ షటిల్ కోర్టులో గేమ్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. మైదానంలో సీపీఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి వాకర్లను ఉద్దేశించి





మాట్లాడుతూ.. ప్రజాసేవకే పోటీ చేస్తున్నానని, అందరికీ అండగా ఉండాలని అభయమిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్, కార్పొరేటర్లు చావా నారాయణ, మిక్కిలినేని మంజుల నరేందర్ మరియు పాల్గొన్న ముఖ్య నాయకులు.

# కొత్తగూడెంలో బిఆర్ఎస్‌కు భారీ షాక్

**బిఆర్ఎస్‌ను వీడిన కోనేరు కుటుంబం**

**కాంగ్రెస్‌లో చేరిన కోనేరు చిన్ని బ్రదర్స్**

భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్27(వెలుతురు):
లోక్‌సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ భారీ ఓటమిని చవిచూసిన క్రమంలో ఇప్పటికే పలువురు నేతలు పార్టీని వీడారు. ఆ పార్టీ ఎన్నికల్లో ఓడిపోవడంతో కీలక నేతలంతా వరుసగా రాజీనామాలు చేస్తున్నారు. ఆ పార్టీ కీలక నేతలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇదే కోవలో కొత్తగూడెం బీఆర్ఎస్ సీనియర్ నేత కోనేరు చిన్ని కూడా శనివారం నాడు గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. కోనేరు చిన్నితో పాటు ఆయన బ్రదర్ కోనేరు పూర్ణ చందర్‌రావు కూడా గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కోనేరు బ్రదర్స్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ నేతలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి రేవంత్ సాదరంగా ఆహ్వానించారు. మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు వారసుడిగా కోనేరు చిన్ని రాజకీయాల్లోకి వచ్చి ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. తెలుగుదేశం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా.. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా కోనేరు చిన్ని పనిచేసిన విషయం తెలిసిందే. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌లో కోనేరు చిన్ని చేరారు. అయితే బీఆర్ఎస్‌లో చేరే ముందు కీలక పదవులు ఇస్తానని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చారు. కానీ ఎలాంటి పదవులు ఇవ్వకపోవడంతో గులాబీ పార్టీపై కోనేరు చిన్ని తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీంతో ఆ పార్టీని కోనేరు బ్రదర్స్ వీడారు. బీఆర్ఎస్ పెద్దల వైఖరి నచ్చక కాంగ్రెస్‌లో చేరినట్లు కోనేరు బ్రదర్స్ తెలిపారు. వీరితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం మధ్యాహ్నం సుమారు 100మంది నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిందని.. తమ జిల్లాను సైతం సంపూర్ణంగా అభివృద్ధి చేస్తుందన్న నమ్మకంతోనే తాము ఈ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకుంటామని చెప్పారు.






# రఘురాం రెడ్డి భారీ విజయానికి కృషి

**కార్యకర్తలకు ఖమ్మం మంత్రుల పిలుపు**

**పాలేరు, ఖమ్మం నియోజకవర్గ స్థాయి సమావేశం**

**పాల్గొన్న మంత్రులు పొంగులేటి, తుమ్మల**

**పాలేరు సమావేశానికి హాజరైన మాజీ మంత్రి సంభాని**

ఖమ్మం,ఏప్రిల్27(వెలుతురు):
ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మతోన్మాద బీజేపీ సర్కారును గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం, టీ సీ వీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్‌సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని అన్నారు. నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం



ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా.. లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు క్లెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో.... కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణ ఇకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎం పీ పీ వజ్జా రమ్య, మంగీలాల్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీ పీ ఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రమ్, జబ్బార్, నవీన్ రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలోకి కెసిఆర్

**తింటుంటే రెండుసార్లు కరెంట్ పోయిందని ట్వీట్**

హైదరాబాద్,ఏప్రిల్27(వెలుతురు):
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోషల్ మీడియాలోకి ప్రవేశించారు. శనివారమే ఎక్స్ ఖాతా తెరిచిన కేసీఆర్.. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావిస్తూ ట్వీట్లు చేస్తున్నారు. మహబూబ్ నగర్ పర్యటనలో ఉన్న కేసీఆర్ కరెంట్ కోతలపై ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చాలా చిత్ర విచిత్రమైన సంఘటనలు జరుగుతున్నాయి. నేను గంట క్రితం మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండుసార్లు కరెంటు పోయింది. ప్రతిరోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కరెంటు పోవడం లేదని ఊదరగొడుతున్నారు. నాతోపాటు ఉన్న మాజీ ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో రోజుకు పదిసార్లు కరెంటు పోతున్నదని ఈ సందర్భంగా నాకు చెప్పారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ పరిపాలనా వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం







# మోసపూరిత కాంగ్రెస్‌ను గద్దె దించేవరకు పోరు

**ఆవిర్భావ సభలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి**

నల్లగొండ,ఏప్రిల్27(వెలుతురు):
బీఆర్ఎస్ పార్టీ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. మోసపూరిత హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ప్రజల గోసకు కారణమైన ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని చెప్పారు. చావునోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌కు పిల్ల మూకలు ఓ లెక్క కాదన్నారు.

నల్లగొండలో పార్టీ నాయకులు కోటిరెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, రవీంద్రనాయక్‌తో కాలిసి బీఆర్‌పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు.

అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసి రాష్టాన్ని సాధించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరిగాయని చెప్పారు. ప్రజలు పాధి కోసం మళ్లీ విదేశాల బాట పట్టాల్సి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ సర్కార్‌లో పచ్చని పంటలతో కలకలలాడే భూములు బీడుగా మారాయని విమర్శిం చారు. పదేండ్లు అద్భుతంగా నిర్మించిన తెలంగాణను మూడు నెలల్లోనే కుప్పకూల్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ తమ జీవితంలో నిజాలు మాట్లాడలేదని ఫైర్ అయ్యారు.





# కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాలకు ఇబ్బందులు

**మాయమాటలతో అధికారంలోకి వచ్చారు**

**అవిర్భావ సభలో ఎమ్మెల్యే హరీష్ రావు**

సిద్దిపేట,ఏప్రిల్27(వెలుతురు):
కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మాయమాటలు చెప్పి ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదన్నారు. తెలంగాణకు నష్టం జరిగిన ప్రతిసారి బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం చేసిందని చెప్పారు. ఒక్కడితో మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం ఉధృతమై ఉప్పెనగా మారి స్వరాష్ట్ర కలను సాకారం చేసిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తి చేసి ప్రజలను కేసీఆర్ చైతన్యపరిచారని తెలిపారు. అంగబలం, అర్ధబలం కలిగిన ఆంధ్ర నాయకత్వాలను ఎదిరించి నిలబడ్డారని చెప్పారు. తెలంగాణ వాదాన్ని అణిచవేయాలన్న ప్రతిసారి ఉద్యమం మరింత ఉధృతం చేశారన్నారు.

తన పదవులను గడ్డిపోచలుగా వదిలేసి ప్రజల్లో చర్చపెట్టి తెలంగాణ వాదాన్ని గెలిపించారన్నారు. జలదృశ్యం నుంచి జన దృశ్యంగా మారిన పరిణామంలో ఎన్నో ఎత్తుపల్లాలు, ఒడిదుడుకులు, అణచివేతలు, అనుమానాలు ఎదురయ్యాయని గుర్తుచేసుకున్నారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలు, పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. 23 ఏండ్ల సుదీర్ఘ ప్రయాణంలో కేసీఆర్ ఎన్నడూ ఎత్తిన జెండా దించలేదని, పట్టిన పట్టును విడువలేదని చెప్పారు. గులాబీ జెండానే గులాంగిరీని అంతం చేసి తెలంగాణను తెచ్చిపెట్టిందని వెల్లడించారు. పదేండ్ల పాలనలో ప్రజలకు అద్భుతమైన ప్రగతి ఫలాలు అందించిందన్నారు. ఈ ఘనత ముమ్మాటికీ గులాబీ జెండాదేనని చెప్పారు. ఆత్మ గౌరవంతో బతికే జాతి తెలంగాణ జాతి అని వెల్లడించారు. ఆత్మ గౌరవం దెబ్బతిన్నప్పుడల్లా ధిక్కార స్వరమై నిలిచిందని పేర్కొన్నారు. ఇప్పుడు మరోసారి ప్రజలకోసం ప్రజా ఉద్యమం చేసేందుకు బీఆర్ఎస్ సంసిద్ధమైందని హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా సిద్దిపేటలో పార్టీ కార్యాలయంలో గులాబీ జెండాను హరీశ్ రావు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని చెప్పారు. మన పథకాలను బీజేపీ కాపీ కొట్టిందని విమ ర్శించారు. అభివృద్ధిలో కేసీఆర్ ఆదర్శంగా ఉంటే.. తిట్లలో రేవంత్ రెడ్డి ఆదర్శంగా ఉన్నారని చెప్పారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తే రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని మరోసారి స్పష్టం చేశారు. తనకు పదవులు ముఖ్యం కాదని, ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని చెప్పారు. నాడు ఓటుకు నోటు, నేడు దేవుళ్లపై ఒట్లు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. హామీలు అమయ్యే వరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.

# గెలుపు లక్ష్యంగా అప్రమత్తం అయిన నేతలు

**రైతులే ఎజెండగా ప్రణాళికా బద్దంగా ప్రచారం**

నిజామాబాద్,ఏప్రిల్27(వెలుతురు):
లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీఆర్ఎస్ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నది. అసెంబ్లీలో ఓటమితో ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. నిజామాబాద్, జహీరాబాద్ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచార పర్వంలో దూసుకెళ్తున్నది. పార్టీ అభ్యర్థులు బాజిరెడ్డి గోవర్దన్, గాలి అనిల్ కుమార్ క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. కార్యకర్తలతో పాటు ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నిజామాబాద్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, బిగాల గణేశ్‌గుప్తా, పార్టీ ముఖ్య నేతలు ప్రచార బాధ్యతలు చేపట్టారు. అటు జహీరాబాద్ లోక్ సభ పరిధిలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, జాజాల సురేందర్, గంప గోవర్ధన్ తదితరులు పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ పకడ్బందీగా ప్రచారం చేస్తున్నారు. మరోవైపు, ప్రత్యర్థి పార్టీల ప్రచారానికి దీటుగా ప్రచారం చేస్తున్నా బీజేపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై విమర్శలు ఐదు రోజుల్లో పసుపుబోర్డు తెస్తానని బాండు రాసిచ్చి ఐదేండ్ల పాటు మోసం చేశారన్న ఆగ్రహం రైతుల్లో వ్యక్తమవుతున్నది. ఇక జగిత్యాల జిల్లాకు చెందిన కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి నిజామాబాద్ జిల్లా నాయకుల నుంచి పూర్తి స్థాయి సహకారం అందడం లేదని పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి. అందుకే ప్రచారం ముమ్మరం చేయలేక పోతున్నారనే వాదన వినిపిస్తున్నది.

బిఆర్ఎస్ అధికారంలో ఉండగా కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రైతు ఆత్మహత్యలు లేని



రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. అయితే రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. తెలంగాణ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా మారిందని అన్నారు. ఇది గమనించి తమ పీఠాలకు ఎసరు వస్తుందనే కాంగ్రెస్, బిజెపిల నేతలు ఇష్టం వచ్చినట్లుగా హామీలు ఇచ్చి మాట్లాడుతున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వీరికి గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పూర్తి ఆధిపత్యంలోకి వస్తుందని అన్నారు. తెలంగాణలో పదేళ్ల నాటికి, నేడు ఉన్న పరిస్థితులను ప్రజలు గమనించాలన్నారు.

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్ వెంట ప్రజలు నిలువాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు కళ్లముందు కనిపిస్తున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అంధకారం అవుతుందని నాటి పాలకులు చెప్పారని గుర్తు చేశారు. వ్యవసాయానికి ఉచితంగా 24గంటలపాటు విద్యుత్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేసీఆర్ కాళేశ్వరం నిర్మించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తే ఇప్పుడు దానిని పడావు పెట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపుతోందన్నారు. గతంలో కాంగ్రెస్ చేయలేని అభివృద్ధి ఇప్పుడు ఎట్ల చేస్తదో ప్రజలు ప్రశ్నించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న బీఆర్ఎస్ కు అండగా ఉండాలన్నారు.

# కోడికున్న దిమాక్ కూడా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి లేదు

**హౌవులా పనులు అయినా.. వాహలా పనులు అయినా కోమటిరెడ్డితోనే సాధ్యం**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్, వెలుతురు:
మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కోడికున్న దిమాక్ కూడా లేదు అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హౌవులా పనులు అయినా.. వాహలా పనులు అయినా కోమటిరెడ్డి తోనే సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడారు.నిన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హరీశ్‌రావును విమర్శించిన తీరు చాలా బాధాకరమన్నారు. కోమటిరెడ్డి మంత్రి కాగానే కండకావరం పెరిగింది. మంత్రిలాగా మాట్లాడుతలేడు.. మూరుడిలా మాట్లాడు తున్నాడు. ఆయన మానసిక పరిస్థితి బాగా లేదనిపిస్తుంది. మందు తాగి ప్రెస్ మీట్ పెట్టి హరీశ్‌రావును తిడుతున్నాడు. ఈ రాష్ట్ర మంత్రి వర్గంలోనే సబ్జెక్ట్ లేని సన్నాసి కోమటిరెడ్డి. ఆయన ఒక జోకర్, బ్రోకర్, తాగుబోతు. జూనియర్ అయిన రేవంత్ రెడ్డి కింద పని చేయడం సిగ్గు అనిపిస్తలేదా..? అని పాడి కౌశిక్ రెడ్డి నిలదీశారు.ఆ దేవుడు కోడికున్న దిమాక్ కూడా కోమటిరెడ్డికి ఇవ్వలేదు. ఆయన మాట్లాడే తీరు, భాష బాగాలేదు. ఏం మాట్లాడుతాడో కూడా తెల్వదు.



పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేస్తామన్న రేవంత్ రెడ్డి.. రాజీనామా లేఖ ఎందుకు ఇవ్వడం లేదు. ఆయన మీద ఆయనకే నమ్మకం లేదా..? లుచ్చా మాటలు చెప్పాలి.. ఓట్లు దండుకోవాలనేది రేవంత్ ప్లాన్. రేవంత్ మీద నమ్మకం లేకనే హరీశ్ సవాల్ విసిరిండు. రేవంత్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. ఆరు గ్యారెంటీలు అమలు చేశానని అసెంబ్లీలో, పలు బహిరంగ సభల్లో రేవంత్ రెడ్డి చెప్పారు. కానీ ఇది అబద్ధం. కర్ర కాల్చి వాత పెడితేనే కాంగ్రెస్ హామీలన్నీ అమలు అవుతాయన్నారు కౌశిక్ రెడ్డి.కోమటిరెడ్డికి సవాల్ విసరుతున్నా.. మీరు ఏ ఫార్మాట్‌లో అడిగితే ఆ ఫార్మాట్‌లో హరీశ్‌రావుతో రాజీనామా చేయిస్తా.. ఆ బాధ్యత నాది. మరి నువ్వు రేవంత్ రెడ్డిని కూడా అదే ఫార్మాట్‌లో రాజీనామా చేయించే బాధ్యత తీసుకుంటావా..? ఈ సవాల్‌ను స్వీకరించేందుకు రెడీగా ఉన్నావా..? రాజీనామా లేఖను ఇచ్చిన తర్వాతనే ఓట్లు అడగాలి. లేకుంటే ఓట్లు అడగొద్దు. తెలంగాణ ప్రజలారా.. రేవంత్ మాటలు విని అసెంబ్లీ ఎన్నికల్లో మోసపోయారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మోసపోవద్దు అని పాడి కౌశిక్ రెడ్డి సూచించారు.



## విద్యార్థుల ప్రవర్తన

పాఠశాల ఒక సామాజిక దేవాలయం. అక్కడ అందరూ సమానం. పేద, ధనిక భేదాలు ఉండకూడదు. పురాణాల కాలం నుంచి మన విద్యావ్యవస్థలో ఇది కనిపిస్తుంది. దశరథ మహారాజు కుమారులైన రామలక్ష్మణభరతశత్రుఘ్నులు వసిష్ఠుడి దగ్గర, బలరామకృష్ణులు సాందీపని ముని దగ్గర ధనవంతుల పిల్లల్లా విద్యనభ్యసించలేదు. నిరాడంబరంగా, సామాన్యుల్లాగే చదువుకున్నారు. సామాజిక, రాజనీతి విషయాలలో శ్రీరామచంద్రుడు ఈనాటికీ ఆదర్శమూర్తిగా భావించడానికి కారణం గురువు దగ్గర వినయంగా విద్యనభ్యసించడమే. శ్రీకృష్ణుడు నిరుపేద అయిన కుచేలుడితో స్నేహం చేశాడు. వారి మైత్రి గురుకులం వరకే పరిమితం కాలేదు. కృష్ణుడు ఎంతో ఉన్నతస్థాయికి ఎదిగాక కూడా కుచేలుడిని ఆదరించాడు. తన సరసన కూర్చోబెట్టుకొని, గౌరవించేంతటి సంస్కారం ఆనాటి విద్యావిధానం నేర్పినదే.

## ఏదైనా.. విజ్ఞాన గని

ప్రతి మనిషి చదువుకోవాలి. చదువుకుంటేనే మంచి మనుగడ. పరిణామ క్రమంలో విద్యావ్యవస్థలో ఎన్నో మార్పులు వచ్చాయి. పురాణకాలంలో గురుకులాల్లో చదువుకునేవారు. బౌద్ధమత రోజుల్లో అది ఆరామాలకు చేరుకుంది. తర్వాత అనేక సంస్కరణలకు నోచుకుంది, అనేక విధానాలు అలవర్చుకుంది. ఒకనాడు గురుకులం.. ఇంకోనాడు ఆరామం.. ఇప్పుడు పాఠశాల.. ఏదైనా విజ్ఞానాన్ని ప్రసాదించే ఆలయమే. అక్కడ గురువే దైవం. అక్కడికి వచ్చే శిష్యుడు పరమభక్తుడు. ఆ భక్తుడిని పరిపూర్ణంగా అనుగ్రహించాల్సింది గురుదేవుడే. ఒత్తిడి లేని చదువును అనుగ్రహించి.. విజ్ఞానాన్ని కటాక్షించి.. వారి జీవిత మార్గానికి వెలుగు ప్రసాదించాలి.

# ఎవరు గురువు? ఏది చదువు?

**విద్యార్థికి ఈ సమాజం అంతా గురువే. తెలియని విషయాలు చెప్పేవారందరూ గురువులే. చేపలు పట్టే వ్యక్తి కూడా ఏకాగ్రత విషయంలో గురువే అని వివరిస్తుంది మహాభాగవతంలోని అవధూత ఉపాఖ్యానం. సమాజం నుంచి సమగ్రమైన విజ్ఞానం లభిస్తుంది. మనసు వికసిస్తుంది. తుదిగా ఆ సమాజంపై గౌరవం ఏర్పడుతుంది.**

గమ్యం తెలియని జీవన గమనానికి దారి చూపే దీపం చదువు. విద్యార్థి జీవితం సజావుగా సాగేందుకు ఆ దీపాన్ని భద్రంగా పట్టుకొని ఉండే జ్ఞానాధారం గురువు. విద్యార్జన మహాయాగం వంటిది. దానిని నిర్వహించే బ్రహ్మ గురువు. ఆయన అనుగ్రహం విద్యార్థిని జ్ఞానవంతుడిని చేస్తుంది. విద్యార్థి చదువు గురువుతో ఉండే అనుబంధం మీద ఆధారపడి ఉంటుంది. గురుశిష్యుల సంబంధం గురించి, సమాజహితాన్ని కోరే చదువు గురించి మన సనాతన ధర్మం ఏం చెప్పిందంటే..

తమ చిన్నారికి మూడో యేడు వచ్చిందో లేదో తల్లిదండ్రులకు ఆరాటం. ఎప్పుడెప్పుడు అక్షరస్వీకారం చేయిస్తామో.. ఎప్పుడెప్పుడు బడికి పంపిస్తామో అని. మన సంప్రదాయంలో పిల్లలను బడిలో వేయడం కూడా ఒక సంబరమే. పప్పు బెల్లాలు, పలకాబలపాలు తోటి పిల్లలకు పంచిపెట్టి.. తమ పిల్లలతో ఓనమాలు దిద్దిస్తారు. ఆనందంగా మొదలయ్యే విద్యార్థి జీవితం ఓ మధురానుభూతి. చదువంటే ఓ సంతోషం, ఓ ఆనందం. బడికి పోవాలనే ఒకటే ఆరాటం. ఎలాంటి ఒత్తిడి లేకుండా, హాయిగా చదువుకోవడం తొలినాళ్ల నుంచి మన విద్యావ్యవస్థలో కనిపిస్తుంది. అప్పుడే పునాది గట్టిగా ఉంటుంది. దానిపై భవిష్యత్ బంగారుమేడ గట్టిగా నిలవగలుగుతుంది.

### మనిద్దరం కలిసి..

విద్యార్థి జీవితం గురువుపైనే ఆధారపడి ఉంటుంది. గురుశిష్యుల బంధం ఎంత బలంగా ఉంటే.. ఆ విద్యార్థి భవిష్యత్తు అంత ఉజ్వలంగా ఉంటుంది. సనాతన విద్యావిధానం గురుశిష్యుల సంబంధాన్ని చాలా సందర్భాల్లో స్పష్టం చేసింది. దీనికి సంబంధించిన సారాంశం కేనోపనిషత్తు శాంతి మంత్రంలో కనిపిస్తుంది.

**"ఓం సహనావవతు, సహనౌభునక్తు..
సహవీర్యం కరవావహై
తేజస్వినావధీతమస్తు మావిద్విషావహై
ఓం శాంతిః శాంతిః శాంతిః"**

ఈ శాంతి మంత్రం విద్యావిధానానికి ఓ దిక్సూచి లాంటిది. దీనిలో ఉన్న గురుశిష్య సంబంధ అంశాలను పరిశీలిస్తే మన సంప్రదాయం వారి బంధానికి ఎంత ప్రాధాన్యం ఇచ్చిందో తెలుస్తుంది. శిష్యుడిని గురువు ఎంత ప్రేమగా చూసుకోవాలో అర్థమవుతుంది. "ఓ శిష్యుడా! మనమిద్దరినీ భగవంతుడు రక్షిస్తూ, పోషిస్తూ ఉండాలి. మనమిద్దరం శక్తిమంతులమై శ్రమిస్తూ ఉండాలి. మన అధ్యయనం తేజోవంతంగా ఉండాలి. మనిద్దరం నిరంతరం ద్వేషం లేకుండా ఉందాం" ఇది కేనోపనిషత్తులోని శాంతిమంత్ర ప్రసాదం. గురుశిష్య సంబంధం గురించి విద్యార్థికి ప్రతి గురువూ తెలియజేయాలి. అప్పుడు ఆ విద్యార్థికి గురువు ప్రాణసమానుడు అవుతాడు.

**వినయమే విద్యార్జనకు తొలిమెట్టు. గురువు కూర్చునే ఆసనం, ఆయన వినియోగించే వస్తువులను కూడా సాక్షాత్తు గురువే అనే భావనతో ఉండేవారు అప్పటి విద్యార్థులు. పాఠం ముగించుకొని గురువు వెళ్లాక.. ఆయన వినియోగించిన ఆసనాన్ని తాకడానికి సాహసించేవారు కాదు. గురువుపై అంతటి భక్తిప్రపత్తులుండేవి.**

### అందరికీ చదువు

విద్య అందరికీ అవసరమే. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తారు. పురాణాల కాలంలోనూ ఇదే కనిపిస్తుంది. మనుషులు, దేవతలే కాదు.. చదువు ఎంత గొప్పదో అసురుల్లోనూ నాటుకుపోయింది. ఈ విషయాన్ని పోతన మహాభాగవతం ఏడో స్కందంలోని 130, 132 పద్యాల సారాంశం మనకు విశదీకరిస్తుంది. హిరణ్యకశిపుడు రాక్షసరాజు. ఆయన కుమారుడు ప్రహ్లాదుడు. ఓ రోజు చిన్నారి ప్రహ్లాదుడిని చెంతకు పిలిచిన హిరణ్యకశిపుడు లాలనగా..

**చదువని వాడజ్ఞుండగు,
జదివిన సదసద్వివేక చతురత గలుగుం
జదువగ వలయును జనులకు, జదివించెద
నార్యులొద్ద జదువుము తండ్రీ!'**

అని అన్నాడు. "జీవితానికి చదువు చాలా ముఖ్యం, చదువుకోని వాడు అజ్ఞానిగా ఉంటాడు.. వాడు పశువుతో సమానం. చదువుకుంటే తెలివితేటలు బాగా వస్తాయి. చదువనేది మంచి ఏమిటి? చెడు ఏమిటి? అనే వివేకాన్ని కలిగిస్తుంది. అందుకే పుట్టిన ప్రతివాడూ చదువుకోవాలి. నిన్ను మంచి గురువుల దగ్గర చదివిస్తాను" అని ఆ పద్య భావం. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్య ప్రాధాన్యం తెలియజేయాలి. తగిన విధంగా ప్రోత్సహించాలి. విద్యపై ఆసక్తి కలిగించే విషయాలు చెప్పాలి. అప్పుడు పిల్లలకూ బడిపై మమకారం పెరుగుతుంది. చదువుపై ఆసక్తి కలుగుతుంది.

### సంస్కరించే విద్య..

ఇప్పుడు చదువంటే.. మార్కులు. ఉత్తీర్ణత శాతం. పోటాపోటీ పరుగు. తల్లిదండ్రులు కూడా అలాగే వ్యవహరిస్తున్నారు. బాగా చదవాలంటూ పిల్లలపై ఒత్తిడి చేస్తున్నారు. పాఠశాలకు వెళ్లి తమ పిల్లాడికి మార్కుల గురించి అడుగుతున్నారే కానీ, ఎలాంటి విద్య బోధిస్తున్నారో, ఏం నేర్పించాలో సూచించడం లేదు. కానీ, తల్లిదండ్రులు పిల్లవాడిని బడికి పంపినప్పుడు ఎలా వ్యవహరించారో హిరణ్యకశిపుడి ద్వారా మనకు తెలియజేశారు పోతన. ప్రహ్లాదుడిని గురువులకు అప్పగిస్తూ హిరణ్యకశిపుడు.. "ఓ గురువులారా! మా పిల్లవాడు ఇప్పటిదాకా జీవితానికి సంబంధించిన జ్ఞానం లేకుండా ఉన్నాడు. నేను మా అబ్బాయి పైకి రావాలని అనుకుంటున్నాను. దయచేసి మా పిల్లవాడికి చదువు చెప్పి గ్రంథాలు చదివించండి. నీతిశాస్త్రం నేర్పించి సంస్కరించి మమ్మల్ని రక్షించండి" అని విన్నవించుకున్నాడు. ఇందులో తన కుమారుడికి నైతిక విలువలున్న విద్య నేర్పించండని కోరడం కనిపిస్తుంది. విద్యకు ముందు కావాల్సింది నైతికత. మన సంప్రదాయం నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చింది. ఈ తరం తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఉన్నత విద్యతో పాటు, ఉన్నత విలువలు రావాలని ఆకాంక్షించాలి. మన విద్యావిధానంలో ప్రతి అంశానికీ నైతిక విలువలు జోడించి చెప్పడం సాధ్యమేనని విద్యావేత్తలు చెబుతున్నారు. ఫలితంగా పిల్లలకు విజ్ఞానంతో పాటు నైతికత అబ్బుతుంది. నీతిగా మెలగాలన్న స్ఫురణ కలుగుతుంది.

### విలువలకు కట్టుబడి

గురువు విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి. నైతిక విలువలకు కట్టుబడి ఉండాలి. విరాటరాజు కొలువులో బృహన్నలగా ఉన్న అర్జునుడు రాకుమారి ఉత్తరకు నాట్యం నేర్పించేవాడు. ఉత్తర అపురూప సౌందర్యరాశి. అజ్ఞాతవాసం ముగిసిన తర్వాత ఉత్తరను వివాహం చేసుకోవాల్సిందిగా అర్జునుడిని కోరుతాడు విరాటరాజు. అప్పుడు అర్జునుడు 'గురువుగా ధర్మం తప్పడం మంచిది కాదని, ఉత్తరను తన కుమారుడు అభిమన్యుడికిచ్చి వివాహం చేస్తాన'ని విరాటరాజుకు వివరించి చెబుతాడు.

## సత్కార్యాలతోనే సాఫల్యం!

అందమైన ఇల్లు, అనుకూలవతి అయిన భార్య, రత్నాల్లాంటి బిడ్డలు, కావాల్సినంత సంపద, విలాసవంతమైన జీవితం ఇన్ని ఉన్నా.. చాలా మందికి సంతృప్తి ఉండదు. సంపద అనేది పాక్షికమైన ఆనందాన్ని ఇస్తుందే కానీ, పరిపూర్ణమైన సంతోషానికి సోపానం కాదని గుర్తించాలి. మరి మంచి జీవితం, శాంతి, సంతోషం, సంతృప్తి ఇవన్నీ ఎలా లభిస్తాయి? ఇదే ప్రశ్నను ఒక శిష్యుడు ప్రవక్త (స)ను అడిగాడు. అప్పుడాయన 'అల్లాహ్‌ను బాగా స్మరించు, అనాథలను ఆదరించు, పేదలకు శక్తిమేర సాయం చెయ్యి'



అని ఉపదేశించారు. కానీ, నాలుగురాళ్లు సమకూరగానే మనుషుల్లో అహం పెరిగిపోతోంది. దైవాన్ని స్మరించడం మరచిపోతున్నాడు. పేదలను ఈసడించుకుంటున్నాడు. ఇలాంటి భావనలు ఉన్నంత కాలం సంతోషం దరి చేరదు. ప్రవక్త(స) చెప్పినట్లు.. సత్కార్యాల్లోనే సంతృప్తి ఉంది. ధర్మ బద్ధమైన సంపాదన, ధర్మ సమ్మతమైన ఖర్చు, మంచి పనుల కోసం వెచ్చించే సమయం.. ఇవన్నీ సంతోషానికి హేతువులు అవుతాయి. మనసుకు శాంతిని చేకూరుస్తాయి. ఇహపర సాఫల్యాన్ని అందిస్తాయి.

## మనసు జయించిన మహావీరుడు

జిన అనే పదం నుంచి ఆవిర్భవించింది జైనం. ఆ పదానికి జయించినవాడు అని అర్థం. బంధనాలు, కోరికలు, మానసిక వికారాలను జయించి (జినులై) ఉంటే కైవల్యం సాధ్యమనేది జైన మత నినాదం. దీనికోసం జనులు నిర్గ్రంధులు కావాలని వీరి ప్రధాన బోధ. అంటే భవబంధాల నుంచి విముక్తి పొందిన వారని అర్థం.

**స్థాపన:** జైన మత స్థాపకుడు వృషభనాథుడు. ఇతడు మొదటి తీర్థంకరుడు. జీవ ప్రవాహాన్ని దాటడానికి వారధి నిర్మించిన వారిని తీర్థంకరులు అంటారు. వీరు మొత్తం 24 మంది. వీరిలో చివరి ముగ్గురూ ఈ సిద్ధాంతం అభివృద్ధికి కృషి చేశారు. వారు నేమి, పార్శ్వనాథుడు, వర్ధమాన మహావీరుడు. ప్రాచీన జైన సిద్ధాంతాన్ని పూర్తి స్థాయిలో మతంగా రూపుదిద్ది ప్రచారం చేసిన వాడు వర్ధమాన మహావీరుడు. అందుకే ఆ మతం ఆయన పేరుతోనే ప్రచారం లోకి వచ్చింది.



ఇతని అసలు పేరు వర్ధమానుడు. తండ్రి సిద్ధార్థుడు. తల్లి త్రిశల. వైశాలీ నగరం దగ్గరలోని కుంద అనే గ్రామంలో జన్మించాడు. భార్య యశోద. నలందని దర్శించినప్పుడు గోశాల ముష్కర పుత్రుడు అనే సన్యాసితో పరిచయమైంది. ఆయన బోధనల ప్రభావంతో 30వ ఏట సన్యాసాన్ని స్వీకరించాడు. కొన్నాళ్లకు వస్త్రాలను కూడా విడిచి దిగంబరుడై ఆ స్థితిలోనే జృంభక పర్వత సానువుల్లో రుజుపాలిక నదీ తీరంలో మద్ది వృక్షం కింద తపస్సు ప్రారంభించాడు. అంచెలంచెలుగా తపస్సును కఠినతరం చేస్తూ 43వ ఏట జ్ఞానోదయం పొందాడు. అన్నిటినీ జయించినవాడు కాబట్టి జినుడు అని, కోరికలతో పోరాడి గెలిచినవాడు కాబట్టి మహావీరుడు అని పిలుస్తారు. ఇంకా వీర, వీరప్రభు, అతివీర, సన్మతి, జ్ఞానపుత్ర అనే పేర్లున్నాయి.

జైనానికి ఆయువు పట్టు: జైన మతానికి త్రిరత్నాలు ఆధార భూతమైన సూత్రాలు. అవి సమ్యక్ దర్శనం, సమ్యక్ జ్ఞానం, సమ్యక్ జీవనం. మరో అయిదు మార్గదర్శక సూత్రాలున్నాయి. అవి... సత్యం, అహింస, అపరిగ్రహం (ఇతర వస్తువుల కోసం ఆశ పడకపోవడం), అస్థేయం (దొంగతనం చేయకపోవడం), బ్రహ్మచర్యం. వీటన్నిటినీ బోధిస్తూ మహావీరుడు దేశాటనం చేశారు.

**పెద్దపీట:** అహింసా మార్గాన పయనిస్తే సంసారిగా ఉంటూనే కైవల్యం పొందవచ్చనేది వీరి ప్రధాన నినాదం. అందుకే వీరు అహింసకు చాలా ప్రాధాన్యతనిస్తారు. ఎంతగా అంటే... వ్యవసాయం వల్ల భూమిలోని జీవులు హింసకు గురవుతాయని వ్యవసాయం చేయకపోవడం వీరి మార్గగమనానికి పరాకాష్ఠ.

**శాఖలు:** జైనంలో దిగంబర, శ్వేతాంబర అనేవి రెండు ప్రధాన శాఖలు. కొన్ని విషయాల్లో బేధాలున్నా వీరి మౌలిక సూత్రాలు ఒకటే. వీరు నిరీశ్వర వాదులు. వీరి దృష్టిలో సృష్టికర్త లేడు. వేద ప్రామాణ్యాన్ని అంగీకరించరు. ఆత్మ అంటే జీవమని నమ్ముతారు. పర్వతాలు, లోహాల వంటివాటినీ సావర్త జీవులు అంటారు.


**నిర్యాణం:** నేటి పాట్నాను ఆ రోజుల్లో పాటలీపుత్రం అని పిలిచేవారు. అక్కడికి సమీపంలో ఉన్న ఒక గ్రామంలో హస్తిపాలుడు అనే శిష్యుడి ఇంట్లో 73వ ఏట అనారోగ్యంతో మరణించాడు.

## సత్యంతోనే విమోచన

ఒక కార్యాలయంలో ఇద్దరు ఉద్యోగులు ఉండేవారు. ఒకాయన ఉన్నతోద్యోగి. మంచి జీతం, మంచి హోదా. మరొకతను చిరుద్యోగి. తక్కువ జీతం. అతనిది పెద్ద కుటుంబం. పైగా ఆర్థిక సమస్యలు. ఇన్ని ఇబ్బందులున్నా.. ఇవేవీ అతని ముఖంలో కనిపించేవి కావు. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండేవాడు. ఉన్నతోద్యోగికి ఏ సమస్యలూ లేకపోయినా.. అతని ముఖంలో ఎప్పుడూ బాధ, అభద్రత కనిపించేవి. ఆ చిరుద్యోగి ప్రశాంతంగా ఉండటానికి, ఈ పెద్ద ఉద్యోగి ఆలోచనలతో సతమతమవ్వడానికి కారణం రెండు అక్షరాలు. అదే సత్యం.

చిరుద్యోగి ఏనాడూ అబద్ధమాడేవాడు కాదు. నిజం దాచేవాడు కాదు. అందుకే నిరంతరం ఆత్మవిశ్వాసంతో ఆనందంగా ఉండేవాడు. ఉన్నతోద్యోగి ఇంటాబయటా అబద్ధాలు చెప్పేవాడు! అందుకే ఎప్పుడూ అపరాధ భావంతో ఆంతర్మథనం చెందుతూ ఉండేవాడు. ఈ సందర్భంగా క్రీస్తు చెప్పిన ఒక అద్భుతమైన వాక్యాన్ని గుర్తు చేసుకోవచ్చు.

"మీరు సత్యాన్ని గ్రహిస్తారు. ఆ సత్యం మిమ్మల్ని స్వతంత్రులుగా చేస్తుంది" అంటారు ప్రభువు. సత్యంగా బతికేవారు ఎవరికీ భయపడాల్సిన పనిలేదు. వారికి ఏ ఆందోళనా ఉండదు. వారిలో ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతుంటుంది. అలాంటి వారు ఏ హోదాలో ఉన్నా.. ఏ సంపదలూ లేకపోయినా.. లోకం వారికి దాసోహం అవుతుంది. అందుకే 'సత్యమే జయం' అన్నారు



పెద్దలు. అబద్ధం అనేది బతుకును బంధీలను చేస్తే.. సత్యవంతమైన జీవితం మనిషికి స్వేచ్ఛ కలిగిస్తుంది.

## పెన్షన్ పంపిణీలో మార్గదర్శకాలు పాటించాలి

### కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు

**అమరావతి,ఏప్రిల్27(వెలుతురు):**
పింఛన్ సహా, నగదు బదిలీ పథకాలకు సంబంధించి మార్చి 30న జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని ఏపీ ప్రభుత్వానికి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో లబ్దిదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించింది.
పెన్షన్ల పంపిణీకి శాశ్వత ఉద్యోగులకు మాత్రమే వినియోగించుకోవాలని.. ఇంటింటికీ పెన్షన్లను పంపిణీ చేసేందుకు వాలంటీర్లకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ ఉద్యోగులను వినియోగించుకోవాలని ఆదేశించింది. పింఛన్ల పంపిణీ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై చాలా ఫిర్యాదులు వచ్చాయని.. లబ్దిదారులు కూడా చాలా ఇబ్బందులకు గురైనట్టు తన దృష్టికి వచ్చిందని వెల్లడించింది. శాశ్వత ఉద్యోగులు, ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయవచ్చని గత మార్గదర్శకాల్లోనే సూచించామని తెలిపింది.

## మణిపూర్‌లో మిలిటెంట్ అటాక్.. ఇద్దరు సీఆర్పీఎఫ్ జవాన్లు మృతి

**న్యూఢిల్లీ ఏప్రిల్ 27 (వెలుతురు):**
మణిపూర్‌లో మిలిటెంట్ అటాక్ జరిగింది. ఇవాళ ఉదయం జరిగిన ఆ దాడిలో ఇద్దరు సీఆర్పీఎఫ్ జవాన్లు మృతిచెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు. బిష్ణుపూర్ జిల్లాలో ఈ దాడి జరిగింది. నారన్‌సైనా గ్రామం వైపున ఉన్న కొండ ప్రాంతాల నుంచి కుక్కీ




మిలిటెంట్లు గన్‌ఫైర్‌కు పాల్పడ్డారు. వ్యాలీలో ఉన్న కేంద్ర బలగాల పోస్టును వాళ్లు టార్గెట్ చేశారు. అయితే ఔట్‌పోస్టులో బాంబు పేలడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది.ఆ పేలుడు వల్ల నలుగురు సిబ్బందికి తీవ్ర గాయాల య్యాయి. దీంట్లో ఇద్దరు చనిపోగా, ఇద్దరు చికిత్స పొందుతున్నారు. మణిపూర్ సంక్షోభానికి ఏడాది కాలం కావస్తున్న తరుణంలో ఈ అటాక్ జరిగినట్లు టాప్ పోలీసు వర్గాలు భావిస్తున్నాయి. కొండ ప్రాంతాల్లో దాక్కుకున్న మిలిటెంట్లు రానున్న రోజుల్లో దాడులు పెంచే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.మృతిచెందిన ఇద్దరు సీఆర్పీఎఫ్ జవాన్లు 128 బెటాలియన్‌కు చెందినవాళ్లు. ఒకరు సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్ సర్కార్ కాగా రెండో వ్యక్తి కానిస్టేబుల్ అరూప్ సైని. గాయపడ్డవారిని జాదవ్ దాస్, అఫ్తాబ్ దాస్‌గా గుర్తించారు. ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ క్యాంపుపై మిలిటెంట్లు పంపీ గన్‌తో అటాక్ చేసినట్లు అనుమానిస్తున్నారు.

## హేమంత్ సోరెన్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరును నిరాకరించిన ప్రత్యేక కోర్టు



**రాంచి ఏప్రిల్ 27(వెలుతురు):** భూ కుంభకోణం కేసులో అరెస్టయ్యి జైల్లో ఉన్న జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసేందుకు రాంచిలోని 'ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్‌కు సంబంధించిన ప్రత్యేక కోర్టు నిరాకరించింది.హేమంత్ సోరెన్.. తన మామ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు 13 రోజులపాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని అభ్యర్థిస్తూ రాంచి కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడం కుదరదని స్పష్టం చేసింది.


## హెలికాప్టర్లో పడిపోయిన మమతా బెనర్జీ .. స్వల్ప గాయాలు

**కోల్‌కతా ఏప్రిల్ 27 (వెలుతురు):**
పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం దుర్గాపూర్ లో హెలికాప్టర్లో పడిపోయింది. ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. ఆమె భద్రతా సిబ్బంది ఆమెను సకాలంలో కాపాడారు. ఆ తర్వాత ఆమె మళ్లీ అసనోల్ కు తన పయనాన్ని కొనసాగించారు. ఆమె ఎన్నికల ర్యాలీకై కుల్టీ వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. తర్వాత ఆమె కుల్టీకి వెళ్లి ర్యాలీలో ప్రసంగించారు. అక్కడ టిఎంసి అసన్ సోల్ అభ్యర్థి



శత్రుఘ్న సిన్హా కు మద్దతుగా ప్రచారం చేశారు. ఆమె గాయపడ్డం ఆరు వారాల్లో ఇది రెండో సారి. ఇదివరలో మార్చి 14 ఆమె తన ఇంట్లో పడిపోయి గాయపడ్డారు." ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో కూర్చోబోయే ముందు బ్యాలెన్స్ తప్పి పడ్డారు. ఆమె ప్రస్తుతం బాగానే ఉన్నారు" అని ఆమెతో పాటు వెళుతున్న సీనియర్ అధికారి ఓ వార్తా సంస్థకు తెలిపారు.






# ఐదేళ్ల పాలన చరిత్రలో నిలుస్తుంది

### నవరత్నాలతో పేదలకు సంక్షేమం అందించా
### 99శాతం హామీలు అమలు చేసిన ఘనత మాది
### అదే లక్ష్యంతో మరింత మేలు చేసేలా ముందుకు
### పథకాలు కొనసాగిస్తూనే మరిన్ని సంక్షేమాల అమలు
### మేనిఫెస్టో అంటూ పరమపవిత్ర గ్రంధం
### పార్టీ కార్యాలయంలో మేనిఫెస్టో విడుదల చేసిన జగన్

**అమరావతి,ఏప్రిల్27(వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్‌లో గత 58 నెలల కాలంలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా చిరునవ్వుతో ప్రజలకు తోడుగా ఉన్నామని, ఆఖరికి కోవిడ్ లాంటి కష్టకాలంలోనూ సాకులు చెప్పకుండా సంక్షేమం అమలు చేశామని సీఎం జగన్ చెప్పారు. శనివారం ఉదయం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో 2024ను విడుదల చేశారు. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. గతంలో ఎన్నికలప్పుడు రంగు రంగుల హామీలతో ముందుకు వచ్చేవారు. కానీ, మేం మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించాం. గత ఐదేళ్లలోనే మేనిఫెస్టోకు ప్రాధాన్యత వచ్చింది. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో, అధికారి దగ్గర మేనిఫెస్టో ఉంది. రాష్ట్రంలో ప్రతీ ఇంటికి మేనిఫెస్టోను పంపించాం. ఓ ప్రొగ్రెస్ కార్డు మాదిరి ఏం ఏం చేశామన్నది ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ వచ్చాం. ఈ 58 నెలల్లో పథకాల్ని డోర్ డెలివరీ చేశాం. ఏ నెలలో ఏ పథకాల్ని ఇస్తామో చెప్పి మరీ అమలు చేశామని అన్నారు. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశాం. 2014లోనూ నాకు బాగా గుర్తుంది. ఆనాడు కూడా చేయగలిగిందే చెప్పాం. అమలు చేసినా, చేయకున్నా.. చంద్రబాబులా హామీలు ఇచ్చేద్దామని చాలామంది నా మంచి కోసమంటూ చెప్పారు. కానీ, నేను మాత్రం మోసపూరిత హామీల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. 2019లో చేయగలిగిందే చెప్పా. చెప్పిందంతా చేసి చూపించి ప్రజలకు దగ్గరకు ఒక హీరోగా వెళు తున్నా. ఇదీ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా. ప్రజలు ఈ తేడా గమనించాలి. నాయకుడిని నమ్మి ప్రజలు ఓటేస్తారు. లీడర్‌షిప్ అంటే చెప్పిన ప్రతీ మాట అమలు చేస్తూ ముందుకు వెళ్లడమేనని అన్నారు. నా పాదయాత్రలో ఎన్నో కష్టాలు చూశాం. చదివించా లని ఉన్నా.. చదివించలేని తల్లుల పరిస్థితిని కళ్లారా చూశా. నేను చూసిన పరిస్థితులకు పరిష్కారం కోసం ఈ 58 నెలల పాలనతో పని చేశా. పేదలకు సంక్షేమం అందించాం. అర్హులను జల్లెడ పట్టి మరీ వెతికి సంక్షేమం అందించాం. ఎమ్మెల్యేలు గడప గడపకు వెళ్లడమూ ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రజలు నమ్మి ఓటేస్తే కనీసం ఒక్క హామీ అయినా చంద్రబాబు నాయుడు అమలు చేశారా?. ముఖ్యమైన హామీలతో చంద్రబాబు సంతకం పెట్టి గతంలో ఇదే కూటమి ప్రజలను మోసం చేసింది. రుణమాఫీ, డ్వాక్రా రుణాల పేరుతోనూ చంద్రబాబు మోసం చేశారు. సున్నా వడ్డీని ఎగ్గొట్టారు. సింగపూర్‌ను మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతీ నగరంలోనూ హైటెక్ సిటీ కడతానంటూ అబద్దాలు చెప్పారు. కనీసం ప్రత్యేక హోదా అంశాన్ని కూడా పట్టించుకోకుండా.. అదేమైనా సంజీవనా? అంటూ వెటకారంగా మాట్లాడారు. సాధ్యంకాని హామీలిచ్చి చంద్రబాబు చేసింది మోసం కాదా? విశ్వసనీయత లేనప్పుడు రాజకీయాలు చేయడం ఎందుకు?. రాజకీయ నాయకుడంటే.. తాను చనిపోయాక ప్రతీ ఇంట్లో తన ఫొటో, పేదవాడి గుండెల్లో మనం ఉండాలనే తాపత్రయం ఉండాలని అన్నారు. మొట్టమొదటిసారిగా సామాజిక న్యాయం అమలు అవుతోంది. సామాజిక న్యాయం మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. చట్టం అమలు చేసి 50 శాతం రిజర్వేషన్లతో నామినేటెడ్ పదవులు ఇచ్చామని అన్నారు. బీసీ, ఎస్టీ, ఎస్టీ, మైనారిటీలకు పదవులిచ్చాం. 60 శాతం మంత్రి పదవులు పేద విద్యార్థులు అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడితే మంచి ఉద్యోగాలు వస్తాయి. గ్రామ సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యాన్ని సాధ్యం చేసి చూపించాం. పంటల కొనుగోలులో దళారుల వ్యవస్థ లేకుండా చేశామని అన్నారు. మేం ఇచ్చిన హామీలను ఎంతో నిష్టగా అమలు చేశాం. ఎక్కడా లంచాల ప్రస్తావన లేకుండా డీబీటీ ద్వారా సంక్షేమం అందించాం. 2014-19 మధ్య 32 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. గత 58 నెలల్లో 2 లక్షల 31 వేల ఉద్యోగాలిచ్చాం. ఆరోగ్యశ్రీ, సంపూర్ణ పోషణ, ఫీజు రియంబర్స్‌మెంట్, గోరుముద్ద, ఈ పథకాలన్నీ ఆపడం ఎవరి చేత కాదు. జగన్ ఎంతో కష్టపడితేనే ఈ పథకాలు అమలు అవుతున్నాయి. వీటిని ఆపడం, తొలగించడం ఎవరి వల్ల కాదు. చంద్రబాబు చెబుతున్న పథకాలను లక్షా 21 వేల కోట్ల రూపాయలు అవసరం. మనం అమలు చేస్తున్న పథకాలకు ఏడాదికి 29 వేల 100 కోట్లు ఖర్చు చేయాల్సిందే. అంటే.. చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ 10 హామీలకు మన సంక్షేమ పథకాల కలిపి అమలు అమలు చేయాలంటే కచ్చితంగా అక్షరాల లక్షా 50 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. మరి ఇది ఎలా సాధ్యం?.. మాట్లాడితే చంద్రబాబు సంపద సృష్టిస్తానంటారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో సంపద సృష్టిని పరిశీలిస్తే.. ప్రతీ ఏడాదిలోనూ రెవెన్యూ లోటే కనిపించింది. మరి ఎక్కడ సృష్టించారు? తాను సంపద సృష్టించానని చంద్రబాబు సిగ్గు లేకుండా ఎలా చెప్పుకుంటున్నారు? అని సీఎం జగన్ నిలదీశారు. సమర్థవంతమైన ఆర్థిక నియంత్రణ కూడా లేదు. 2014-19 చంద్రబాబు పాలనలో అప్పులు భారీగా పెరిగాయి. చంద్రబాబు హయాంలో అప్పులు 21.8 శాతం పెరిగాయి. మా పాలనలో అప్పులు కేవలం 12.13 శాతానికి పరిమితమైంది. రెండేళ్లలో కోవిడ్ పరిస్థితులతో ఆదాయం తగ్గినా సంక్షేమ పథకాలు అమలు చేశాం. చంద్రబాబు హయాంలో 4.47 శాతం జీఎస్ డీపీ ఉంటే మన హయాంలో 4.83 శాతం జీఎస్ డీపీ ఉంది. ట్యాక్స్‌లు వేసి బాదేస్తున్నారని ప్రచారం చేస్తున్నారు. అది కూడా చూద్దాం. చంద్రబాబు హయాంలో పన్నుల భారం 6.57 శాతం అయితే జగన్ హయాంలో 6.35 శాతం. అన్నింటికీ లెక్కలు ఉన్నాయి. జగన్ ఎప్పుడు అబద్దాలు ఆడడు. జగన్ ఎప్పుడూ మోసం చేయడు. పేదలను ప్రేమించి, అభిమానించే విషయంలో మేనిఫెస్టోలో పెట్టినా.. పెట్టకపోయినా జగన్ వేసిన అడుగులు రాష్ట్రంలో ఎవరూ వేయలేరు. అవకాశం, వెసులుబాటు ఏమాత్రం ఉన్నా కూడా జగన్ పేదవాళ్ల కోసం అడుగులు వేస్తాడు. పేదవాళ్లు మంచి చేసే విషయంలో జగన్‌కు ఉన్న ప్రేమ మరెవరికీ ఉండదు.. ఉండబోదు. జగన్‌కు మనసు ఉంది. కల్మషం లేదు. పెన్షన్ల విషయంలో అవ్వాతాతల మీద చూపించిన ప్రేమ చరిత్రలో ఎవరూ చూపించలేదని అన్నారు. ఇకపోతే రెండు పేజీలతో కూడిన మేనిఫెస్టోను సీఎం జగన్ విడుదల చేశారు. ఇప్పుడు అమలు చేస్తున్న పథకాల విస్తరణ.. 9 ముఖ్యమైన హామీలతో కూడిన వైఎస్సార్‌సీపీ 2024 మేనిఫెస్టో చదివి వినిపించారు. రెండు విడతల్లో పెన్షన్ రూ.3,500 దాకా పెంపు (2028 జనవరిలో రూ.250, 2029 జనవరిలో రూ.250 పెంచుతాం)
66 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏపీ తప్ప మరొకటి లేదన్నారు. అమ్మ ఒడి, విద్యాకానుక, మహిళలకు వైఎస్సార్ చేయూత తదితర పథకాల కొనసాగింపు. వైఎస్సార్ చేయూత పథకం 4 విడతల్లో రూ.75 వేల నుంచి రూ. లక్షా 50 వేలకు పెంపు. అమ్మ ఒడి రెండు వేలకు పెంచుతాం. రూ. 17వేలు చేస్తాం. తల్లుల చేతికి రూ.15 వేలు అందిస్తాం అన్నారు. రాబోయే ఐదేళ్లలో వైద్యంపై స్పెషల్ ఫోకస్ పెడతామన్నారు. వైఎస్సార్ కాపు నేస్తం పథకం కొనసాగింపు.. నాలుగు దఫాల్లో రూ.60 వేల నుంచి రూ.లక్షా 20వేలకు పెంచుతామని అన్నారు. నాలుగు దఫాల్లో ఈబీసీ నేస్తం 45 వేల నుంచి లక్షా 5 వేల రూపాయలకు పెంపు. వైస్సార్ రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంపు.. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపు, మత్స్యకార భరోసా కింద ఐదు విడతల్లో రూ.50 వేలు అందజేత, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం, ఆటోలకు ట్యాక్సీలు కొనుగోలు చేసేవారికి వడ్డీ రాయితీ. ఆటోలకు, ట్యాక్సీలకు వచ్చే ఐదేళ్లలో రూ.50 వేలు వాహన మిత్రను ఐదేళ్లలో రూ.50 వేల నుంచి లక్ష రూపాయలకు పెంచుతాం వంటి హామీలను పొందుపర్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించామన్నారు. 58 నెలల కాలంలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందన్నారు. మోసపూరిత హామీల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా.. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. అది చేసి చూపించి ప్రజలకు దగ్గరకు వెళ్తున్నా అని అన్నారు. 2019 ఎన్నికల సమయంలో నవరత్నాల పేరిట మేనిఫెస్టోను విడుదల చేశామని సీఎం జగన్ అన్నారు. 99 శాతం హామీలు నెరవేర్చామన్నారు. డీబీటీ ద్వారా లబ్దిదారుల ఖాతాల్లో రూ.2.68 లక్షల కోట్లు జమ చేశామన్నారు. నాన్ డీబీటీ లబ్దిదారుల ఖాతాల్లో రూ.1.78 లక్షల కోట్లు, అమ్మఒడి పథకం ద్వారా రూ.26,067 కోట్లు, జగనన్న వసతి దీవెన పథకం ద్వారా రూ.12,609 కోట్లు, వైఎస్సార్ భరోసా కోసం రూ.34,378 కోట్లు ఖర్చు చేశామన్నారు. 2019 నాటి టీడీపీ మేనిఫెస్టో కాపీని చూపిస్తూ జగన్ విమర్శల వర్షం కురిపించారు. ఆ మేనిఫెస్టో పాంప్లెట్ లో చంద్రబాబు, పవన్ కల్యాణ్, నరేంద్ర మోదీ ఫొటోలను చూపిస్తూ.. అప్పుడు అదే ముగ్గురితో, ఇప్పుడు అదే ముగ్గురితో కొత్త పాంప్లెట్ ను ముద్రించి పంచుతున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ అలవికాని హామీలను చెబుతూ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని జగన్ మండిపడ్డారు.

# ప్రచారంలో పురందేశ్వరి దూకుడు

### ఎన్టీఆర్ తనయగా అన్నివర్గాల నుంచి మద్దతు
### బిజెపికి అనుకూలంగా మారుతున్న సమీకరణాలు

**రాజమండ్రి,ఏప్రిల్27(వెలుతురు):**
ప్రచారంలో పురందేశ్వరి దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఎన్టీఆర్ తనయగా అన్నివర్గాల నుంచి మద్దతు దక్కుతోంది. బిజెపికి అనుకూలంగా మారుతున్న సమీకరణాలు మారుతు న్నాయి. మోడీ నినాదం కూడా బాగా కలసి వస్తోంది. రాజమండ్రి సీటులో ఇప్పుడు ఎన్టీఆర్ తనయ పురంధేశ్వరి దూసుకుపోతోంది. 'తూర్పు' ఆడబడుచుగా సార్వత్రిక ఎన్నికల్లో రాజమహేంద్రవరం పార్లమెంట్ బరిలో బీజేపీ తరపున అడుగుపెట్టారు. గోదావరి తీరంతో ఎన్టీఆర్‌కి ఉన్న అనుబంధం.. తూర్పుగోదావరి జిల్లాలో కమలానికి ఉన్న ఆదరణ కలగలిపి ఆమె విజయం నల్లేరుపై నడకేననే ధీమా వ్యక్తమవుతోంది. ఆ కుటుంబాన్ని వర్గవర్ణాలకు అతీతంగా అభిమానించే వాళ్లకు కొదువ లేకపోవడం.. మూడు పార్టీల పొత్తుతో వచ్చిన జోరు ఆ ధీమాకు కారణం కావచ్చు. దీంతో కులమతాలకతీతంగా రాజమహేంద్రి ఎన్టీఆర్ కూతురికి స్వాగతం పలుకుతోంది. జిల్లాలోని బీజేపీలో ఏదో తెలియని నైరాశ్యం అలముకుందనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో జిల్లాలోని పార్టీలో వర్గపోరు నెలకొంది. ఇప్పటికీ రెండు మూడు వర్గాలుగా చీలిపోయి ఎవరి తీరు వారిదే అనే చందంగా పార్టీ ఉంది. అందరినీ ఓ దారికి తీసుకు రావడం ఇప్పుడు పురందేశ్వరి ముందున్న పెద్ద సవాల్. ఇదిలా ఉండగా ఎన్టీఆర్ కుటుంబానికి అన్ని వర్గాల్లోనూ అభిమానులు పెద్ద సంఖ్యలో ఉండడం ఆమెకు అధిక శాతం కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు.1998లో గిరజాల వెంకటస్వామినాయుడు, తర్వాత ఎస్‌పీబీకే సత్యనారాయణను ఇక్కడి ప్రజలు పార్లమెంట్‌కి పంపించారు. సత్యనారాయణ కేంద్ర మంత్రిగా కూడా సేవలందించారు. 2014లో ఆకుల



సత్యనారాయణ రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యేగా కమలం గుర్తుపై గెలు పొందారు.1998లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు, కృష్ణంరాజు వంటి హేమాహేమీలు వాజ్‌పేయి ప్రభుత్వ సమయంలో బీజేపీలో చేరారు. కాకినాడలో పెద్ద సంఖ్యలో కవాతు నిర్వహించారు. 1984 నుంచి 2019 వరకూ జరి గిన పది లోక్‌సభ ఎన్నికల్లో జిల్లా నుంచి బీజేపీ రెండు సార్లు ఎంపీలు ఢిల్లీకి వెళ్లారు. ఓసారి రాజమహేంద్రవరం నుంచి కమలం తరపున ఎమ్మెల్యే సారథ్యం వహించారు. పురందేశ్వరికి రాజకీయంగా తండ్రికి దగ్గ కూతురు అనే పేరుంది. రాజకీయాల్లోకి వచ్చిన తక్కువ సమయంలో ఎన్నో ప్రాధాన్యం ఉన్న పదవులను ఆమె కైవశం చేసు కున్నారు. ఆమె వాక్చాతుర్యం, శ్రమించే తత్వం చూసి ఆయా పార్టీల పెద్దలు కీలకమైన బాధ్యతలు అప్పగించారు. ఏ పార్టీలో ఉన్నా ఆమె తనకంటూ ఓ అస్థిరత సముపార్జించుకున్నారు. 2004లో బాపట్ల నుంచి తొలిసారి లోక్‌సభ సభ్యురాలిగా గెలుపొందారు. 2009లో విశాఖపట్నం నుంచి రెండో సారి ఎంపీగా ఎన్నికై మన్మోహన్ సింగ్ మంత్రివర్గంలో వాణిజ్యం, పరిశ్రమలు, మానవ వనరుల అభివృద్ధిశాఖ సహాయ మంత్రిగా సేవలందిం చారు. 2014లో బీజేపీలో చేరారు. అనతికాలంలోనే మహిళా మోర్చా ప్రధాన ప్రభారిగా, బీజేపీ ఒడిశా ఇన్‌చార్జి, ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఇండి పెండెంట్ డైరెక్టర్ తదితర హోదాల్లో పనిచేశారు. 2023 జూలై 4న ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించారు. ఏపీ బీజేపీలో తొలి మహిళా అధ్యక్షు రాలిగా రికార్డు సాధించారు. . రాజమహేంద్రవరం ఎంపీగా ఆమె గెలిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి అభివృద్ధికి నిధులు సునాయాసంగా తీసుకువచ్చే అవకాశం ఉంది. ఈ ఐదేళ్లలో పారిశ్రామికంగా, పర్యాట కంగా జిల్లా వెనకడుగు వేసిందనడంలో సందేహం లేదు. కేంద్రం నుంచి వచ్చిన నిధులు అంతంత మాత్రమే. పెద్ద ప్రాజెక్టులు కూడా ఏమీ మంజూరు కాలేదు. మరోవైపు ఆమె గతంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి సహాయ మంత్రిగా పని చేయడంతో యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని స్థానిక బిజెపి నేతలు ప్రచారం చేస్తున్నారు. పురందేశ్వరిని రాజమండ్రి నుంచి పార్లమెంట్‌కి కచ్చితంగా పంపిస్తాం అని అంటున్నారు.

## రుతుపవనాల సీజన్ తర్వాతే ఆహార వస్తువుల ధరలు తగ్గుముఖం

### అంచనా వేసిన ఆర్థిక మంత్రిత్వ శాఖ

**న్యూడిల్లీ ఏప్రిల్ 27(వెలుతురు):**
రుతుపవనాల సీజన్ తర్వాతే ఆహార వస్తువుల ధరలు తగ్గుతాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. నెలవారీ ఆర్థిక సమీక్ష నివేదికలో ప్రభుత్వం ఈ విషయాన్ని పేర్కొన్నది. భారత వాతావరణశాఖ ఈ సారి సాధారణం కంటే ఎక్కువగా వర్షాపాతం ఉంటుందని అంచనా వేసిన విషయం తెలిసిందే. వర్షాపాతం ఎక్కువ నమోదైతే పంటల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుందని నివేదిక పేర్కొంది. వర్షాలతో దిగుబడులు అధికంగా వచ్చే అవకాశాలుం టాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ నెలవారీగా సమీక్షలో పేర్కొంది. భారత్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఫిబ్రవరిలో 8.7శాతం ఉండగా.. మార్చి నాటికి 8.5 శాతానికి తగ్గింది. ద్రవ్యోల్బణం పెరుగుదలకు కూరగాయలు, పప్పుల ధరలు పెరగడం ప్రధాన కారణం.
అయితే, ధరల నియంత్రణకు కేంద్రం చర్యలు చేపట్టింగి. హెూర్డింగ్స్‌ను నిరోధించడంతో పాటు స్టాక్ పరిమితులను నిర్ణయించడం, బఫర్ స్టాక్‌ను బలోపేతం చేస్తూ.. మార్కెట్‌కు విడుదల చేస్తూ వచ్చింది. అదే సమయంలో ఇతర దేశాలను నుంచి దిగుమతులను సైతం సులభతరం చేసింది. ధరలను కట్టి చేసేందుకు రిటైల్ అవుట్‌లెట్స్ ద్వారా క్రమబద్ధీకరించింది. పప్పు దినుసులను దిగుమతి చేసుకునేందుకు దీర్ఘకాలిక ఒప్పందాల కోసం బ్రెజిల్, అర్జెంటీనా ప్రభుత్వాలతో చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.
బ్రెజిల్ నుంచి 20వేల టన్నులు పెసరపప్పు దిగుమతి కానున్నది. అర్జెంటీనా నుంచి కందుల దిగుమతి చర్చలు జరుపుతున్నది. ఈ చర్చలు ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయి.



అదే సమయంలో మొజాంబిక్, టాంజానియా, మయన్మార్ ప్రభుత్వాలతో పప్పుల దిగుమతికి ఒప్పందం కుదుర్చుకున్నది. ఇదిలా ఉండగా.. ఇటీవల క్రిసిల్ నివేదిక సైతం జూన్ తర్వాత కూరగాయలు తగ్గుతాయని పేర్కొంది. భారత వాతావరణ శాఖ నైరుతి రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసిందని పేర్కొంది. జూన్ వరకు సాధారణ ఉష్ణోగ్రతల కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తుందని నివేదిక తెలిపింది. దాంతో కూరగాయల ధరలు రాబోయే కొద్దిరోజులు పెరగవచ్చని చెప్పింది. ద్రవ్యోల్బణం ఫిబ్రవరి నెలలో 30శాతం నుంచి 28.3శాతానికి తగ్గింది. గతేడాదితో పోలిస్తే 8.4శాతం ఎక్కువగా. పెరుగుతున్న ధరలపై ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ గతంలో ఆందోళన వ్యక్తం చేసింది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com